ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, అక్టోబర్ 4, 2025 | సంపుటి - 22 | సంచిక 14 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## దామన్న ఇక సెలవు

- ముగిసిన నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం
- టైగర్ దామన్నగా అభిమానుల పిలుపు
- జిల్లా కేంద్రంలో అంతిమయాత్ర, భారీగా తరలివచ్చిన అభిమానులు
- నేడు తుంగతుర్తి నియోజకవర్గంలో అధికారిక లాంచనాలతో నేడు అంత్యక్రియలు

వివరాలు 12లో..

## విండోస్ 10కు కాలం చెల్లినట్లే

**14 నుంచి అందుబాటులోకి విండోస్ 11 వర్షన్**

**కొనసాగించాలనుకునే వారికి సెక్యూరిటీ కోడ్ ఉండదని హెచ్చరిక**

కంప్యూటర్‌లో విండోస్ 10 వాడుతున్న వారికి ఇదో హెచ్చరిక. విండోస్ 10 వాడుతున్న వారికి త్వరలో మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేయనుంది. అక్టోబర్ 14 నుంచి ఎలాంటి సెక్యూరిటీ అప్‌డేట్స్ విడుదల చేయబోమని స్పష్టంచేసింది.

2

## బ్రహ్మోస్‌ను మించి ధ్వని క్షిపణి

తయారీకి డిఆర్‌డిఎ రంగం సిద్ధం

పెదనాన్న లైంగిక వేధింపులు..

## యువతి ఆత్మహత్య

మేడ్చెల్, నినాదం:

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలో పెద్దనాన్న లైంగికంగా వేధించడం తో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. కొంపల్లిలోని పోచమ్మగడ్డలో ఓ విద్యార్థిని ఇంటర్ సెకండియర్ చదువుతోంది. సొంత పెద్దనాన్న నుంచి లైంగిక వేధింపులు ఎక్కువ కావడంతో ఆ యువతి సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకుంది. పేట్ బషీరాబాద్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

2

## కెనడాలో భారతీయ సినిమాల నిలిపివేత

థియేటర్లపై వరుస దాడులతో నిర్ణయం

న్యూఢిల్లీ, నినాదం:

వరుస దాడులు జరుగుతోన్న నేపథ్యంలో కెనడాలోని ఓ థియేటర్‌లో భారతీయ సినిమాల ప్రదర్శనను నిలిపివేశారు. భారతీయ సినిమాలు ప్రదర్శితమవుతోన్న సమయంలోనే ఈ దాడులు జరుగుతున్నాయని అందుకే వాటి ప్రదర్శనను రద్దు చేస్తున్నామని థియేటర్ యాజమాన్యం తెలిపింది. కెనడాలోని ఓక్‌విల్లే ప్రాంతంలో ఫిల్మ్.కా థియేటర్‌లో వారం రోజుల వ్యవధిలోనే రెండుసార్లు దాడులు జరిగాయి. దీంతో భారతీయ సినిమాల ప్రదర్శనను నిలిపివేసింది.

2

## మనదేశ వాయుసేన సత్తా ఏమిటో చూపాం

పాక్ మిగ్‌లను కూల్చేశాం: ఎయిర్ చీఫ్ మార్షల్

న్యూఢిల్లీ, నినాదం:

ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత వాయుసేన సత్తా ఎలాంటిదో ప్రపంచం చూసిందని వాయుసేన అధిపతి ఏపీ సింగ్ తెలిపారు. శత్రువుల స్థావరాలను గురిచూసి కచ్చితంగా కొట్టామని.. ఆ సమయంలో భారత్ శక్తిని ప్రపంచ దేశాలు చూశాయన్నారు. త్రివిధ దళాల సమన్వయంతో పాక్‌కు చెందిన పది ఫైటర్ జెట్ విమానాలను ధ్వంసం చేశామన్నారు. వాటిలో ఎఫ్`16, ఎఫ్`17 యుద్ధ విమానాలు ఉన్నట్లు తెలిపారు.

2

## సిబిఐ విచారణకు తిరస్కరణ

కరూర్ తొక్కిసలాట ఘటన సిట్ విచారణకు హైకోర్టు ఆదేశం

చెన్నై, నినాదం:

తమిళనాడులోని కరూర్‌లో తొక్కిసలాట జరిగి 41 మంది మృతి చెందిన విషయం సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ తొక్కిసలాట ఘటనపై సీబీఐ విచారణ చేపట్టాలని మద్రాస్ హైకోర్టులో టీవీకే పిటిషన్ దాఖలు చేసింది. అయితే, ఈ పిటిషన్‌పై మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విచారణ ప్రారంభ దశలోనే సీబీఐ దర్యాప్తు కోరడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది. న్యాయస్థానాలను రాజకీయ వేదికలుగా మార్చకూడదని హెచ్చరించింది. ప్రభుత్వాలతో పాటు ప్రజలకూ అవగాహన, బాధ్యత ఉండాలని సూచించింది.

2

## విలువలతో కూడిన వృద్ధికి కేరాఫ్ తెలంగాణ

- పారిశ్రామికాభివృద్ధికి అనుకూలం, అవకాశాల ఖని
- పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆహ్వానం
- 'జీటో కనెక్ట్ 2025' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

> 'విలువలతో కూడిన వృద్ధి'కి కేరాఫ్ గా తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను కోరారు.

హైదరాబాద్,అక్టోబర్ 3(నినాదం):

జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్(జీటో) హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో హైటెక్స్, హెచ్ఐసీసీలలో మూడ్రోజుల పాటు నిర్వహించనున్న 'జీటో కనెక్ట్ 2025'ను కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, కిషన్ రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒకప్పుడు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాలిచ్చే రాయితీలు, ప్రోత్సాహాకాలను చూసే పెట్టుబడులు పెట్టేవారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు వారి ఆలోచన తీరు కూడా మారిందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటన్నారన్నారు. ముఖ్యంగా వృద్ధి నైతికమైనదా, సమ్మిళితమైనదా, సుస్థిరమైనదా..? అని అధ్యయనం చేసిన తర్వాతే అడుగు ముందుకేస్తున్నారన్నారు. భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, భవిష్యత్తునే తెలంగాణ నిర్మిస్తోందన్నారు. తెలంగాణ అవకాశాల ఖని అని, పరిశ్రమల ఏర్పాటుకు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అత్యంత అనుకూల పరిస్థితులున్నాయని వివరించారు. ఇతర ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టే ముందు ఒక్కసారి తెలంగాణలో పర్యటించిన తర్వాత నిర్ణయం తీసుకోవాలని కోరారు. జైన సమాజం 'సేవా' స్ఫూర్తిని, తెలంగాణ ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్ తో అనుసంధానిస్తే ప్రపంచం కోరుకుంటున్న నైతిక వృద్ధి నమూనా ఆవిష్కృతమవుతుందన్నారు. నిజమైన యూనికార్న్ అంటే బిలియన్ డాలర్ల విలువ కాదని, లక్షలాది మంది జీవితాలను ప్రభావితం చేయడమని యువ పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలకు సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, జీటో హైదరాబాద్ ఛాప్టర్ ప్రతినిధులు రోహిత్ కొఠారి, లలిత్ చోప్రా, విశాల్ అంచాలియా, బీఎల్ భండారీ, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దసరా

- దేశవ్యాప్తంగా అంబరాన్నంటిన సంబురాలు
- కొడంగల్ సంబురాల్లో పాల్గొన్న సీఎం స్వాగతం పలికిన నేతలు.. జమ్మి పూజలో పాల్గొన్న రేవంత్ రెడ్డి

దేశవ్యాప్తంగా దసరా సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు ఆనందోత్సవాల నడుమ విజయదశమి వేడుకలు చేసుకున్నారు. తొమ్మిది రోజుల పాటు వివిధ అలంకారాలలో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి రోజు సందర్భంగా శమీ పూజ, ఆయుధ పూజ, వాహనాలకు పూజలు చేశారు. ఒకరికొకరు జమ్మీ ఆకు ఇచ్చిపుచ్చుకుంటూ ఆత్మీయ ఆలింగనాలు చేసుకుని దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పలు ప్రాంతాల్లో రావణాసురుని దహన కార్యక్రమాలకు అట్టహాసంగా ఏర్పాటు నిర్వహించారు. దసరా ఉత్సవాలను సీఎం రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో గురువారం ఘనంగా జరుపుకున్నారు.

- నినాదం, నెట్‌వర్క్

## అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్

కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు

- ఎక్కడో ఏదో జరిగిందని ..ఇక్కడా జరుగుతుందటే పొరపాటు
- భిన్నత్వంలో ఏకత్వం మన బలం అన్న వెంకయ్య
- దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలకు అభినందన
- అలయ్ బలయ్‌కు ప్రముఖుల రాక తెలంగాణ వంటకాలతో రుచి

2

హైదరాబాద్,అక్టోబర్ 3(నినాదం):

వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు.

## దేశ ఔన్నత్యం నిలబెడుతున్న మోడీ

విదేశాల్లో భారత్ పరువు తీస్తున్న రాహుల్

రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి ఎంపి కంగనా

న్యూఢిల్లీ, నినాదం:

ప్రజాస్వామ్యంపై జరుగుతోన్న దాడి భారత్‌కు పొంచిఉన్న ముప్పు అని కొలంబియా పర్యటనలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ ఘాటుగా స్పందించింది. ఇతర దేశాల్లో భారత్‌ను అవమానించడమే రాహుల్ పనని..దేశ ప్రజలను నిజాయితీ లేనివారిగా ఆయన చిత్రీకరిస్తున్నారని బాలీవుడ్ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

6

భారత్‌లో ప్రజాస్వామ్య

## వ్యవస్థపై దాడి

కొలంబియా పర్యటనలో రాహుల్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, నినాదం:

నరేంద్ర మోడీ పాలనలోని భారత్‌లో ప్రజాస్వామ్య దాడులు జరుగుతున్నాయంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. దేశానికి అత్యంత ప్రమాదకరమైనది ఏదైనా ఉందంటే అది దేశంలో ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడేనంటూ మండిపడ్డారు. కొలంబియా పర్యటనలో ఉన్న ఆయన ఈఐఏ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

## పాక్ ఆక్రమి కాశ్మీర్‌లో మిన్నంటిన నిరసనలు

- ప్రత్యేక దేశం కోసం ప్రజల డిమాండ్
- 8మందితో కమిటీ వేసిన పాక్ ప్రభుత్వం

2

న్యూఢిల్లీ, నినాదం:

పాక్ ఆక్రమిత కశ్మీర్ తీవ్ర ఉద్రిక్తతలతో అల్లకల్లోలంగా మారింది. లోయంతా ప్రత్యేక దేశం డిమాండ్లు పెల్లుబికుతున్నాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించిన పాకిస్తాన్ ప్రభుత్వం హుటాహుటీన ఒక ప్రత్యేక కమిటీని నియమించింది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ 8 మంది సభ్యులతో కమిటీని ముజఫరాబాద్‌కు పంపారు. ప్రస్తుత పరిస్థితుల్లో చర్చల మార్గమే మంచిదని షెహబాజ్ ఈ నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. బృందంలో అహసన్ ఇక్బాల్, అమిర్ ముఖ్తార్, రాజా పర్వేజ్ అష్రఫ్‌లు కీలక సభ్యులుగా ఉన్నారు.

## తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

జిఎస్టీ వసూళ్లే ఇందుకు నిదర్శనం | కాంగ్రెస్ పాలనపై కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్, నినాదం:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ విధ్వంసానికి గురైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాజాగా, సెప్టెంబర్ నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్ల వృద్ధి రేటులో తెలంగాణ దేశంలోనే అట్టడుగున ఉండటం దారుణమని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి సంబంధించిన మరో స్పష్టమైన సూచిక ఇదేనని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం, కేసీఆర్ సమర్థ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు.

2

## పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

న్యూఢిల్లీ, నినాదం:

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా మనకు ఉందన్నారు.

ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

2

## విదేశీ విద్యార్థులపై ట్రంప్ కొరడా

పరిమిత సంఖ్యలోనే విద్యార్థులకు అడ్మిషన్లు

యూనివర్సిటీలకు హుకూం జారీచేసిన వైట్‌హౌజ్

వాషింగ్టన్,అక్టోబర్2(నినాదం):

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరో హుకూం జారీచేశారు. విదేశీ విద్యార్థుల రాకపై ఆంక్షలు లాంటి కత్తి పెట్టారు. పరిమిత సంఖ్యలోనే వారిని అనుమతించాలని యూనివర్సీటీలను ఆదేశించారు.

6

## అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గొద్దు..

రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం

భారత్ తమకు మంచి మిత్రదేశమన్న పుతిన్

2

# విండోస్ 10కు కాలం చెల్లినట్లే

**న్యూఢిల్లీ,అక్టోబర్ 3(నినాదం):**

కంప్యూటర్‌లో విండోస్ 10 వాడుతున్న వారికి ఇదో హెచ్చరిక. విండోస్ 10 వాడుతున్న వారికి త్వరలో మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేయనుంది. అక్టోబర్ 14 నుంచి ఎలాంటి సెక్యూరిటీ అప్‌డేట్స్ విడుదల చేయబోమని స్పష్టంచేసింది. ఒకవేళ ఇప్పటికీ ఈ ఆపరేటింగ్ సిస్టమ్‌నే వాడుతుంటే 11కు అప్‌డేట్ అవ్వాల్సిందే. విండోస్ 10కు సపోర్ట్ నిలిపివేయనున్నట్లు దాదాపు రెండేళ్ల క్రితమే మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఆ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. విండోస్ 10కు మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేసినా ఎప్పటిలానే ఓఎస్ పని చేస్తుందని మైక్రోసాఫ్ట్ ప్రతినిధి తెలిపారు. అయితే, సెక్యూరిటీ అప్‌డేట్స్ మాత్రం రావని స్పష్టం చేశారు. దీనివల్ల భద్రతా పరమైన రిస్కులు, మాల్‌వేర్, కంపాటబిలిటీ వంటి సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో బ్రౌజింగ్ చేసే వారికి రిస్క్ పొంచి ఉంటుందని పేర్కొన్నారు. అయితే, సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ అప్‌డేట్స్ మాత్రం 2028 అక్టోబర్ వరకు కొనసాగుతాయని మైక్రోసాఫ్ట్ స్పష్టంచేసింది. ఇది ప్రాథమిక స్థాయిలో భద్రతను మాత్రమే అందించగలదు. అలాగే, ఆపరేటింగ్ సిస్టమ్ సెక్యూరిటీ అప్‌డేట్స్‌తో పోలిస్తే యాంటీ వైరస్‌లు ఇచ్చే భద్రత అంతంతమాత్రమేనని పేర్కొంది. ఒకవేళ పూర్తి స్థాయిలో భద్రత కోరుకునేవారైతే ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ప్రోగ్రామ్‌ను ఎంపిక చేసుకోవచ్చని మైక్రోసాఫ్ట్ సూచించింది. దీనికి కొంతమొత్తం చెల్లించాల్సి ఉంటుంది. అక్టోబర్ 15 నుంచి డివైజ్ సెట్టింగ్స్‌లో సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్‌ను అందుబాటులో ఉంటుంది. మైక్రోసాఫ్ట్ విండోస్ 10ను లక్షలాది మంది వినియోగిస్తున్నారు. వారంతా 11కు అప్‌గ్రేడ్ అయ్యేలా చూడాలన్నది మైక్రోసాఫ్ట్ భావిస్తోంది. అందుకే విండోస్ 11కు అప్‌గ్రేడ్ అవ్వకపోతే సెక్యూరిటీ అప్‌డేట్స్ నిలిపివేస్తామంటోంది. ఏదైనా కారణం చేత విండోస్ 10లోనే కొనసాగాల్సి వస్తే.. డబ్బులు పెట్టి ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ప్రోగ్రామ్ కింద సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు ఈ ఈఎస్‌యూ ప్రోగ్రామ్‌లో కేవలం సెక్యూరిటీ అప్‌డేట్స్ మాత్రమే లభిస్తాయి. కొత్త ఫీచర్లు గానీ, డిజైన్ మార్పిడి రిక్వెస్టులు గానీ, నాన్ సెక్యూరిటీ రిక్వెస్టులు గానీ అందించదు.

## బ్రహ్మోస్ ను మించి ధ్వని క్షిపణి

**తయారీకి డిఆర్‌డిఎ రంగం సిద్ధం**

**న్యూఢిల్లీ, నినాదం:**

బ్రహ్మోస్ ను మించి ధ్వని క్షిపణి తయారీకి డిఆర్‌డిఎ రంగం సిద్ధం అవుతున్నట్లు సమాచారం. రక్షణ రంగంలో స్వయంసమృద్ధి సాధిస్తున్న భారత్.. మరింతగా అభివృద్ధిపై దృష్టి సారించింది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్ తరవాత తమ దృష్టిని పెంచింది. స్వదేశీ అధునాతన ఆయుధాల ఉత్పత్తికి పెద్దపీట వేస్తోంది. అధునాతన క్షిపణి వ్యవస్థలు, ఫైటర్ జెట్లు, డ్రోన్ల ప్రాజెక్టులపై దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలో హైపర్‌సోనిక్ క్షిపణి ప్రయోగాలను ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా హైపర్‌సోనిక్ గ్లైడ్ వెహికల్ 'ధ్వని' పరీక్షలను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని డీఆర్‌డీఓ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్‌లో దడ పుట్టించిన బ్రహ్మోస్ కంటే ఈ క్షిపణులు భీకరంగా పనిచేస్తాయని అంచనా. అత్యంత వేగంగా ప్రయాణిస్తూ సుదూర లక్ష్యాలను నిమిషాల్లో ఛేదించగల సామర్థ్యం హెచ్‌జీవీల సొంతం. శబ్ద వేగానికి ఐదారు రెట్ల కంటే అధిక వేగంతో ఈ క్షిపణులు ప్రయాణించగలవు. డీఆర్‌డీఓ సిద్ధం చేస్తోన్న హెచ్‌జీవీ (అతలజీనితి) సుమారు గంటకు 7వేలకుపైగా కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లేలా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. 1500 నుంచి 2వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగలదని అంచనా. వేగంతో పాటు దిశను మార్చుకునే సామర్థ్యం ఉండడంతో శత్రుదేశాల గగనతల రక్షణ వ్యవస్థలకు స్పందించే సమయం కూడా ఇవ్వదని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. హైపర్‌సోనిక్ క్రూజ్ క్షిపణులకు భిన్నంగా ఈ నూతన గ్లైడ్ వెహికల్ ఉంటుంది. రాకెట్ సాయంతో అత్యంత ఎత్తుకు వెళ్లి.. అక్కడ నుంచి విడిపోయి హైపర్‌సోనిక్ వేగంతో లక్ష్యంవైపు దూసుకెళ్తుంది. శత్రువుల గగనతల నిరోధక వ్యవస్థలకు చిక్కకుండా లక్ష్యాలను ఛేదించే సామర్థ్యమున్న ఈ హెచ్‌జీవీ పరీక్షలను డీఆర్‌డీఓ ముమ్మరం చేసింది. ఇప్పటికే ఎయిర్‌ఫ్రేమ్ ఏరోడైనమిక్స్, థర్మల్ మేనేజిమెంట్, స్క్రామ్‌జెట్ ఇంజిన్ పనితీరు, గైడెన్స్ వ్యవస్థకు సంబంధించి క్షేత్రస్థాయి, వైమానిక పరీక్షలు చేసింది. ఈ ఏడాది చివరి నాటికి 'ధ్వని' పూర్తి స్థాయి పరీక్షలు జరిపేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

## కెనడాలో భారతీయ సినిమాల నిలిపివేత

ఆ సినిమాల్లో 'కాంతార చాప్టర్ 1', 'ఓజీ' కూడా ఉండడంతో వాటిని కూడా ప్రదర్శించడం లేదని యాజమాన్యం తెలిపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 25న మొదటిసారి దాడి జరిగింది. ఇద్దరు అనుమానితులు హాలుకు నిప్పు అంటించే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన సిబ్బంది వెంటనే మంటలను ఆర్పారు. దీంతో పెద్దగా నష్టం జరగకపోవడంఓ ఊపిరి పీల్చుకున్నారు. తాజాగా అక్టోబర్ 2న మరో దాడి జరిగింది. తెల్లవారుజాము ప్రాంతంలో ఒక అనుమానితుడు థియేటర్ ప్రవేశద్వారం వద్ద కాల్పులు జరిపాడు. దీంతో యాజమాన్యం సినిమాలను నిలిపివేసింది. ఈ దాడుల వెనక ఖలిస్థానీ ఉగ్రవాదుల హస్తం ఉన్నట్లు థియేటర్ యాజమాన్యం అనుమానిస్తోంది. అయితే పోలీసులు మాత్రం ఈ విషయాన్ని నిర్ధరించలేదు. కెనడాలోని ఖలిస్థానీ ఉగ్రవాదులు వాంకోవర్‌లోని భారత్ కాన్సులేట్‌ను సీజ్ చేస్తామంటూ ఇటీవల బెదిరింపులకు పాల్పడిన విషయం తెలిసిందే. దీంతో ఈ థియేటర్ దాడుల వెనక కూడా వారి హస్తం ఉండి ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

## మనదేశ వాయుసేన సత్తా ఏమిటో చూపాం

పాక్‌లోని దాదాపు 300 కి.మీ.ల లక్ష్యాలను ఛేదించినట్లు ఆ దేశాన్ని మోకాళ్లపై కూర్చొనేలా చేశామన్నారు. ఆపరేషన్ సమయంలో కేంద్రం సైన్యానికి పూర్తి స్వేచ్ఛనివ్వడంతో మన సైన్యం శత్రుదేశానికి చుక్కలు చూపించిందని పేర్కొన్నారు. ఇతర దేశాలతో ఘర్షణలు తలెత్తిన సమయాల్లో వాటిని ఎదుర్కోవాలి, పరిష్కరించుకోవాలనే విషయాలను భారత్ నుంచి నేర్చుకోవాలని ప్రపంచ దేశాలకు సూచించారు. భవిష్యత్తు సవాళ్లను అధిగమించేందుకు రక్షణరంగంలో స్వావలంభన కోసం 'సుదర్శన చక్ర'ను తయారుచేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం ఇప్పటికే త్రివిధ దళాలు పనిని ప్రారంభించాయని తెలిపారు. ఇకపోతే మనం ఆపరేషన్ సిందూర్ తరవాత ఇప్పుడు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నామని అన్నారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కనేందుకు కూడా సన్నద్ధంగా ఉన్నామన్నారు. మన అస్త్రశస్త్రాలు అన్నీ గేమ్ ఛేంజర్‌లేనని అన్నారు. స్వయంసహాయక శక్తితో భారత్ తిరుగులేని సామర్థ్యం సాధించిందని అన్నారు. మన ఆయుధ సంపత్తి తిరుగులేని దన్నారు.

## కరూర్ తొక్కిసలాట ఘటన

ముఖ్యంగా ఇలాంటి పెద్ద సమావేశాలకు హాజరుకావడానికి ముందుగా ఆలోచించి, జాగ్రత్తలు తీసుకోవాలని కోర్టు స్పష్టం చేసింది. రూర్ ఘటనపై ఇప్పటికే విచారణ ప్రారంభమైందని, అవసరమైతే తదుపరి దశలో సరైన చర్యలు తీసుకోవచ్చని కోర్టు అభిప్రాయపడింది. ప్రజల ప్రాణాలకు భంగం కలిగించే సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవాలని కూడా హైకోర్టు ఆదేశించింది. అలాగే ఘటనపై సిట్ విచారణకు ఆదేశించింది.

# రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం

**మాస్కో, నినాదం:**

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందున భారత్‌పై ట్రంప్ భారీ సుంకాలతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. దీనిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందిస్తూ ట్రంప్ విధానాలను తీవ్రంగా ఖండిరచారు. బయటి దేశాల ఒత్తిడికి భారత్ తలొగ్గకూడదని చెప్పారు. గురువారం దక్షిణ సోచీలోని మీడియాతో పుతిన్ మాట్లాడారు. మాస్కోతో ఇంధన వాణిజ్యాన్ని తగ్గించుకోవాలని ఇతర దేశాలపై ట్రంప్ చేస్తున్న ఒత్తిడినీ పుతిన్ తప్పుబట్టారు. ఈ చర్య వల్ల వాషింగ్టన్‌కే ఎదురుదెబ్బ తగులు తుందని హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే.. అది ప్రపంచంలోని ఇంధన ధరలపై ప్రభావం పడుతుందన్నారు. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఎక్కువగా పెంచేలా చేస్తుందని.. దాంతో అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తుందని హెచ్చరించారు. ఈసందర్భంగా డిసెంబరులో భారత్ లో పర్యటించనున్న విషయాన్ని పుతిన్ వెల్లడిరచారు. ప్రధాని మోదీతో తనకు మంచి స్నేహబంధం ఉందని చెప్పారు. ఇక, అమెరికా విధించిన శిక్షాత్మక సుంకాల నేపథ్యంలో భారత్ ఎదుర్కొంటున్న నష్టాలను రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు సమతుల్యం చేస్తాయన్నారు. వాణిజ్య ఇబ్బందులను తొలగించేందుకు తాము చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడిరచారు. భారత్‌తో ఏఐ భాగస్వామ్యానికి మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఆ దేశం నుంచి మరిన్ని వ్యవసాయ, ఔషధ ఉత్పత్తులు కొనుగోలు చేస్తామన్నారు. ఈసందర్భంగా అమెరికన్ మార్కెట్‌కు తాము పెద్ద మొత్తంలో యురేనియంను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను ఓ పేపర్ టైగర్ అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై కూడా పుతిన్ స్పందించారు. 'యూరప్‌లో పెరుగుతున్న రక్షణాత్మక చర్యలను తాము నిశితంగా గమనిస్తున్నామన్నారు. రష్యా ఉక్రెయిన్‌తోనే కాకుండా మొత్తం నాటో కూటమితోనే యుద్ధం చేస్తోందన్నారు.

అయినా తమను కొందరు కాగితపు పులిగా పేర్కొంటున్నారు. మరి నాటో ఏంటని ట్రంప్‌నకు కౌంటర్ ఇచ్చారు.

## దామోదర్ రెడ్డికి సిఎం రేవంత్ నివాళి

**కాంగ్రెస్ పెద్ద నాయకుడిని కోల్పోయిందని వెల్లడి**

హైదరాబాద్, నినాదం:
మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. హైదారాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దామోదర్‌రెడ్డి బుధవారం రాత్రి మృతిచెందారు. ప్రజల సందర్శనార్థం ఇవాళ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు.దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి తదితరులు ఉన్నారు. దామోదర్ రెడ్డి, తాను ఒకేసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టామని, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని కోదండరెడ్డి కొనియాడారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నాయని... కోలుకుని తిరిగి పార్టీలో ఉంటారని తాము భావించామన్నారు. ఆయన మృతి ఉమ్మడి నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఖమ్మం జిల్లా, లింగాల గ్రామంలో జన్మించిన దామోదర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో నల్గొండ జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం నుంచి నాలుగు పర్యాయాలు ఎంఎల్‌ఎగా ఎన్నికయ్యారు. సూర్యాపేట నుంచి ఒక పర్యాయం ఎంఎల్‌ఎగా విజయం సాధించారు. 2023 చివరలో జరిగిన ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. దామోదర్‌రెడ్డిని ఆయన అభిమానులు 'టైగర్' అని ముద్దుగా పిలుచు కుంటారు. ఆయన అంత్యక్రియలు తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడిరచాయి. దామోదర్ రెడ్డి పార్థివదేహాన్ని కడసారి సందర్శించేందుకు సూర్యాపేటలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేస్తున్నారు. దామోదర్ రెడ్డి మరణం పట్ల సిఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.

## దాండియా వద్ద రెండు గ్రూపుల ఘర్షణ

పలువురు యువకులకు కత్తి గాయాలు

కామారెడ్డి, : జిల్లా కేంద్రంలో అర్ధరాత్రి కత్తిపోట్ల కలకలం రేపాయి. స్థానికంగా ఏర్పాటు చేసిన శాస్త్రి దుర్గామాత దాండియా వద్ద రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో మద్యం మత్తులో ఉన్న యువకులు ఒకరిపై ఒకరు పరస్పరం కత్తులతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో ఐదుగురు యువకులకు చేతులు, పొట్ట, వీపు భాగలలో గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు పోలీసులకు సమచారం అందించారు. సమాచారం అందుకన్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని రెండు గ్రూపులను చెదరగొట్టారు. అనంతరం గాయపడిన యువకులను చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిని రాహుల్, మణిరాజు, మణికంఠ, కిరణ్, బాలాజీలుగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడిరచారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. దీంతో స్థానికులు.. భయాందోళనకు గురయ్యారు.

## బాపూఘాట్ వద్ద గాంధీజయంతి వేడుకలు

నివళి అర్పించిన గవర్నర్, సిఎం తదితరులు

హైదరాబాద్ : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ లంగర్ హౌస్ లోని బాపూఘాట్ వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. బాపూఘాట్ వద్ద నివాళులు అర్పించిన వారిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బాపూఘాట్ వద్ద సర్వమత ప్రార్థనల్లో గవర్నర్ పాల్గొన్నారు.

## పాక్ ఆక్రమి కాశ్మీర్‌లో మిన్నంటిన నిరసనలు

పాక్ పాలిత కశ్మీర్లో లా అండ్ ఆర్డర్ పరిస్థితి మీద తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ప్రధాని షరీఫ్, పారదర్శక పరిశోధనకు ఆదేశించారు. ఈ అల్లర్లు ఆర్థిక అసంతృప్తి, రాజకీయ అణచివేతలకు వ్యతిరేకంగా ఈ స్థితికి చేరాయని ప్రధాని నమ్ముతున్నట్టు తెలుస్తోంది. ఇలా ఉండగా, పాక్ దళాలతో జరిగిన తాజా ఘర్షణల్లో ఇప్పటి వరకూ 10 మందికి పైగా స్థానిక ప్రజలు మరణించారు. డజన్ల కొద్దీ జనం తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే నిన్న ముజఫరాబాద్‌లో సివిల్ సొసైటీ అలయన్స్‌తో ప్రభుత్వ బృందం ఉన్నత స్థాయి చర్చలు జరిపింది. శుక్రవారం కూడా చర్చలు కొనసాగుతున్నాయి.

## లంగాణలో ఆర్థిక విధ్వంసం

జీఎస్టీ వృద్ధిలో ఈ పతనం, రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఎంత విధ్వంసం పాలయ్యిందో చెప్పే ఒక నిదర్శనమని కేటీఆర్ ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం నుండి ఐటీ వరకూ అన్ని రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి దన్ను ఇవ్వడంతో ఆర్థిక వ్యవస్థ పరుగులు తీసి, రికార్డులు తిరగరాసిందని కేటీఆర్ తెలిపారు. కానీ, నేడు కాంగ్రెస్ పాలనలో, పండుగ వచ్చినా, పబ్బం వచ్చినా కూడా అన్ని రంగాలూ నేలచూపులే చూస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం నుండి రియల్ ఎస్టేట్ వరకూ అన్ని రంగాల్లోనూ దైన్యమే తాండవిస్తోందని మండిపడ్డారు. అరాచకత్వం, అవినీతి, అనుభవలేమి కలగలసిన రేవంత్ పాలనలో తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి గురవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధ్వంసాన్ని వెంటనే ఆపడానికి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.

## పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

శుక్రవారం దిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బ తీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే, కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉందని నిర్మల అన్నారు. మన ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.. నిర్మాణాత్మక మార్పులు' అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు. ఇందుకు అనేక విధాలుగా కసరత్తు చేసిందన్నారు. భారత్ ఆర్థిక పురోగతి కారణంగానే గట్టిగా నిలబడగలుగుతోందన్నారు.

## సిఎం బందోబస్తుకు వెళుతుండగా డిఎస్పీకి ప్రమాదం

జడ్చర్ల, :
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో బందోబస్తుకు వెళ్తుండగా మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో డీఎస్పీ స్వల్ప గాయాలతో బయటపడగా.. ఆయన డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. జడ్చర్ల మండలం గంగాపూర్ సమీపంలో డీఎస్పీ వాహనాన్ని లారీ ఢీకొట్టింది. దీంతో, పోలీస్ వాహనంలో ప్రయాణిస్తున్న డీఎస్పీ, డ్రైవర్ గాయపడ్డారు. ఈ ఘటనలో పోలీసు వాహనం ధ్వంసమైంది. జడ్చర్ల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డీఎస్పీని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పరామర్శించారు. తీవ్ర గాయాలపాలైన కానిస్టేబుల్ ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు.

# ప్రపంచ అంతరిక్ష వారం — మానవజాతి ఆకాశయానం

**అంతరిక్షంలో మానవజాతి భవిష్యత్తు దృక్పథం**

**అక్టోబరు 4 నుండి 10 వరకు ప్రపంచ అంతరిక్ష వారం**

ప్రపంచ అంతరిక్ష వారం ప్రతి సంవత్సరం అక్టోబరు 4 నుండి 10 వరకు ఘనంగా జరుపుకుంటారు. ఇది మానవజాతి అంతరిక్షంలో సాధించిన విజయాలను గుర్తుచేసే, భవిష్యత్తులోని అంతరిక్ష పరిశోధనలకు ప్రేరణనిచ్చే శాస్త్రోత్సవంగా నిలిచింది. ప్రపంచం మొత్తం అంతరిక్ష సాంకేతికత, విజ్ఞాన పరిపక్వత, శాస్త్రీయ ఆవిష్కరణల వైభవాన్ని ఈ వారంలో స్మరించు కుంటుంది.

1957 అక్టోబర్ 4న సోవియట్ యూనియన్ "స్పుట్నిక్–1" అనే తొలి కృత్రిమ ఉపగ్రహాన్ని విజయవంతంగా భూమి చుట్టూ ప్రవేశ పెట్టింది. కేవలం 83 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం మానవ చరిత్రలో అంతరిక్ష యుగానికి నాంది పలికింది. ఆ తర్వాత 1967 అక్టోబర్ 10న అంతరిక్ష వినియోగంపై ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో "Outer Space Treaty" అమల్లోకి వచ్చింది. ఈ ఒప్పందం ప్రకారం అంతరిక్షం మానవజాతి సమిష్టి ఆస్తి, దానిని కేవలం శాంతి ప్రయోజనాలకే వినియోగించు కోవాలని నిర్ణయించారు. ఈ రెండు ఘట్టాలను గుర్తు చేసుకోవడమే కాకుండా భవిష్యత్తు తరాలకు అంతరిక్ష పరిశోధన ప్రేరణను ఇచ్చే సందర్భంగా అక్టోబరు 4 నుండి 10 వరకు ప్రపంచ అంతరిక్ష వారం జరుపుకుంటారు.

1999లో ఐక్యరాజ్య సమితి ఈ వారాన్ని అధికారికంగా గుర్తించింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక అంశాన్ని కేంద్రబిందువుగా తీసుకుని వివిధ దేశాలు వేల సంఖ్యలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. 2024లో ప్రపంచ వ్యాప్తంగా 80 దేశాల్లో 6,500కి పైగా కార్యక్రమాలు జరిగాయి. వీటిలో అంతరిక్ష ప్రదర్శనలు, వర్క్‌షాప్‌లు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్‌లు, శాస్త్రీయ చర్చలు మరియు అంతరిక్ష శాస్త్రవేత్తల ప్రసంగాలు ప్రధానంగా జరిగాయి. విద్యార్థులు, పరిశోధకులు, సామాన్య ప్రజలు సమానంగా ఈ వారంలో పాల్గొని శాస్త్రీయ ఆవిష్కరణల పట్ల అవగాహన పెంపొందించారు.

2025 సంవత్సరానికి ఎంపికైన థీమ్ "Living in Space". దీని ద్వారా భవిష్యత్తులో మానవ జీవితం భూమి పైనే కాకుండా అంతరిక్షంలో సుస్థిరంగా కొనసాగగలదా అనే ప్రశ్నకు దారితీస్తుంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ISS) లో ఇప్పటి వరకు 19 దేశాల 280 మందికి పైగా వ్యోమగాములు వివిధ ప్రయోగాలను నిర్వహిస్తూ నెలల తరబడి జీవన అనుభవం పొందారు. ఒకేసారి ఆరు నుంచి పది మంది వ్యోమగాములు ISSలో ఉంటారు. గరుత్వాకర్షణ లేమి కారణంగా శరీరంలో కండరాలు, ఎముకలు బలహీనపడటం, హృదయ సంబంధ సమస్యలు, రక్త ప్రసరణలో మార్పులు, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు తలెత్తుతాయి. వీటిని అధిగమించడానికి ప్రత్యేక పరిశోధనలు జరుగు తున్నాయి. ISSలో ఆక్సిజన్ ఉత్పత్తి, నీటి రీసైక్లింగ్, కృత్రిమ ఆహారం తయారీ వంటి సాంకేతిక పరిష్కారాలు నెలకొన్నాయి. భవిష్యత్తులో చంద్రుడు, మార్స్ వంటి గ్రహాలపై శాశ్వత నివాసాలు ఏర్పాటు చేయాలన్న ప్రణాళికలు ఇప్పటికే నాసా, ఇస్రో, ఈసా వంటి అంతరిక్ష సంస్థల ప్రణాళికల్లో ఉన్నాయి. ఈ పరిశోధనలు భవిష్యత్తు తరాల జీవన విధానాలను భూ వ్యాప్తి చేసే విధంగా రూపకల్పన చేస్తున్నారు.

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో 1975లో ఆర్యభట ఉపగ్రహం ప్రయోగంతో ప్రారంభమై, నేటి వరకు అద్భుతమైన విజయాలను సాధించింది. 100కి పైగా ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించడం, అత్యల్ప ఖర్చుతో గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందడం ఇస్రో ప్రత్యేకత. 2013లో మంగళయాన్ మిషన్ ద్వారా భారత్ మంగళ గ్రహాన్ని చేరిన తొలి ఆసియా దేశంగా నిలిచింది. 2023లో చంద్రయాన్–3 విజయవంతంగా చంద్రుని దక్షిణ ధ్రువంపై ల్యాండింగ్ చేయడం ద్వారా భారత్‌కు అంతర్జాతీయ కీర్తి లభించింది. అదే సంవత్సరం ఆదిత్య–L1 మిషన్ సూర్యుని అధ్యయనం కోసం ప్రవేశించింది. రాబోయే గగన యాన్ మిషన్ ద్వారా భారత్ తన తొలి మానవ అంతరిక్ష యాత్రను జరపడానికి సిద్ధమవుతోంది. ఈ విజయాలు భారత శాస్త్రవేత్తల ప్రతిభ, సంకల్పాన్ని ప్రపంచానికి చూపుతున్నాయి.

ప్రస్తుతం భూమి చుట్టూ 9,000కి పైగా ఉపగ్రహాలు కక్ష్యలో తిరుగు తున్నాయి. వీటిలో 60 శాతం కమ్యూనికేషన్, 20 శాతం భూమి పరిశీలన, మిగతావి శాస్త్రీయ, సైనిక, వాతావరణ పరిశోధనలకు వినియోగించ బడుతున్నాయి. గ్లోబల్ స్పేస్ ఎకానమీ విలువ 2024లో 546 బిలియన్ డాలర్లు, 2030 నాటికి 1 ట్రిలియన్ డాలర్లకు చేరనున్నదని అంచనాలు ఉన్నాయి. ఈ గణాంకాలు అంతరిక్ష పరిశోధన భవిష్యత్తులో మానవ జాతికి ఎంత కీలకమో స్పష్టంగా చూపుతున్నాయి.

అంతరిక్ష పరిశోధన కేవలం శాస్త్రవేత్తల కల మాత్రమే కాదు, భవిష్యత్తులో మానవ జీవనానికి ఆధారం. భూమిపై వనరులు తగ్గిపోతున్న సందర్భంలో చంద్రుడు, మార్స్ వంటి గ్రహాల్లో వనరుల అన్వేషణ అత్యవసరమవుతోంది. గ్రహాంతర ఖనిజ సంపద వినియోగం, అంతరిక్ష పర్యాటకం, శాశ్వత నివాసాల నిర్మాణం వాస్తవ రూపం దాల్చబోతున

# కంటెంట్‌ను తొలగించాలని సోషల్ మీడియాకు బాంబే హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, అక్టోబర్3 (నినాదం): :** యునైటెడ్ కింగ్డమ్‌లో మలబార్ గోల్డ్ డైమండ్స్ కొత్త షోరూమ్ ప్రారంభోత్సవానికి సంబంధించి ప్రచురించబడిన పరువు నష్టం కలిగించే అన్ని పోస్ట్‌లు మరియు హానికరమైన కంటెంట్‌ను తొలగించాలని బాంబే హైకోర్టు సోషల్ మీడియ ప్లాట్‌ఫార మ్‌లను వార్తా సంస్థలను ఆదేశించింది. తమ బ్రాండ్‌లను లండన్‌లో ప్రమోట్ చేయడానికి, స్థానిక సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ సేవలను ఉపయోగించుకున్న మలబార్ గోల్డ్ డైమండ్స్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియ ప్లాట్‌ఫామ్స్ లో ఒక దుర్మార్గపు ప్రచారం జరిగింది. ఈ ప్రచారానికి వ్యతిరేకంగా మలబార్ బ్రాండ్ బాంబే హైకోర్టును ఆశ్రయించగా, కొన్ని మీడియా గ్రూపులు మరియు సోషల్ మీడియా సంస్థలు వారి ప్లాట్‌ఫామ్స్ వెబ్‌సైట్స్ నుండి అటువంటి పరువు నష్టం కలిగించే వార్తలు మరియు నివేదికలను వెంటనే ఉపసంహరించుకోవాలని తొలగించాలని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. యూకేలోని బర్మింగ్‌హామ్‌లో మలబార్ గోల్డ్ డైమండ్స్ తమ కొత్త షోరూమ్‌ను ప్రారంభించినప్పుడు, మలబార్ ప్రమోషనల్ కార్యకలాపాలను సమన్వయం చేయడానికి ఒక కంపెనీని నియమించు కుంది. బ్రాండ్ ప్రమోషన్ కోసం సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లను ఎంపిక చేసే బాధ్యత ఈ స్థానిక కంపెనీదే. కొన్ని స్వార్థ పూరిత ఆసక్తిగల గ్రూపులు, మలబార్ బ్రాండ్ విలువను ఖ్యాతిని దెబ్బతీసేందుకు ఈ పండుగ సీజన్‌లో ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్తలు మరియు పరువు నష్టం కలిగించే సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నాయని కోర్టులో వాదించింది. మలబార్ గోల్డ్ డైమండ్స్ తరపున వాదించిన సీనియర్ న్యాయవాది నౌషాద్ ఇంజనీర్, ఆ జ్యువెలరీ గ్రూప్ బ్రాండ్ ప్రమోషన్ కోసం కి చెందిన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ సేవలను ఉపయోగించుకున్నందుకు, మలబార్ సంస్థ పోటీదారులు అలాంటి దురుద్దేశపూరిత ప్రచారాలకు పూనుకోరాదని వాదించారు. ఈ వాదనలను అంగీకరిస్తూ, అటువంటి చర్యలకు వ్యతిరేకంగా గౌరవనీయ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ వి మార్నే తీవ్ర హెచ్చరిక జారీ చేశారు, పబ్లిక్ డొమైన్‌లో ప్రచురించబడిన అన్ని పరువు నష్టం కలిగించే వార్తలు, సమాచారం మరియు కంటెంట్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని తొలగించాలని సంబంధిత మీడియా సంస్థలను ఆదేశించారు. ఈ విషయంలో ఏదైనా ముద్రిత సమాచార ప్రచురణను కూడా హైకోర్టు ఉత్తర్వు నిషేధించింది. మీడియా సంస్థలు మెట ప్లాట్‌ఫామ్‌లు (ఫేస్‌బుక్, వాట్సాప్ మరియు ఇన్‌స్టాగ్రామ్), గూగుల్ (యూట్యూబ్), ఎక్స్ (గతంలో ట్విట్టర్) వార్తా సంస్థలు ది పాంప్లెట్, ఓన్లీ ఫ్యాక్ట్, లేటెస్ట్ న్యూస్‌పేపర్ ఏజెన్సీ, ఎబిసి మలయాళం న్యూస్, జబ్ స్టూడియోస్ మరియు వ్యక్తులు అశోక్ కుమార్ ఉన్నారు. ఈ కేసు వాదనల్లో మలబార్ గోల్డ్ డైమండ్స్ తరపున సీనియర్ న్యాయవాది నౌషాద్ ఇంజనీర్‌తో పాటు, న్యాయవాదులు అమృత్ జోషి, ప్రేమ్‌లాల్ కృష్ణన్, ఉసాద్ ఉద్వాడియా, రెహమత్ లోఖండ్‌వాలా అబుజార్ ఖాన్ హాజరయ్యారు.

# గ్రామాలలో ఎన్నికల సందడి

## బలమైన అభ్యర్థుల కోసం పార్టీల కసరత్తు

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 03(నినాదం) :** రాష్ట్రంలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూలు వెలువడడంతో గ్రామాలలో ఎన్నికల సందడి నెలకొంది షెడ్యూలు ప్రకటన తర్వాత వస్తున్న విజయదశమి ఎన్నికల పండుగగా మారనుంది. రిజర్వేషన్లను ఇప్పటికే ప్రకటించడంతో అభ్యర్థులపై చర్చ మొదలైంది. పార్టీ టికెట్ల కోసం ఆశావాహులు ప్రయత్నాలు ప్రారంభించగా సరైన అభ్యర్థుల ఎంపిక సన్నాహాల్లో పార్టీల పెద్దలు చేస్తున్నారు. రాజకీయ సామాజిక సమీకరణాలతో పాటు ఆర్థిక హంగులు, బలాబలాలు, ఇతర అంశాల ప్రాతి పదికన అభ్యర్థుల కోసం పార్టీలు ప్రయ త్నాలు చేప ట్టాయి. గ్రామాలలో స్థానికంగా ఉన్నవారే కాకుండా పట్టణాలు నగరాల్లో ఉన్న వారి గురించి కూడా ఆయా పార్టీలు ఆరా తీస్తున్నాయి. బలమైన అభ్యర్థి గురించి ద్వితీయ శ్రేణి నేతలు కార్యకర్తలు నుంచి అభిప్రాయ సేకరణ మొదలైంది. ఓటర్ల వివరాలు తెలుసుకునేందుకు వారి జాబితాలను సేకరిస్తున్నాయి. రాజకీయాలలో చురుకుగా ఉన్న రిజర్వేషన్ల పుణ్యమా అని గతంలో అవకాశాలు రాకపోగా, ఇటీవల ప్రకటించిన రిజర్వేషన్లు తో అలాంటి వారికి ఆకాశము రావడంతో పార్టీ పెద్దలతో ఆశావాహులు మంతనాలు జరుపుతు న్నారు. వచ్చినా అవకాశాలను వదులుకోవద్దని గట్టి ప్రయత్నాలు చేస్తుండడం విశేషం.

Chola Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: చోళా క్రెస్ట్, సి54 & సి55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032, తమిళనాడు.
ఇ-వేలం అమ్మకపు ప్రకటన (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకము)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన స్థిరాస్తి(లు) సెక్యూర్డ్ క్రెడిటార్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, హౌసింగ్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి) లో వివరించిన విధముగా నిర్మాణాత్మకముగా స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద కాలమ్-(ఎ)లో నూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత/తనఖాదారు(లు)/సంబంధిత రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) (మరణించినందున) వారి యొక్క న్యాయవారసులు, న్యాయప్రతినిధులు (తెలిసిన లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైనీ(లు)కు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.in లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| క్ర. సం. | [A] రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(ల) పేర్లు | [B] రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | [C] స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] స్వాధీనతా రకము | [E & F] రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ. లలో) | [G] వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం(లు): HL29EIL000079464<br>1. శ్రీ/శ్రీమతి బోయ తిరుమలేష్ నాయుడు<br>2. శ్రీ/శ్రీమతి బోయ కవిత నాయుడు<br>చిరునామా: భర్త బోయ తిరుమలేష్ నాయుడు, 6-11-165/1/ఎ, వాకర్ సెక్షన్ కాలనీ, బీ బ్రిజ్ దగ్గర, శివరాంపల్లి, తెలంగాణ - 500052, ఆరాధన స్కూల్ వెనుక వైపు, రాజేంద్రనగర్, తెలంగాణ - 500052 ఇంకా ఇక్కడ కూడా: ప్లాట్ నెం. 27/ఎ, ఇంటి నెం. 6-11-167/27, కాటేదాన్ గ్రా॥, రాజేంద్రనగర్ మం॥ & జిహెచ్ఎంసి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, కాటేదాన్ గ్రా॥, రాజేంద్రనగర్ మం॥, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 500052. | 14.03.2025 నాటికి రూ. 36,21,270/- (రూపాయలు మూడు లక్షల ఇరవై ఒక్క వేల రెండు వందల డెబ్బై మాత్రమే) | తెలంగాణ, హైదరాబాద్, రాజేంద్రనగర్ సర్కిల్, జిహెచ్ఎంసి, కాటేదాన్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 16/ఎ & 16/ఎఎ లలో 100.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 83.6 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 27/ఎ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: గోపాల్ ఇంటి నెం. 6-11-167, దక్షిణం: వీరేశం ఇంటి నెం. 6-11-164, తూర్పు: కమ్యూనిటీ హాల్, పడమర: 15'0' వెడల్పు రోడ్డు. | స్వాధీనత | రూ. 91,83,577/- (రూపాయలు తొంభై ఒక్క లక్ష ఎనభై మూడు వేల ఐదు వందల డెబ్బై ఏడు మాత్రమే)<br>రూ. 9,18,357/- (రూపాయలు తొమ్మిది లక్షల పద్దెనిమిది వేల మూడు వందల యాభై ఏడు మాత్రమే) | 23.10.2025న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (బిందరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆలో పొడిగింపులతో) |
| 2. | రుణ ఖాతా నెం(లు): LAP4SUR000124065<br>1. శ్రీ/శ్రీమతి షేక్ నజీర్<br>2. శ్రీ/శ్రీమతి షేక్ అజీమా<br>చిరునామా: ఇంటి నెం. 2-76, పిల్లలమర్రి గ్రా॥, సూర్యాపేట మం॥, సూర్యాపేట జిల్లా, ప్రభుత్వ స్కూల్ దగ్గర, నల్గొండ, తెలంగాణ - 508213 ఇంకా ఇక్కడ కూడా: 2-76, పిల్లలమర్రి గ్రా॥, లాప్ బిటి లోన్, పిల్లలమర్రి, సూర్యాపేట, నల్గొండ, తెలంగాణ - 508213. | 23.07.2025 నాటికి రూ. 23,70,105/- (రూపాయలు ఇరవై మూడు లక్షల డెబ్బై వేల నూట ఐదు మాత్రమే) | సబ్ రిజిస్ట్రార్ సూర్యాపేట మరియు జిల్లా రిజిస్ట్రార్ నల్గొండ అధికార పరిధి క్రింద తెలంగాణ, సూర్యాపేట జిల్లా, పిల్లలమర్రి రెవెన్యూ గ్రా॥, సూర్యాపేట మున్సిపల్ పరిధిలో, పిల్లలమర్రి వద్ద సర్వే నెం. 770 లో 152.91 చ॥గ॥లు లేదా 127.85 చ॥మీ॥ల విస్తీర్ణములో నిర్మించబడిన ఫ్లిట్ ఏరియా 467.25 చ॥అ॥ల ఆర్.సి. ఇంటి నెం. 2-76 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 25 అడుగుల రోడ్డు, దక్షిణం: గన్వ సత్తి రెడ్డి ఖాళీ స్థలం, తూర్పు: ముదిగొండ యాదగిరి ఇల్లు, పడమర: 15 అడుగుల రోడ్డు. | స్వాధీనత | రూ. 41,81,256/- (రూపాయలు నలభై ఒక్క లక్ష ఎనభై ఒక్క వేల రెండు వందల యాభై ఆరు మాత్రమే)<br>రూ. 4,18,125/- (రూపాయలు నాలుగు లక్షల పద్దెనిమిది వేల నూట ఇరవై ఐదు మాత్రమే) | 23.10.2025న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (బిందరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆలో పొడిగింపులతో) |

తనిఖీ తేది మరియు సమయం: 21.10.2025న ఉ. 11.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల మధ్య | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-
బిడ్/ధరావత్తు/పాల్గొనుటకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 22.10.2025న సా. 05.00 గం॥ల వరకు

* చెల్లింపు తేది మరియు/లేదా రుణ బకాయి వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు.
ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధికారులు క్ర.సం. 1 కొరకు శ్రీ విక్రమ్ రెడ్డి, అతని మొబైల్ నెం. 9291506151, ఇ-మెయిల్: vikramre@chola.murugappa.com/క్ర.సం. 2 కొరకు శ్రీ షేక్ అల్తాఫ్, ఫోన్ నెం. 9966867687, ఇ-మెయిల్: shaikau@chola.murugappa.com మరియు అంబాల నరేష్, ఫోన్ నెం. 9701034031, ఇ-మెయిల్: ambalanaresh@chola.murugappa.com/శ్రీమతి కోమల్ శర్మ- 8870464652 వారిని సంప్రదించవలెను.
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై ఎటువంటి ఆక్రమణలు లేవు.
తేది: 03.10.2025 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్/సూర్యాపేట, తెలంగాణ | చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

## బాగున్నవా బిడ్డా...

దసరా ఉత్సవాలలో భాగంగా పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ జిల్లాలోని కాల్వ శ్రీరాంపూర్‌కు పర్యవేక్షణ నిమిత్తం వెళ్లారు. ఆయన్ను చూసిన స్థానిక వృద్ధులు బాగున్నావా బిడ్డా అంటూ ఆప్యాయంగా పలకరించారు. గతంలో కృష్ణ అక్కడ ఎస్సైగా చేసిన సేవల్ని వారు ఒకసారి గుర్తుచేసుకున్నారు. కలయిక యాదృచ్ఛికమే అయినా ఆదృశ్యం ఎసిపి కృష్ణతో సహా అక్కడి వారందరిలోనూ ఆనందోత్సాహాలను నింపింది.

పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్3(నినాదం)

# వృద్ధురాలిని కాపాడిన సీఐ.. ఆటో డ్రైవర్

## ఆత్మ హత్య చేసుకోవడానికి వెళ్తున్న వృద్ధురాలుకు కౌన్సిలింగ్ చేసి మేమున్నాం అని భరోసా కల్పించిన సీఐ

**గోదావరిఖని అక్టోబర్3 (నినాదం):** గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి విఠల్ నగర్ చెందిన వృద్ధురాలు ఈరోజు తన పిల్లలు పట్టించుకోవడం లేదు అని వాళ్లకు నేను భారంగా ఉండటం ఎందుకు అని మనస్థాపం చెంది గోదావరి నదిలో దూకి చనిపోవాలని నిర్ణహించుకొని ఆటో ఎక్కి డ్రైవర్ కి గోదావరి నది వద్దకు వెళ్ళాలి నేను చనిపోతా అని తెలపగ ఆటో డ్రైవర్ పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకురాగా రిసెప్షన్ సిబ్బంది వృద్ధురాలు ను ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి కి కల్పించగా సీఐ వృద్ధురాలుకు నీకు మేము ఉన్నాం నీ పిల్లలు పట్టించుకోక పోయినా మాతో ఉంచుకుంటాం, చనిపోవడం సమస్య కాదు అని చెప్పి విఠల్ నగర్ ప్రాంతం లోని ఒక ప్రజా ప్రతినిధి మాట్లాడి వాళ్ళ ఇల్లు, కుటుంబం సభ్యుల వివరాలు తెలుసుకొని ఎస్ఐ అనూష ని, బ్లూ క్లోట్స్ సిబ్బంది నీ

పంపించి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

యూనియన్ బ్యాంక్ Union Bank of India
మిర్యాలగూడ బ్రాంచ్-1 (SOL ID: 56690) - మహబూబ్‌నగర్ రీజియన్.
మొబైల్ నెం. 9885020290,
ఇ-మెయిల్ ఐడి: ubin0556696@unionbankofindia.Bank
56690/SARFAESIA/Possession Notice/210532183/2025-26 Date: 30. 09.2025
స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))
(స్థిరాస్తి కొరకు)
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మిర్యాలగూడ-1 బ్రాంచ్ (SOL ID: 56690)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేదీ: 22.07.2025** ప్రకారము రుణగ్రహీత/లు, **రుణగ్రహీత/దరఖాస్తుదారు: శ్రీ పగిడిపల్లి సుధాకర్ తండ్రి సాయిలు పగిడిపల్లి,** ఇంటి నెం. 19-251, ముత్తిరెడ్డికుంట, మిర్యాలగూడ పోస్ట్ & మం॥, నల్గొండ జిల్లా, తెలంగాణ-508207, **చిరునామా-2:** ఫ్లాన నెం. 201, ఎంఆర్‌కె ఎన్‌క్లేవ్, సాయినాథ్‌పురం, ఆఫీసర్ కాలనీ, మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ - 500062 (సంభాషణ చిరునామా) వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 10,65,054/- (రూపాయలు పది లక్షల అరవై ఐదు వేల యాభై నాలుగు మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **30 సెప్టెంబర్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మిర్యాలగూడ-1 బ్రాంచ్ (SOL ID: 56690)** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 10,65,054/- (రూపాయలు పది లక్షల అరవై ఐదు వేల యాభై నాలుగు మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీల** క్రింద వర్తించును.
రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
ఆస్తి యొక్క షెడ్యూల్
శ్రీ పగిడిపల్లి సుధాకర్ తండ్రి సాయిలు పగిడిపల్లి కి చెంది ఉండి తెలంగాణ - 508207, నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పోస్ట్ & మం॥, ముత్తిరెడ్డికుంట వద్ద సర్వే నెం. 724లో బ్లాక్ నెం. 19లో 250 చ॥గ॥ల విస్తీర్ణములోని నివాస గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బుచ్చిరాములు స్థలం, పడమర: శౌరీలు ఇల్లు, ఉత్తరం: 24'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: గుంటి రాములు స్థలం.
తేది: 30.09.2025 | చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: మిర్యాలగూడ | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మిర్యాలగూడ-1 బ్రాంచ్ (SOL ID: 56690)

# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా రావణ దహన కాండ

## ఓం జెండా ఆవిష్కరించి తెల్ల పావురాలు ఎగరవేసి, జమ్మిపూజ నిర్వహించిన కేఎం ప్రతాప్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3 (నినాదం) :** కత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ గ్రామంలో, విజయదశమి(దసరా) సందర్భంగా శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో, శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ రావణ దహన కాండ కార్యక్రమమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,శ్రీ రామాంజనేయ యువజన సంఘం చైర్మన్, కె.యం.ప్రతాప్, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కె.పి. విశాల్ గౌడ్ హాజరైనారు. ఈవేడుకలలో భాగంగా: శాంతికి చిహ్నంగా తెల్ల పావురాలను ఎగరవేశారు.ఓం జెండా ఆవిష్కరణ. జమ్మి చెట్టు పూజ నిర్వహించారు. బాణాసంచా కాల్చి, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కె.పి. విశాల్ గౌడ్ చేతుల మీదుగా శ్రీ రావణ దహన కాండ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయంలో నెలకొల్పిన అమ్మవారిని, శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారంలో ప్రజలకు దర్శనమిచ్చారు. ఆ తదుపరి కే యం ప్రతాప్ గ్రామ వాసులతో అలై బలై తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు విజయదశమి (దసరా) శుభాకాంక్షలను తెలియజేశారు. శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో, గత 40 సంవత్సరాలుగా, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో శ్రీ దేవి నవరాత్రి, దసరా ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. కుత్బుల్లాపూర్ గ్రామంలో నివసిస్తున్న యువతి, యువకులు చదువుల్లో, క్రీడల్లో ప్రతిభను కనబరిచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలన్నారు.పట్టుదలతో కార్యసాధకులవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉత్సవ కార్యక్రమంలో భాగంగా, కుత్బుల్లాపూర్ గ్రామంలో చదువుల్లోనూ, క్రీడల్లోనూ ప్రతిభను కనబరిచి, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి, విధులు నిర్వహిస్తున్న యువతీ, యువకులను ఆయన శాలువాతో సత్కరించారు.

**సత్కరించబడినవారు**
1. ఉల్పీ వెంకటేష్: బాడీ బిల్డింగ్ ఉద్యోగం: పోస్టల్ డిపార్ట్మెంట్ 2. ఉప్పల సవిత దేవి : క్యారమ్స్ ఉద్యోగం: పోస్టల్ డిపార్ట్మెంట్ 3. నార్ల కంటి నవీన్ : ఉద్యోగం:పోలీస్ కానిస్టేబుల్ 4. గోత్రాల బాలరాజ్ : ఉద్యోగం: మేడ్చల్ కోర్ట్ టైపిస్ట్ 5. గుడ్డి క్రాంతి : బాడీ బిల్డింగ్ :మిస్టర్ తెలంగాణ గోల్డ్ మెడలిస్ట్ 6. నక్క శేష సాయి : మిక్స్ మార్షల్ ఆర్ట్స్ తెలంగాణ గోల్డ్ మెడలిస్ట్. ఈ కార్యక్రమం లో, కుత్బుల్లాపూర్ గ్రామ పెద్దలు ఠాకూర్ రాజేందర్ సింగ్, ఉల్పీ సత్తయ్య, వివిధ కాలనీల, బస్తీల ప్రజలు , సంక్షేమ సంఘాల నాయకులు, శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమంలో ఉండి సాధించేది ఏమీ లేదు

### పెద్దపల్లి ఏసీబీ గజ్జి కృష్ణ

**సుల్తానాబాద్, అక్టోబర్ 03(నినాదం):** మావోయిస్టులు ఉద్యమంలో ఉండి సాధించేది ఏ మీ లేదని జనజీవన స్రవంతిలో కలిసి పోవాలని ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు.గురువారంకాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టపేట గ్రామంలోని మావోయిస్టు నేత కంకణాలరాజిరెడ్డితల్లి వీరమ్మను కలిసి యో గక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ఏసీబీ గజ్జి కృష్ణ మాట్లాడుతూ ఉన్న ఊరును కన్న తల్లితండ్రులను విడిచి అడవిలో ఉండి సా ధించేదేమీ లేదన్నారు. ఇప్పటికైనా రాజిరెడ్డి లొం గిపోయి వృద్ధాప్యంలో ఉన్న తల్లి వీరమ్మ యోగ క్షేమాలచూ డాలన్నారు.లొంగిపోతే ప్రభుత్వం నుం డి వచ్చే రివార్డుతోపాటు ఉపాధి కల్పిస్తామన్నా రు. అనంతరం వీరమ్మకు దసరా పండుగ సంద ర్భంగా బట్టలు పండ్లు బియ్యం అందించారు. ఆ యన వెంట సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై వెంకటేష్ ఉన్నారు.

## సమాజ శ్రేయస్సులో పాత్రికేయుల పాత్ర కీలకం

### కోరుట్ల నియోజకవర్గ నాయకులు నిశాంత్ కార్తికేయ

**మల్లాపూర్, అక్టోబర్ 03 (నినాదం) :** సమాజ శ్రేయస్సు లో పాత్రికేయుల పాత్ర కీలకం అని కోరుట్ల నియోజకవర్గ నాయకులు పుదారి నిశాంత్ కార్తికేయ అన్నారు. ఇటీవల మల్లాపూర్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభించగా ఆయన మర్యాద పూర్వకంగా శుక్రవారం పాత్రికేయలను కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ కు తోడ్పడుతానని, ప్రజల సమస్యలు ప్రభుత్వానికి తెలియజేస్తూ నిరంతరం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజశేఖర్, జిల్లా ఈసి మెంబర్ రాజేష్, ఉప అధ్యక్షుడు మల్లేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు సింగిరెడ్డి అశోక్ రెడ్డి, బద్దం రాంచందర్, వాసం మధుకర్ పాల్గొన్నారు.

## అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలే

### దుర్గామాతలను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని అక్టోబర్ 3 (నినాదం) :** దుర్గామాత అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు అందరిపై ఉండాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూ కర్ వేడుకున్నారు. దేవి శరన్నవరాత్రోత్సవాల్లో బాగంగా మంథని పట్ట ణంలో ముత్యాలమ్మ వాడ జై భీమ్ యూత్, గాంధీ చౌక్ బజరంగ్దళ్ యూత్, పోచమ్మ వాడ దుర్గా సంస్థాన్, మహాలక

### కొత్తగూడెం ప్రధాన ఆసత్రిలో
## " స్పెషల్ క్యాంపైన్ 5.0"

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్3(నినాదం):** కొత్తగూడెం సింగరేణి మెయిన్ ఆసుపత్రిలో కేంద్ర ప్రభుత్వ, మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మేరకు సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ . బలరామ్, ఐఆర్ఎస్ సూచనల మేరకు అక్టోబర్ 2వ తేదీ నుండి అక్టోబర్ 31 వరకు జరిగే " స్పెషల్ క్యాంపెయిన్ 5.0" కార్యక్రమంలో భాగముగా శుక్రవారం పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈసందర్భంగా ఈ కార్యక్రమ నోడల్ ఆఫీసర్, జిఎం (ఐఅండ్ పిఎం) ఎం.శ్రీహరి మాట్లాడుతూ.. సింగరేణి వ్యాప్తంగా ఈ స్పెషల్ క్యాంపెయిన్ 5.0ను అక్టోబర్ 2నుండి అక్టోబర్ 31 వరకు నెలరోజులపాటు జరుపుకుంటున్నామని, ఈ కార్యక్రమ ముఖ్యఉద్దేశం, సింగరేణి వివిధ యూనిట్లలో పరిశుభ్రత, స్థల సృష్టి, సుందరీకరణ, ఇ-వ్యర్థాల తొలగించాలని, ప్రతి ఉద్యోగి తన పనిస్థలాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా,ఆకర్షణీయంగా మార్చడానికి బాధ్యత వహించాలని, ఈ విధంగా సింగరేణి ఇతర పబ్లిక్ సెక్టార్ యూనిట్లకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఎసిఎంఓ ఎం. ఉష మాట్లాడుతూ ఆసుపత్రిలో ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా పరిశుభ్రత, సుందరీకరణ, ఇ-వ్యర్థాల నిర్వహణ వంటి చర్యల వల్ల రోగులకు మెరుగైన ఆరోగ్య వాతావరణం లభిస్తుంది. ఉద్యోగుల భాగస్వామ్యం ఈ ప్రచారం విజయానికి మూలం అవుతుంది అని తెలిపారు. కార్యక్రమంలో జిఎం (ఐ అండ్ పీఎం) ఎం .శ్రీహరి, ఎసిఎంఓ ఎం .ఉష, గుర్తింపు సంఘం (ఎఐటియుసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి రమణమూర్తి, ప్రాథినిధ్య సంఘం (ఐఎన్ టి యు సి) వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, ఆసుపత్రి వైద్యులు, పారామెడికల్ సిబ్బంది,ఇతర ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించిన సునీల్ రెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 3 (నినాదం):** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని బోల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ కుమార్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. సోమవారం ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసింది. ఆమె మరణించిన వార్త తెలుసుకున్న సునీల్ కుమార్ శుక్రవారం నగరంలోని బైపాస్ రోడ్డులో గల ఎమ్మెల్యే భూపతి రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేణు యాదవ్, ఎ ఏం సి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగారెడ్డి, సాయిరెడ్డి కార్యకర్తలు ఉన్నారు.

### తెలంగాణ జాగృతి ఖమ్మం జిల్లా
## అధ్యక్షురాలిగా గట్టు కరుణ

**ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్ 3:(నినాదం):** తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలిగా గట్టు కరుణ నియమితులయ్యారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన జాగృతి రాష్ట్ర కమిటిని,జిల్లా కమిటీలు అనుబంధ కమిటీలను శుక్రవారం ప్రకటించారు. గతంలో జిల్లా మహిళా అధ్యక్షురాలుగా పలు సేవా కార్యక్రమాలలో గట్టు కరుణ చురుకుగా పాల్గొని జాగృతి బలోపేతానికి కృషి చేశారు. అందుకే కరుణ కు జిల్లా అధ్యక్ష పదవి దక్కింది. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాడుతున్న కవిత కరుణ చేసిన కృషిని గుర్తించి బీసీ బిడ్డనైన ఆమెకు జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టారు. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో పదవిని ఇచ్చిన కవితక్కకు కృతజ్ఞతలు తెలిపారు జాగృతి బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు గట్టు కరుణకు జి.సుందర్, డాక్టర్ యం యస్ చిన్నీ, వసంత్, యం స్వరూపరాణి, అరుణ శ్రీ, ఆశా జ్యోతితో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆయుధ పూజ పాల్గొన్న సీపీ దంపతులు

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 3 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లలో దనరాపండుగ పురస్కరించుకొని ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయాన్ని పాటిస్తూ ఆయుద పూజ, వాహ నాలకు పూజా, బి.డి టీమ్ సామాగ్రికి పోలీసు కమిషనర్ సాయిచైతన్య గురువారం పూజలు నిర్వహించారు. ఆయుద పూజ అనంతరం ఏకె 47 ఆయుదంతో 5 రౌండ్లు గాలిల్లో కాల్పులు జరిపారు. అనంతరం సీపీ దసరా పండుగ ప్రజలందరికీ శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) జి. బస్వారెడ్డి, అదనపు డి.సి.పి (ఏ.ఆర్ ) రామచందర్ రావు, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్, తిరుపతి, శేఖర్ బాబు, ఎమ్.టి సెక్షన్ పోలీస్ సిబ్బంది, బి.డి టీం సిబ్బంది,ఆర్మూడ్ రిజర్వు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీనగర్‌లో దసరా వేడుకలు
### అమ్మవారికి పూజలు నిర్వహించిన భక్తులు

**ఖమ్మం, అక్టోబర్ 3(నినాదం):** ఖమ్మం నగర పరిధిలోని బాలాజీనగర్‌లో ఉన్న శ్రీరామాలయం దేవాలయంలో ఘనంగా దసరా వేడుకలు నిర్వహించారు. గురువారం జరిగిన వేడుకల్లో అమ్మవారికి భక్తుఘనంగా పూజలునిర్వహించి,జమ్మిచెట్టుకు ప్రత్యేకపూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హనుమంత రావు, కోలేటి రాధాకృష్ణ,అంబడిపూడి భద్రయ్య, పంతంగి వెంకటే శ్వర్లు, వాసిరెడ్డి సుబ్బారావు,బిలిగిరి,నామఖాదర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి మంత్రి తుమ్మల ప్రత్యేక పూజలు

**ఖమ్మం, అక్టోబర్ 3(నినాదం):** స్తంభాద్రి లక్ష్మీ నృసింహస్వామి వారిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. పారువేట చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు, ఈవో, స్థానిక ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేదమంత్రా లతో మర్యాద పూర్వకంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీర్వాదాలను అందు కున్న మంత్రి తీర్థప్రసా దాలను స్వీకరించారు. పారువేట( ఆలయం) అభివృద్ధి, సౌకర్యాల విస్తరణ, భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి భక్తులకు హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక ప్రజలు, భక్తులు పెద్దసంఖ్యలో హాజరై మంత్రి రాకపై ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వారితోపాటు నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ ఉపమేయర్ ఫాతిమా జోహార, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, సాదు రమేష్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## యువత సన్మార్గంలో నడిచినప్పుడు దేశానికి భవిష్యత్
### నిజామాబాద్ సీసీ సాయి చైతన్య

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 3 (నినాదం) :** యువత సన్మార్గంలో నడిచినప్పుడు దేశ భవిష్యత్తు బాగుంటుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా యువత డ్రగ్స్, చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు మోపాల్ పోలీసులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఇతరులకు ఆదర్శమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో శుక్రవారం పోలీస్ కమిషనర్ క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా టోర్నీలో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మోపాల్ పోలీస్ స్టేషన్ వారి సరికొత్త ఆలోచనతో నిజామాబాద్ డివిజన్ పరిధిలోని మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రెసిడెంట్ పాఠశాల మైదానం లో 13 గ్రామాల నుండి 13 టీంలను ఏర్పాటు చేసి " కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో " భాగంగా యువత డ్రగ్స్ చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు యువత కోసం క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని మోపాల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి క్రికెట్ టోర్నమెంట్ ని నిర్వహించారు. యువకులకు మీరందరూ ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో ఉత్సాహంగా పాల్గొని, ఆటలో స్ఫూర్తిని చూపినందుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇది కేవలం ఒక ఆట మాత్రమే కాదు, మిమ్మల్ని నైతికంగా, శారీరకంగా, మానసికంగా బలంగా తీర్చిదిద్దే ఒక మంచి సాధనంగా కూడా భావించాలి. ఈ రోజు మన సమాజంలో యువత పెద్ద ఎత్తున మత్తుపదార్థాల వైపు ఆకర్షితమవుతోంది. ఇది ఒక ప్రమాదకరమైన మార్గం. ఒక్కసారైనా ఆ వ్యసనాల్లోకి అడుగుపెడితే జీవితాన్ని పూర్తిగా నాశనం చేసుకునే ప్రమాదం ఉంది. యువత దేశ భవిష్యత్తు మీరు ఆరోగ్యంగా ఉంటూ మంచి ఆశయాలతో, పట్టుదలతో ముందుకు సాగాలని, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మీకు సానుకూలమైన దారిలో దిశానిర్దేశం చేస్తాయి. మిమ్మల్ని వ్యసనాల నుంచి దూరంగా ఉంచి సహజీవనాన్ని, క్రమశిక్షణను, మానవతను నేర్పుతాయి.మన బాధ్యతలు మనమే గుర్తించాలి. మంచి స్నేహితులను, మంచి అలవాట్లను ఎంచుకోవాలి. మీరు చేసిన ప్రతి మంచి పని, మీ కుటుంబాన్ని, సమాజాన్ని గర్వపడేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసిపి రాజా వెంకటరెడ్డి, సౌత్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. సురేష్ కుమార్, మొగుపాల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జెడ్.సుస్మిత, 13 క్రికెట్ జట్ల యువత, పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దామోదర్‌రెడ్డి పార్థివదేహానికి నివాళులు

**ఖమ్మం, అక్టోబర్ 3(నినాదం):** మాజీ మంత్రివర్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి బుధవారం రాత్రి మృతిచెందగా శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని వారినివాసంలో పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరావు. ఆయన మాట్లాడుతూ దామోదర్ రెడ్డి మరణం అత్యంత భాదాకరం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజల శ్రేయస్సుకోసంఅహర్నిశలు కృషిచేస్తూ, సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన ఆయన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## దుర్గాదేవి శోభాయాత్రలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్

**ఖమ్మం,అక్టోబర్3(నినాదం):** శ్రీ శరన్నవ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గాదేవి పలు మండపాలలో కొలువై ఉండినవరాత్రులు పూర్తి చేసుకుని, నవరాత్రులతోపాటు బతుకమ్మ సంబరాలు ను ప్రతి గ్రామము ప్రతివీధి ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. గురువారం కామేపల్లి మండలంలో పండితాపురంలో జరిగిన శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న మాజీజెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పలు మండపాల వద్ద ప్రారంభించి ఉత్సాహంగా యువకులు మహిళలతో కోలాటం డాన్సులు స్టెప్పులతో అలరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ సృష్టిలో శక్తికి ధైర్యానికి ప్రతిరూపమైన అమ్మవారి కరుణాకటాక్షాల వల్ల పచ్చని పైరులతో పంటలు కళకళలాడాలని, ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటున్నట్లుగా, దసరా శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ అంటేనే ప్రతి ఒక్కరికి ఎంతో ఆనందకరమైన పండుగని, విద్యార్థులకు దాదాపు 15 రోజులు దాకా సెలవులు రావడం వలన బంధువులు అమ్మమ్మల ఇండ్లకు వెళ్లి సంతోషంగా గడుపుతారని హర్షం వ్యక్తం చేశారు. దసరా పండుగకు ఒక ప్రత్యేకత ఉందని చెడుపై మంచి విజయం సాధించిన రోజు అని , పురాణాల ప్రకారం దుర్గాదేవి మహిషాసురుడు అనే రాక్షసుడిని సంహరించడం వలన ఆరోజు విజ యదశమి కావడం వలన మనం ఉత్సవం జరుపుకుంటున్నామని, అంతేకాకుండా విజయదశమి రోజుననే శ్రీరాముడు రావణాసురుని సంహరించాడని, అదే విజయదశమి రోజున పాండవులు జమ్మి చెట్టుపై దాచిన తమ ఆయుధాలను విజయదశమి రోజున పూజ చేయడం వలన అప్పటివరకు రహస్యంగా ఎవరికీ కనిపించకుండా ఉన్న ఆయుధాలు తిరిగి

తమ చేతులకు రావడం వలన యుద్ధం చేయటం వలన గెలుపు సాధించారు. పురాణాలలో ఏ కథలో ఏలాంటిది ఉన్నప్పటికీ సారాంశం మాత్రం చెడుపై మంచి తప్పక ఎప్పుడైనా గెలుస్తుంది అని దాని అర్థం అని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాలలోని మహిళలు యువకులు, ప్రజలు భారీ ఎత్తున శోభాయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య ఎస్.కె రబ్బానీ పాషా దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్ భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు, బానోతు ముత్తయ్య, బోడ నాగు, గుగులోతు కిషన్, బానోతు సీతారాములు, రాయల వెంకన్న, పాడి బండ్ల ప్రసాదు, బానోతు వీరనాగులు, బండి ఉపేందర్ బానోతు శ్రీను, మేకల మహేష్, మేకల లక్ష్మీనారాయణ, తురక బిక్షం, బండి ఎల్లయ్య, బత్తుల ఉపేందర్, గొడుగు సాయి, బత్తుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ భవిష్యత్‌కు బాటలు వేసే కేంద్రీయ విద్యాలయం
### ఫలించిన ఎం పి రఘురామ్ రెడ్డి కృషి

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 3 (నినాదం):** భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కృషి ఫలితంగా సాధ్యమైంది. పూర్తి ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న ఈ జిల్లాకు విద్యా సదుపాయాల పెంపు అత్యంత అవసరమని ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి పలుమార్లు పార్లమెం ట్‌లో ప్రస్తావించి, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశారు. తాజాగా కేంద్రం తెలంగాణకు 4 కేంద్రీయ విద్యాలయాలను కేటాయించగా, వాటిలో ఒకటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు దక్కింది.పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఆదివాసీ పిల్లల విద్యాభివృద్ధికి కేంద్రం ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందని ఎంపీ రఘురాం రెడ్డి సూచిం చగా,ఈ ప్రయత్నాలు ఫలించి కేంద్రియ విద్యాలయం మంజూరు అయింది.ఈ కృషి పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఆదివాసీ ప్రతినిధులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో జిల్లా విద్యా రంగంలో కొత్త జ్యోతి వెలుగుతుందని, ఆది వాసీ విద్యార్థుల భవిష్యత్‌కు మరింత అవకాశాలు ఏర్పడతాయని పలువురు ఆశభావం వ్యక్తం చేస్తున్నారు. బాబు తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఆయిల్ ఫామ్ రైతుల
## రాష్ట్రస్థాయి సమ్మేళనం
### హాజరుకానున్న మంత్రి తుమ్మల
### ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

**ఖమ్మం, అక్టోబర్ 3(నినాదం):** ఆయిల్ ఫామ్ రాష్ట్రస్థాయి రైతుల సమ్మేళనం శనివారం నిర్వహిస్తున్నట్లు ఆయిల్ ఫెడె చైర్మన్ జంగా రాఘవరెడ్డి. తెలిపారు. దమ్మపేట మండల పరిధిలోని లింగాలపల్లిలో శనివారం ఉదయం 10 గంటలకు రాష్ట్రస్థాయి ఆయిల్‌పామ్ రైతుల సమ్మేళనం జరగనున్నది.కార్య క్రమానికిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోపాటు తెలంగాణ వ్యాప్తంగా ఆయిల్‌ఫామ్‌సాగు జరుగుతున్న నియోజకవర్గాల శాసనసభ్యులు కూడా హాజరుకాను న్నారు.ఈరాష్ట్రస్థాయి సమ్మేళనం ముఖ్య ఉద్దేశం ఏమిటి అంటేతెలంగాణను ఆయిల్ ఫామ్‌హబ్‌గా మార్చే తరుణంలో భవిష్యత్తులో 10 లక్షల ఎకరాల్లో పామా యిల్ ను విస్తరించాలని లక్ష్యం. భవిష్యత్తులో పామాయిల్ మినిమం గ్యారంటీ ధర, ఉత్పత్తి, క్రషింగ్, సాగు, రాయితీల వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం, ప్రభుత్వం దృష్టికి వెళ్లిన సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్చించడం వంటి విషయాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## పోచమ్మ ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని
### దేవాలయ అభివృద్ధి కొరకు సహాయ సహకారాలు అందిస్తాం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్3(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం బాబుక్యాంప్ గ్రామ పంచాయతీ పోచమ్మ తల్లి దేవాలయాన్ని కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు సందర్శించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భరతమాత విగ్రహం మరియు బతుకమ్మ చేతబట్టిన తెలంగాణ ఆడపడుచుల విగ్రహాలను కామ్రేడ్ కూనంనేని సాంబశివ రావు, జాతీయ సమితి సభ్యులు -రాష్ట్ర కార్యవర్గ సభ్యులు- భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్కె. సాబీర్ పాషా విచ్చేసి విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. ఆలయ ప్రాంగణంలో అక్కడికి వచ్చిన ప్రజలతో అందరు భక్తి శ్రదలతో ఉండాలని దసరా రోజు ఇలా ఈ కార్యక్రమానికి విచేయటం చాలా సంతోషంగా ఉందని అందరికి దసరాశుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యులు విచ్చేసిన పెద్దలను శాలువాలతో సత్కరించి ఆలయ అభివృద్ధి కొరకు తోడ్పడాలని కోరడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యుల ప్రతిపాదనను పరిశీలిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ భద్రాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకన్న, జిల్లా సమితి సభ్యులు బాబు క్యాంప్ మాజీ ఉపసర్పంచ్ పొలమురి శ్రీనివాస్, సిపిఐ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండి బాబ్జి, సిపిఐ పార్టీ బాబుక్యాంప్ శాఖ కార్యదర్శి అల్లకొండ కోటి,చుంచుపల్లి మండల ఏఐవైఎఫ్ అధ్యక్షులు జోగా అమ్ములు, ఆలయ కమిటీ సభ్యులు మల్లికార్జునరావు, సదా,పాషా,తవటం మురళి, బాబుక్యాంప్ యూత్ ప్రసిడెంట్ లక్కమోళి,భక్తులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకలు

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 3 (నినాదం) :** గాంధేయ మార్గం అందరికి అనుసరణీయమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలోని గాంధీచౌక్‌లో మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇరువురు జాతి నేతలు దేశానికి అందించిన సేవలను కొనియాడారు. మహాత్ముడు చూపిన బాటలో పయనిస్తూ దేశ అభ్యున్నతికి, సమాజ హితానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ జయంతిలో వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జమ్మి వేడుకల్లో పాల్గొన్న దారా రమేష్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్3(నినాదం):** సింగరేణి యాజ మాన్యం సారధ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్త గూడెం పట్టణ పరిధిలోని స్థానిక రైటర్ బస్తీ కాలనీ వాసుల సహకారంతో జమ్మి ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన జమ్మి వేడుకల్లో ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్ పాల్గొన్నారు. రైటర్ బస్తీలోని జమ్మి వేదిక వద్ద జమ్మి ఉత్సవం, శమీ పూజతో పాటు రావణ సంహారం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న దారా రమేష్ అమ్మ వారికి ప్రత్యేక పూజా క్రతువులు నిర్వహించారు. కార్యక్రమంలో పసుమర్తి అనంతం, కె.విరంగాకిరణ్, దీరజ్, దాచేపల్లి సంతోష్, సాంబశివ రావు,విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నైనీ బొగ్గుకు మొదటి వినియోగదారుగా తమిళనాడు

**ఒడిశా నైనీ నుంచి తమిళనాడు జెన్‌కోకు 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా**

**సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌తో తమిళనాడు జెన్‌కో ఎండీ గోవిందరావు చర్చలు**

**10 రోజుల్లో పూర్తి కానున్న ఇంధన సరఫరా ఒప్పందం**

**భద్రాద్రికొత్తగూడెంప్రతినిధి,అక్టోబరు3 (నినాదం):** సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్‌లకు బొగ్గును సంఫరా చేసేందుకు సర్వం సిద్ధమైంది. ఈ బ్లాక్ నుంచి ఏటా 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు తమిళనాడు జెన్‌కోతో సింగరేణి సంస్థ మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం చేసుకోనుంది.ఈమేరకు శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్ ఎండీ ఎం.గోవిందరావు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌ను కలిసి చర్చలు జరిపారు. తమిళనాడులోని తుత్తుకూడి జిల్లా ఉడింగిడిలో ఉన్న 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం ప్రతీ ఏడాది 2.88 మిలియన్ టన్నుల జీ-11 బొగ్గు అవసరముందని తమిళనాడు జెన్ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. సింగరేణి నుంచి ఈ బొగ్గును సరఫరా చేయాల్సిందిగా కోరారు. దీనిపై సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్పందిస్తూ... ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైన నేపథ్యంలో రైలు, జల మార్గంలో సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేయాల్సిందిగా నైనీ అధికారులకు ఆదేశాలు జారీచేశారు.అదే సమయంలో తమిళనాడు జెన్‌కోతో మరో 10రోజుల్లో ఇంధన సంఫరా ఒప్పందం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా బొగ్గు రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. సింగరేణితో తమిళనాడు జెన్ కోకు ఉన్న దీర్ఘ కాలిక బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ ఒప్పందం దోహ దపడుతుందని ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్,తమిళనాడు జెన్‌కో ఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు.ఇప్పటికే సింగరేణి ద్వారా తమిళనాడులోని నార్త్ చెన్నై విద్యుత్ ప్లాంట్కు ప్రతీ ఏడాది 1.75 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా జరుగుతోంది. తాజాగా ఒడిశాలోని నైనీ ప్రాజెక్టు నుంచి ఏడాదికి 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు అంగీకారం కుదిరింది. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గుకు మొదటి వినియోగదారుగా తమిళనాడు నిలవనుండటం విశేషం. సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, జీఎం( కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పండగలు ఐకమత్యానికి వేదికగా నిలవాలి
### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబరు 3(నినాదం):** పండగలు ఐకమత్యానికి వేదికగా నిలవాలని, అనాదిగా వస్తున్న ఆచారాలను గౌరవిస్తూ ఐకమత్యంతో జరుపుకోవాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజక

# అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు

**భూసేకరన ద్వారా అవసరమైన భూముల సేకరణ**

**అమిడ్యాల లిఫ్ట్ స్కీమ్ పనులకు కేబినెట్ ఆమోదం**

**ప్రకాశం బ్యారేజీ , దివిసీమ వద్ద వీక్ బండ్స్ మరమ్మత్తులు..**

**కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి**

**అమరావతి,అక్టోబర్3(నినాదం):** రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. అమరావతి నిర్మాణం కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా సీఆర్డీఏకి ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, రాజధాని అమరావతికి ల్యాండ్ పూలింగ్ కోసం కొందరు రైతులు భూములు ఇవ్వలేదు. వారి నుంచి భూసేకరణ చట్టం 2013 ద్వారా భూములు తీసుకోవాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేబినేట్ వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. హంద్రీనీవా ప్రాజెక్టులో అమిడ్యాల లిఫ్ట్ స్కీమ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ప్రకాశం బ్యారేజ్-దివిసీమ ప్రాంతాల్లో వరదనష్టం నివారణ పనులు చేసేందుకు గత సంవత్సరమే ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని.. ఇందుకోసం రూ.107 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తుచేశారు. ప్రకాశం బ్యారేజీ వద్ద, దివిసీమ వద్ద వీక్ అయిన బండ్స్‌ను రూ.4.49కోట్లతో పనులు చేయడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపిందని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో మైలవరం రిజర్వాయర్‌ని 1981- 1982లో నిర్మాణం చేశారని తెలిపారు. 2021లో వచ్చిన భారీ వరదలను పట్టించుకోకపోవడంతో రూ.3కోట్లతో రిపేర్లు చేయించడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని

చెప్పుకొచ్చారు. లక్షా 15 వేల ఎకరాలకు నీరు అందించడం, తిరుపతి, తిరుమలకు తాగునీరు అందించేందుకు 2017-2018లో టెండర్లని ఎన్‌సీసీకి ఇచ్చారని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టును గత జగన్ ప్రభుత్వం మూలన పడేసిందని విమర్శించారు. తిరుపతిలో ప్రతి సంవత్సరం ఎ÷-లోటింగ్ పాపులేషన్ పెరుగుతూనే ఉందని తెలిపారు. ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అవసరమైన పనులు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. అనంతపురం- ఉరవకొండ వజ్రకరూరు కొత్త లిఫ్ట్ స్కీమ్ కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. దీని ద్వారా 10వేల 500 ఎకరాలకు సాగు, తాగునీరు వస్తుందని వివరించారు. ఈ పనులకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందని చెప్పారు. ఏపీ టూరిజం పాలసీలో క్యారవాన్ టూరిజం, హోమ్‌స్టే ప్రోత్సాహకాలు చేర్చామని వెల్లడించారు. పెన్నా నదిపై మిడ్ పెన్నా రిజర్వాయర్‌ని 1962లో నిర్మించారని గుర్తుచేశారు. గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వంలో నిర్వాహణ చేయకపోవడంతో చాలా ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. ఏపీలో స్త్రీ శక్తి పథకాన్ని 10 కోట్ల మంది మహిళలు వినియోగించుకున్నారని వివరించారు. ప్రతి జిల్లాలో రూ.15వేల చొప్పున ఆటోడ్రైవర్లకు 'ఆటోడ్రైవర్ల సేవలో' పథకం అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఈ పథకం ద్వారా 2,90,669 మందికి లబ్ధి చేకూరనుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం 2024- 2029కి క్యారవాన్ పార్కులు, క్యారవాన్లకి కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. క్యారవాన్లు పెట్టేవారికి లైఫ్ ట్యాక్స్ , పార్కులు ఏర్పాటు చేసేవారికి స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇస్తున్నామని స్పష్టం చేశారు. బదిలీల్లో వందశాతం ఇన్సెంటివ్ ఉంటుందని వివరించారు. మొదటిగా వచ్చిన 25 క్యారవాన్లకు 100శాతం లైఫ్ ట్యాక్స్ మాఫీ ఉంటుందని... ఆ తర్వాత వచ్చే వాటికి ఇన్సెంటివ్‌లు ఉంటాయని తెలిపారు. హోంస్టేలకు సంబంధించి టూరిజం పాలసీని మంత్రి మండలి ఆమోదించిందని తెలిపారు. 1 నుంచి 6 రూములు హోంస్టేల కిందకు వస్తాయని.. అంతకు మించితే హోటల్‌గా పరిగణిస్తామని చెప్పుకొచ్చారు. ఈ హోంస్టేలలో ఓనర్లు కూడా అందులో నివాసం ఉండాలనే నిబంధన తప్పనిసరి చేశామని మంత్రి కొలుసు తెలిపారు. సీఆర్డీఏలో అమరావతి అభివృద్ధిలో భాగంగా ఎస్‌పీవీలు ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. వీటికి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ వంటివి టైమ్ టూ టైమ్ అందిస్తాం. ఏపీ సీఆర్డీఏ యాక్ట్ 2014లో 37,916 ఎకరాలను సేకరించాలని ప్రతిపాదించాం. అయితే 34,385 ఎకరాలు మాత్రమే తీసుకున్నాం. 3,500 ఎకరాల భూమిని రైతులు పూలింకి ఇవ్వలేదు. 2101.5 ఎకరాలు దీనిలో 191.62 ఎకరాల అక్విజేషన్‌కి అవార్డు పాస్ చేశాం. 369.23 ఎకరాలు పూలింగ్‌కి ఇస్తాం. 1,197 ఎకరాలను వైసీపీ విత్ డ్రా చేసుకుంది. ఇంకా 343 ఎకరాలు ల్యాండ్ అక్విజేషన్ నుంచి విత్ డ్రా చేసుకోవాల్సి ఉంది. ఎక్కడైనా రోడ్డు నిర్మాణానికి భూమి అడ్డు ఉంటే అక్కడ ల్యాండ్ అక్విజేషన్‌కి నోటిఫై చేసి తీసుకోవచ్చని నిర్ణయించాం. ఎస్‌వీయూకు గుంటూరులో కేటాయించిన భూమిని ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నాం' అని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. 'నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి రూ.1000 కోట్లు అదనపు రుణంగా తీసుకునేందుకు, దాన్ని సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌కి బదలాయించడానికి నిర్ణయం తీసుకున్నాం. ఏపీ రిఫరెన్స్ స్టేషన్ నెట్‌వర్క్‌ని నేషనల్ నెట్‌వర్క్ స్టేషన్‌తో అనుసంధానించడానికి ఎంఓయూ చేసుకున్నాం. ఏపీ ట్రాన్స్ కో డిపార్టుమెంట్ ఉత్తర్వుల్లోని కొన్ని నిబంధనలు సవరించడానికి ఇంధన శాఖ ప్రతిపాదనలకు ఆమోదించాం. జేఎస్‌డబ్ల్యూ న్యూ ఎనర్జీ జలదుర్గం వద్ద ఏర్పాటు చేసిన ఎ÷-లాంట్ ద్వారా వచ్చే విద్యుత్‌ని అక్కడ నిర్మించే స్లీల్ ఎ÷-లాంట్‌కి వాడుకోవడానికి చేసిన ప్రతిపాదనను ఆమోదించాం. ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా డెవలప్ చేయాలని నిర్ణయించాం. దీనికి ఒక సలహామండలి నిర్మాణానికి ఆమోదించాం. ఏపీ అసైన్‌ల్యాండ్ 1977ని సవరణకు నిర్ణయం తీసుకున్నాం. ఆంధ్రప్రదేశ్ అసైన్‌ల్యాండ్‌ని కౌలుకు ఇచ్చేలా అవకాశం కల్పిస్తూ చేసిన ప్రతిపాదనకి మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది' అని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.

# ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం

**విజయవాడ సింగ్ నగర్‌లో నేడు సిఎం చంద్రబాబుశ్రీకారం**

**అమరావతిలో ఇక భూ సేకరణ ద్వారా భూముల సవిరీకరణ**

**జలవనరుల శాఖ పనులకు కేబినేట్ గ్రీన్ సిగ్నల్**

**అమరావతి,అక్టోబర్3(నినాదం):** ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం అందించే పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం లాంఛనంగా ప్రారంభించనున్నారు. విజయవాడ సింగ్ నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఈ పథకాన్ని సీఎం ప్రారంభిస్తారు. ఈ మేరకు పథకం ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశమై 20 అజెండా అంశాలపై చర్చించింది. ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్ (లిఫ్ట్) పాలసీ

2024%-%29 అనుబంధ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జలవనరుల శాఖకు సంబంధించి వివిధ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కారవాన్ పర్యాటకానికి, అమృత్ పథకం 2.0 పనులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతికి భూసేకరణ విషయంలో కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు ఆమోదం తెలిపింది. అమరావతిలో వివిధ పనుల వేగవంతానికి స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పీవీ) ఏర్పాటుకు ఆమోదముద్ర వేసింది. అమరావతి సహా రాష్ట్రవ్యాప్తంగా పలు సంస్థలకు భూకేటాయింపుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. కుష్ఠు వ్యాధి పదం తొలగించేందుకు వీలుగా చట్టసవరణ చేయాలని నిర్ణయించింది. విద్యుత్ శాఖకు సంబంధించి పలు ప్రతిపాదనలకు, కార్మిక చట్టాల్లో పలు సవరణల ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించింది. అలాగే, రాజధాని నిర్మాణం లో మరో కీలక ముందడుగు పడిరది.రాజధాని అమరావతి కోసం భూ సేకరణ కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. భూములు ఇవ్వని కొందరు రైతుల నుంచి భూసేకరణ చట్టం 2013 ద్వారా భూములు తీసుకోవాలని కేబినెట్. లో నిర్ణయం తీస్కున్నారు మేరకు ఏపీ క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అమరావతిలో పనుల కోసం ఎస్‌పీవీ ఏర్పాటుకు ఆమోదం లభించింది. పలు సంస్థలకు భూ కేటాయింపులు చేసేందుకు కేబినెట్ ఆమోదించింది. అలాగే, కార్మిక చట్టాల్లో పలు సవరణల ప్రతిపాదనలకు సైతం మంత్రి మండలి ఆమోదం లభించింది.

**మంగళగిరి, కృష్ణ కెనాల్ స్టేషన్ల మధ్య**

# 6 లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి

మంగళగిరి - కృష్ణా కెనాల్ స్టేషన్ల మధ్య ఉన్న 13 ఎక్స్‌టెన్షన్ రోడ్డుపై రూ.112 కోట్ల అంచనా వ్యయంతో ఆరు లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్.ఓ.బి) నిర్మాణానికి రైల్వే మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది.ఈ ప్రతిపాదనను అక్టోబర్ 3న అధికారికంగా ఆమోదించినట్లు కేంద్రం ప్రకటించింది.ప్రతిపాదిత ఆర్.ఓ.బి అమరావతి రాజధాని నగరం, జాతీయ రహదారి-16 (నేషనల్ హైవే-16)ను అనుసంధానించే రహదారిపై ఉండనుంది. నిర్మాణం పూర్తిగా రైల్వే విభాగం వ్యయంతో అమలు చేయనున్నారు. ఈ ప్రదేశం వ్యూహాత్మకంగా కీలకమైనది. ఎందుకంటే ఇక్కడి రైల్వే లైన్ చెన్నై-హౌరా ప్రధాన కారిడార్‌ని విజయవాడ మీదుగా కలుపుతూ రోజూ విపరీతమైన రద్దీని తట్టుకుంటుంది.ప్రారంభ దశలో నాలుగు లేన్ల ఆర్.ఓ.బి కోసం ప్రణాళిక చేసినా, భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆరు లేన్ల ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. ఈ మార్పుకు రైల్వే మంత్రిత్వ శాఖ అంగీకరించింది.

త్వరలో డిజైన్‌ల ఆమోదం, సాధారణ డ్రాయింగ్‌ల వంటి ప్రాథమిక పనులు పూర్తవుతాయి. అనంతరం టెండరింగ్ ప్రక్రియ మొదలుకానుంది.ఈ ఆర్.ఓ.బి నిర్మాణం పూర్తయితే అమరావతి రాజధాని నగరానికి వెళ్లే రహదారి రవాణా మరింత సజావుగా సాగుతుంది. రోడ్డు-రైలు వినియోగదారుల భద్రతకు ఇది తోడ్పడటమే కాకుండా నిలుపుదలలను తగ్గించి రవాణాను వేగవంతం చేస్తుందని అధికారులు తెలిపింది.

**వాయుగుండం ప్రభావంతో**

# వంశధరాకు భారీగా వరద

**-మూడో ప్రమాద హెచ్చరిక జారీచేసినట్లు కలెక్టర్ వెల్లడి**

**శ్రీకాకుళం,అక్టోబర్ 3(నినాదం):** తీవ్ర వాయుగుండం కారణంగా కురుస్తున్న వర్షాలతో వంశధార నదిలోకి వరదనీరు భారీగా చేరుతోంది. శ్రీకాకుళం జిల్లా హిరమండలంలోని గొట్టా బ్యారేజీ వద్ద వంశధార ఉధృతంగా ప్రవహిస్తోంది. ఒడిశాలోని అరబంగి, బడనాలా రిజర్వాయర్ల నుంచి నీరు విడుదల చేయడంతో నదిలోకి వరద భారీగా వస్తోంది. గొట్టా బ్యారేజీ నుంచి 1.04లక్షల క్యూసెక్కుల వరదనీరు దిగువకు ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. నదీపరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని అధికారులు తెలియజేయాలని ఆయన ఆదేశించారు. మరోవైపు జిల్లాలోని పాతపట్నం వద్ద మహేంద్రతనయ నదిలో నీటి ప్రవాహం పెరుగుతోంది. దీంతో పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ శివారు మహేంద్రనగర్ వీధిలోకి వరదనీరు చేరింది. పాతపట్నంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వంశధార నదిలో పెరిగిన వరద కారణంగా భామిని మండలం కీసరలో 300ఎకరాల్లో పంటలు నీటమునిగాయి. బూర్జ మండలంలో నారాయణపురం, చిన్నలంకాం పరిధిలో చాలా చోట్ల పంటపొలాలు ముంపులో ఉన్నాయి.

## ఎపిలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**-ఫిబ్రవరి 23 నుంచి ఫస్ట్ ఇయర్, 24నుంచి సెకండ్ ఇయర్ పరీక్షలు**

**అమరావతి,అక్టోబర్3(నినాదం):** ఏపీలో ఇంటర్ పరీక్షలకు షెడ్యూల్ విడుదల్కైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని ఇంట ర్ బోర్డు ఓ ప్రకటనలో వెల్లడిరచింది. ఫిబ్రవరి 23 నుంచి ప్రథమ సంవత్సరం, ఫిబ్రవరి 24 నుంచి ద్వితీయ ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతాయని పేర్కొంది. జనరల్ కోర్సులకు ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు; ఒకేషనల్ కోర్సులకు జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు రెండు సెషన్లలో ఉంటాయని తెలిపింది. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయం త్రం 5గంటలవరకు (ఆదివా రాల్లో సహా) రెండో సెషన్ ఉంటాయని తెలిపింది. అయితే, ఇది తాత్కాలిక షెడ్యూల్ మాత్ర మేనని.. పండుగల్లో సెలవుల దృష్ట్యా అవసరమైతే ఈ షెడ్యూల్‌లో కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని ఇంటర్ బోర్డు కార్యదర్శి డా.నారాయణ భరత్ గుప్తా తెలిపారు.

## వారికి ఏపీ సర్కార్ గుడ్ న్యూస్..

**-నేరుగా ఖాతాల్లోకి రూ. 15 వేలు**

ఆంధ్రప్రదేశ్‌లోని ఆటో డ్రైవర్ల కోసం ప్రభుత్వం గొప్ప స్కీమ్ ప్రకటించిన విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఈ దసరా వేడుకల్లో అర్హులైన ఆటో రిక్షా, మాక్సి క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లో మొత్తం రూ.435.35 కోట్లు జమ చేయనుంది. ఈ సాయం 2,90,234 మంది డ్రైవర్లకు ప్రతి ఒక్కరికి రూ.15,000 చొప్పున అందుతుంది. స్త్రీ శక్తి పథకం కారణంగా ఆటో డ్రైవర్లకు వచ్చే ఆదాయం కోతలను తీరుస్తూ వారి కుటుంబాల ఆర్థికంగా అండగా నిలబడటం కోసం ఈ పథకాన్ని తీసుకొచ్చారు. ఈ పథకం ప్రారంభోత్సవం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో జరగనున్నది, అందులో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు.కాగా 2,25,621 మంది ఆటో డ్రైవర్లు, 38,576 త్రీ వీలర్ ప్యాసింజర్ వాహన డ్రైవర్లు, 20,072 మోటార్ క్యాబ్ డ్రైవర్లు, 6,400 మ్యాక్సి క్యాబ్ డ్రైవర్లు ఈ పథకం ద్వారా రూ.15,000 సాయం పొందనున్నారు. గతంలో స్త్రీ శక్తి పథకం అమలు వల్ల ఆటో డ్రైవర్లకు వాహన యజమానుల ఆదాయం తగ్గింది. అలాగే రిపేర్ ఖర్చులు, నిర్వహణ వ్యయాలు పెరిగిన పరిస్థితుల్లో ఈ ఆర్థిక సాయం వారికి ఉపయోగపడనుంది. ఇక వాహన యజమానుల కోసం గ్రీన్ ట్యాక్స్ కూడా తగ్గించారు. గతంలో రూ.20,000 ఉండిన గ్రీన్ ట్యాక్స్ ఇప్పుడు రూ.3,000కు తగ్గించారు.అర్హుల జాబితాలో పేరు లేని ఆటో డ్రైవర్లు వెంటనే దరఖాస్తు చేసి అర్హత ధృవీకరణ పొందవచ్చు. ప్రభుత్వం ప్రత్యేకంగా వాట్సాప్ ద్వారా గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసింది. సాయం పొందాలంటే డ్రైవర్లకు ఏపీ చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలి. ఈ పథకం ద్వారా ఏపీ ఆటో డ్రైవర్లు తాము ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలకు ఉపశమనం పొందనున్నారు.

**హలో వైజాగ్..**

# కారవాన్ బస్ రెడీ

కారవాన్ టూరిజానికి ఏపీ కేబినెట్ అలా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందో లేదోవిశాఖవాసులకు ఇలా గుడ్ న్యూస్ వచ్చేసింది. యస్. హలో వైజాగ్.. అన్నవారికి మరో గుడ్ న్యూస్ ఇది! మీకోసం కారవాన్ బస్సు సిద్ధంగా ఉంది. మరి కొన్ని రోజుల్లోనే అందుబాటులోకి వస్తుంది. ఎంచక్కా ఆ బస్సులో ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కలిసి లగ్జరీ గా ప్రయాణించవచ్చు.. బస్సులోనే ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది. ప్రత్యేకంగా పడకలు.. ఇంకా ఎన్నెన్నో సదుపాయాలు ఉంటాయి. ఒక్కముక్కలో చెప్పాలంటే, ఇది ఫైవ్‌స్టార్ హోటల్ ఆన్ వీల్స్. విశాఖలో ఈ కారవాన్ బస్ అందుబాటులోకి వస్తోంది.విశాఖకు చెందిన శివాజీ తన ముగ్గురు స్నేహితులతో కలిసి రూ. 1.4 కోట్ల వ్యయంతో సమకూర్చుకున్న ఈ వాహనాన్ని.. ఒప్పందం చేసుకొని పర్యాటకులకు అందుబాటులోకి తెస్తున్నారు. త్వరలోనే విశాఖ నుంచి అరకులోయ, పాడేరు, లంబసింగి తదితర పర్యాటక ప్రాంతాలకు దీన్ని నడుపుతారు. దీంతోపాటు పర్యాటకుల అభిరుచులకు అనుగుణంగా మిగతా ప్రాంతాలకు కూడా ఈ బస్సులో వెళ్లే అవకాశం కల్పిస్తారు. త్వరలో టూర్ ప్యాకేజీ వివరాలను ప్రకటిస్తామంటున్నారు నిర్వాహకులు.కార్వాన్ అంటే సమూహం. వేరువేరుగా కాకుండా ఒక సమూహంగా హ్యాపీగా ఎంజాయ్ చేస్తూ ట్రావెల్ చేసేందుకు ఈ వాహనాన్ని అందుబాటులోకి తెస్తున్నారు. సింపుల్‌గా చెప్పాలి అంటే మొబైల్ హాలీడ్ వెహికల్ అన్నమాట. సెలవుల్లో సరదాగా టూరిస్ట్ ప్లేసులు చుట్టి వచ్చేయాలి అనుకునే ఫ్యామిలీస్ కి ఇవి బెస్ట్ అప్షన్. వీటిలో ప్రయాణంతో పాటు ప్లస్ బస చేసే అప్షన్ కూడా ఉంటుంది. అధునాతన హంగులతో ఈ వాహనాన్ని తీర్చిదిద్దారు.లగ్జరీ ట్రావెల్. స్టార్ హోటల్‌ని మరిపించే సదుపాయాలు ఈ కారవాన్ బస్సు సొంతం. చాలా టూరిస్ట్ ప్లేసుల్లో స్టేకి సరైన సదుపాయాలు ఉండవు. అలాగే ప్రయాణాల్లో మహిళలు, చిన్న పిల్లలు వాష్ రూమ్‌ల కోసం ఇబ్బంది పడుతూ ఉంటారు. అలాంటి సమస్యలకు ఈ కార్వాన్ బస్సులు బెస్ట్ ఆప్షన్.. వీటిలో కూర్చునేందుకు లగ్జరీ సిటింగ్, విశ్రాంతి తీసుకునేందుకు బెడ్లు, ఫ్రిజ్, వాష్ రూమ్ సదుపాయాలు ఉన్నాయి. అంతేకాదు ఏవైనా వస్తువులను అప్పటికప్పుడు వేడి చేసి తినేందుకు ఓవెన్ సదుపాయం కూడా కల్పించారు. వైఫై, టీవీ వంటి సౌకర్యాలు ఉంటాయి. ప్రత్యేకంగా పిల్లల కోసం ఒక బంకర్ బెడ్ ను ఏర్పాటు చేశారు. దీన్ని స్టార్ హోటల్ రూమ్ ఆన్ వీల్స్ అని చెప్పుకోవచ్చు.సుందర విశాఖ నగరం తో పాటు అరకులోయ లాంటి ఏజెన్సీ ప్రాంతాలను, నిజమైన ప్రకృతి అందాలను వీక్షించాలి అంటే అడవులు, కొండలు, బీచ్‌ల వంటి ఏరియాల్లోకి వెళ్ళాలి. అక్కడికి సొంత వాహనంలో వెళ్తే సౌకర్యాలు వెతుక్కోవాల్సి ఉంటుంది.. అదే క్యారవాన్ లో వెళ్తే ఆ ప్రాబ్లమ్ ఉండదు. 15 మంది కుటుంబ సభ్యులు గాని ఫ్రెండ్స్ గాని ఒకేసారి కూర్చొని ట్రావెల్ చేసే అవకాశం ఇందులో ఉంటుంది. డ్రైవర్ తో పాటు ఒక గైడ్ కూడా అందుబాటులో ఉంటాడు.

# ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడరాదు

**వారిని నియంత్రించే పని మంత్రులదే**

**కేబినేట్ భేటీ ముగిసాక పలు అంశాలపై**

**బాబు వివరణ**

**అమరావతి,అక్టోబర్3(నినాదం):** అసెంబ్లీలో కొందరు ఎమ్మెల్యేలు ఇష్టారీతిన మాట్లాడారు.. వారిని నియంత్రించాల్సిన బాధ్యత ఇన్‌ఛార్జి మంత్రులదేనని సీఎం చంద్రబాబు అన్నారు. ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జి మంత్రుల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత పలు అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. శాఖాపరంగా ఎలాంటి విమర్శలొచ్చినా గట్టిగా స్పందించాలి. చరిత్రలో తొలిసారి 93శాతం రిజర్వాయర్లు నింపాం. విజన్-2047లోని 10 సూత్రాల్లో ఇదో కీలక పరిణామం. పూర్వోదయ పథకం ద్వారా ఉద్యాన, ఆక్వా రంగాల్లో రాష్ట్రానికి రూ.65వేల కోట్లు వచ్చే అవకాశముంది. అన్ని ప్రాంతాల్లోనూ విజయవాడ ఉత్సవ్ తరహాలో ఈవెంట్లు పెట్టాలి. స్థానిక పండుగలను ప్రోత్సహించేలా నెలకో ఈవెంట్ పెట్టాలి. కడపలో జిందాల్ ఉక్కు పరిశ్రమను 2028లోపు పూర్తి చేస్తాం. ఈ నెల 16న ప్రధాని కర్నూలు పర్యటనను విజయవంతం చేయాలని సీఎం

సూచించారు.అయితే, చామ్ విధానంలో పట్టణాభివృద్ధి చేపట్టిన నిర్మాణాలు ఇతర శాఖలు అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు తెలిపారు. పూర్వోదయ పథకంలో ఏపీకి స్థానం లభించిన విషయాలు మంత్రులతో పంచుకున్నారు. ఏ పథకం ద్వారా దాదాపు రూ. 65 వేల కోట్లు ఉద్యాన, ఆక్వా రంగాలకు వచ్చే అవకాశం ఉంది. యానిమల్ హాస్టళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.. విజయవాడ ఉత్సవ్ తరహాలో నెలకో ఈవెంట్ రాష్ట్రంలో స్థానిక పండుగల్ని ప్రోత్సహించేలా అన్ని ప్రాంతాల్లో చేపట్టాలి అన్నారు. కర్నూల్ లో ఈ నెల 16వ తేదీన ప్రధాని మోడీ పర్యటన విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

# నగరంలో హెలికాప్టర్ జాలీ రైడ్

**మరో మూడు రోజులు పొడిగింపు**

విజయవాడ దసరా ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన హెలి జాయ్ రైడ్ కార్యక్రమానికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక ఆకర్షణను నగర ప్రజలు, భక్తులు, పర్యాటకులు ఎంతో ఉత్సాహంగా ఆస్వాదిస్తున్నారు.ప్రజల ఈ విశేష ఆదరణ దృష్ట్యా, కార్యక్రమాన్ని మరో మూడు రోజులు పాటు కొనసాగించాలని నిర్ణయించినట్లు విహంగ్ అడ్వెంచర్స్ ఏవియేషన్ నిర్వాహకుడు సూర్య ప్రకటించారు. కలెక్టర్ నుండి అవసరమైన అనుమతులు కూడా లభించాయని ఆయన తెలిపారు. అంటే ఆదివారం సాయంత్రం వరకు ఈ జాలీ రైడ్‌కు వెళ్లవచ్చు. ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన మీడియా సమావేశంలో సూర్య మాట్లాడుతూ, "విజయవాడ దసరా ఉత్సవాల సందర్భంలో ప్రజలకు ఒక కొత్త అనుభూతిని అందించాలనే ఉద్దేశంతో ఈ హెలి జాయ్ రైడ్స్ ప్రారంభించాం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో హెలి టూరిజంను ప్రోత్సహించాలన్న ధృఢ సంకల్పంతో ఉన్నారు. దాని భాగంగానే ఈ ఉత్సవాల్లో హెలికాప్టర్ రైడ్స్‌ను ప్రవేశపెట్టాం. ప్రజల నుంచి లభించిన అద్భుతమైన స్పందన మాకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. అందుకే ఈ సేవలను మూడు రోజులు పొడిగిస్తున్నాం" అని వివరించారు.ఈ హెలి రైడ్స్ ద్వారా ప్రజలు విజయవాడ నగరాన్ని, కృష్ణా నది పరిసరాలను, కనకదుర్గమ్మ ఆలయం పరిసరాలను ఆకాశం నుండి వీక్షించే ప్రత్యేక అవకాశం పొందుతున్నారు. కుటుంబ సభ్యులు, పిల్లలు, యువత ఈ రైడ్‌ను మరింత ఆసక్తిగా ఆస్వాదిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. దసరా ఉత్సవాల్లో భక్తి, ఆనందం మాత్రమే కాకుండా పర్యాటకానికి కొత్త వన్నెలు అద్దడానికి ప్రభుత్వం, నిర్వాహకులు తీసుకున్న ఈ ప్రయత్నం విజయవంతమవుతుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

సంపాదకీయం

# రాహుల్ అజ్ఞానానికి పరాకాష్ట !

విదేశాలకు వెళ్లడం..అక్కడ భారత్ పాలకులపై దుమ్మెత్తి పోయడం,ప్రజాస్వామ్యం అపహాస్యం అవు తోందని గగ్గోలు పెట్టడం కాంగ్రెస్ ఎంపి, విపక్షనేత రాహుల్ గాంధీకి బాగా అలవాటయిన కార్యక్రమం. విదేశీ గడ్డపై నుంచి దేశంపై దుమ్మెత్తి పోయడం అలవాటు చేసుకున్న నేతగా బహుళ ప్రచారం పొందు తున్నారు. విదేశీయతను పుణికి పుచ్చుకున్న అపరమేధావిగా నిరూపించుకుంటున్నారు. బిజెపిని విమర్శించినప్పుడల్లా ఆర్ఎస్ఎస్ భావజాలం అంటూ విమర్శలు చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం గురించి తెలిసి ఉంటే రాహుల్ ఇలా మాట్లాడరు. ఇకపోతే తమ పాలనలోనే భారతదేశం బాగా పరిఢ విల్లిందని, ఇతరుల అంటే బిజెపి పాలనలో దేశం సర్వనాశనం అవుతోందని, ఆర్ఎస్ఎస్, బిజెపిలు కలిసి దేశాన్ని నాశనం చేస్తున్నాయని ఆయన చేస్తున్న విమర్శలు అజ్ఞానానికి పరాకాష్టగా చూడాలి. నిజానికి ఈ దేశంలో రాహుల్‌కు ఉన్న అర్హత ఏమిటి. కేవలం రాజీవ్ గాంధీ తనయుడుగానే ఆయనకు స్థానం ఉంది. అంతకు మించిన రాజకీయ ప్రస్థానం ఆయనకు లేదు. వారసత్వ రాజకీయాల్లో పార్టీ అధ్యక్షుడిగా, ఎంపిగా వెలగబెడుతున్న రాహుల్ భారత్ ఔన్నత్యం, గొప్పతనం గురించి తెలియని అజ్ఞానిగా భావించాలి. అధికారం కల్ల అని తెలుసుకోవడంతో ఏదేదో మాట్లాడుతున్నారు. అడ్డగోలు విమర్శలు చేస్తున్నారు. బంగ్లాదశ్, నేపాల్ లాంటి ఆందోళనలు మనదేశంలోనూ రావాలని కోరుకుంటున్నారా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. వసుదైక కుటుంబ, సర్వేజనా సుఖినో భవంతు అన్న ఆర్యోక్తి మన మట్టిలో పుట్టిన అత్యున్నత మానవాతా వాద విలువలకు అద్దంపట్టేవి.. కానీ ఇవేవీ తెలియకుంటా ఏదోఒక చిన్న దేశానికి వెళ్లడం అక్కడ భారత్‌లో పాలన సరిగా లేదని, ఇక్కడ ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టి పోతోందని గొంతు చించుకుంటున్నారు. ఈ దేశంలో ప్రజలు ఎంతో ఉన్నతంగా ఆలోచించి కాంగ్రెస్‌ను ఆదరించారు. అది ఎన్ని దేశద్రోహ పనులు చేసినా వెనకేసు కొచ్చారు. ఎమర్జెన్సీతో భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అలాంటి పార్టీలో ఉంటూ ప్రజా స్వామ్యం గురించి, ఓట్ చోరీ గురించి గొంతు చించుకుంటున్నారు. అంతకు మించి ఆర్ఎస్ఎస్ గురించి అవాకులు చవాకులు పేలుతన్నారు. నిజానికి రాహుల్ భారతీయత కలిగిన నేత అయితే ఆర్ఎస్ఎస్ గరించి తెలుసుకుని ఉండేవారు. ఈదేశం కోసం, దేశ పటిష్టత కోసం, దేశం సర్వతో ముఖోన్నతి కోసం అహరహరం శ్రమిస్తున్న ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్. దాని గురించి తక్కువ మాట్లాడే వారు చరిత్ర హీనులు కాకతప్పదు. హిందూ సంస్కృతి నశిస్తే హిందూ సమాజమే ఉండదు. ప్రపంచానికి నాగరికతను నేర్పిన దేశం కేవలం హిందూమతం, భారతదేశం మాత్రమే. ఎన్నోదాడులను, మత దురాచారా లను, మతమార్పిడులను తట్టుకుని కూడా భారత్ ఇవాళ ప్రపంచానికి వెలుగుదివిటీగా సాగుతోంది. ఆర్ఎస్ఎస్ శతవసంతాల వేళ విదేశీ గడ్డపై నుంచి ఆర్ఎస్ఎస్ గురించి చేసిన ప్రేలాపనలు ఎంతమాత్రం సహించ రానివి. ఎన్నో దాడులు, బలిదానాలు, మతమార్పిళ్ల నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం ప్రతి హిందువు కర్తవ్యం అంటూ డాక్టర్ కేశవ బలిరాం హెడ్గేవార్ వంద సంవత్సరాల క్రితం స్థాపించిన 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' నేడు భారతదేశ చరిత్రను పునర్లిఖించే క్రమంలో ఉన్నది.1925 విజయదశమి రోజున నాగపూర్‌లో హెడ్గేవార్ స్థాపించిన ఈ సంస్థ దినదిన ప్రవర్ధమానమై దేశ ఐక్యతకు, ప్రపంచ శాంతికి పాటుపడుతోంది. 'నమస్తే సదా వత్సలే మాతృ భూమే' ఇది ఆ సంఘ్ ప్రాణగీతం.తల్లి భరతమాతను ఈ ప్రపంచానికే విశ్వగురువుగా నిలబెట్టాలన్నది ఆరెస్సెస్ ఏకైక లక్ష్యం. అందుకోసం ప్రతి భారతీయుడినీ, ముఖ్యంగా యువతను దేశ నిర్మాణంలో పాలు పంచుకునేలా చేయాలన్నదే తపనతో పనిచేస్తున్న ఏకైక సంస్థ అనడంలో ఎలాంటి అనుమానాలు లేవు. స్వాతంత్ర్య పోరాటంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పాలుపంచుకోలేదనేది చరిత్ర తెలియని దేశ వ్యతిరేకుల ఆరోపణ. స్వాతంత్ర్యం కోసమే దేశ భక్తులను సంఘ్ తయారు చేసింది. హెడ్గేవార్ 1921, 1931లో జైలు నిర్బంధానికి గురయ్యారు. వార్ధాలో హెడ్గేవార్‌ను కలుసుకున్న గాంధీజీ సంఘ్ క్రమశిక్షణను ప్రశంసించిన విషయం తెలుసుకుంటే మంచింది. దేశం పెను ప్రమాదాలు, విపత్తులు ఎదుర్కొన్నప్పుడు స్వయం సేవకులు తమ ప్రాణాలు కూడా లెక్క చేయకుండా ప్రజలకు సేవలందిస్తోంది. పాక్, చైనాలతో భారత్ యుద్ధం చేసిన సమయంలో భారత సైన్యానికి అండగా నిలబడ్డ సంస్థ కూడా ఆర్ఎస్ఎస్ అని రాహుల్ తెలుసుకుంటే మంచిది. దేశ విభజన, పంజాబ్, బెంగాల్ ప్రాంతాల్లోని హింస, దోపిడీ, అత్యాచారాలను నిలువరించడం, వలస వచ్చిన శరణార్థు లకు శిబిరాల ఏర్పాటు, కరువు సమయం లో నిత్యావసర వస్తువులను అందించడం వంటి చర్యల ద్వారా సంఘ్ చరిత్ర పుటల్లో నిలిచిపోయింది. 1977 నాటి దివిసీమ ఉప్పెనకు బలైన 20వేల మంది మృతదేహాల ను, పశువుల కళేబరాలనూ ఖననం చేసిన ఘనత సంఘ కరసేవకులదే. 1975 నాటి ఎమర్జెన్సీ సమయం లో జైలుకు వెళ్లిన వారిలో అనేకులు స్వయం సేవకులు ఉన్నారు. అవివేకంతో కూడిన అభ్యాసం కంటే జ్ఞానం మేలు. జ్ఞానం కంటే ధ్యానం ఉత్తమం. ధ్యానం కంటే కర్మఫల త్యాగం మంచిది. ఆ త్యాగం వల్ల మనశ్శాంతి కలుగుతుంది.' అని భగవద్గీత శ్లోకం భావం. ప్రపంచవ్యాప్తంగా వివిధ ఆశయాలతో కూడిన అనేక సంస్థలు ఉన్నాయి. అయితే వందేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ త్యాగాలకు సాటిరాగల మరో సంస్థ లేదనే చెప్పాలి. ఎందుకంటే ఆయా సంస్థలకు స్వలాభాపేక్ష ఉంది. కానీ ఆర్ఎస్ఎస్‌కు మాత్రం దేశ హితమే స్వార్థంగా ఉంది. వేల సంవత్సరాల భారతీయ సామాజిక విలువలే ఆలంబనగా, సామాజిక జీవనంలో ఏర్పడిన లోటుపాట్లను అధిగమిస్తూ, జీవన విధానంలో దృఢత్వం, సమాజం కోసం అంకితమైన వ్యక్తిత్వం తో ఓ విలక్షణమైన కార్యదీక్ష కలిగిన క్రమశిక్షణాయుత సమూహం ఆరెస్సెస్ సొంతం. అందుకే, కాలగమ నంలో అవరోధాలను, అణచివేతలను అధిగమిస్తూ... ప్రతికూల పరిస్థితుల్లో సైతం తన ప్రాబల్యాన్ని విస్తరిస్తూ, భారతీయ సంస్కృతిలోని సనాతన మూలాల నుంచి జాతీయవాద భావనతో ఆవిర్భవించి, మానవతా వాదాన్ని ఆవిష్కరిస్తోంది. దేశభక్తి అంటే జెండా ఎగరేయడం, దేశభక్తి గీతాలు పాడడం, ఐక్యత ప్రతిజ్ఞ చేయడం కాదని, ఈ స్ఫూర్తి మన ప్రవర్తనలో ప్రతిబింబించి, సమాజంలో పరివర్తనకు బీజాలు వేయాలన్నది ఆరెస్సెస్ లక్ష్యం. సమాజంలో అన్ని వర్గాల ప్రజలతో అరమరికలు లేకుండా కలిసి పనిచేసే అలవాట్లను ఆర్ఎసెస్ నేతలు ప్రేరేపించారు. ఈ స్ఫూర్తి కారణంగానే వందలాది సంఘ్ ప్రేరేపిత సంస్థలు భారతదేశ మంతటా పనిచేస్తున్నా ఎక్కడా అవినీతి, బంధుప్రీతి ఆరోపణలు చెలరేగడం కనిపించదు. పైగా, వాటి పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం స్పష్టంగా కనిపిస్తుంది. కులం, వర్గం, మతం, ప్రాంతాలకు అతీతంగా ప్రజలు సమైక్యంగా ఉండాలని మాటలు చెప్పడం కాకుండా, ఆచరణలో ఆ విధంగా జీవించే వాతావరణం ఏర్పాటు చేయడంలో ఆరెస్సెస్‌ను మించిన మరో సంస్థ లేదని చెప్పవచ్చు. అందుకే రాజకీయాల పరిధిని మించి చూడలేని రాహుల్ లాంటి వారికి ఆరెస్సెస్ కార్యపద్ధతి అర్థం కాదు. దేశ ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చూస్తేనే ఈ సంస్థ సిద్ధాంతం అవగతమవుతుంది. ఆవిర్భావం నుంచి రాజకీయ అధికారం కోసం కాకుండా 'వ్యక్తి నిర్మాణం' కేంద్రంగా, ప్రజలందరి శ్రేయస్సు కోసం ఆరెస్సెస్ పనిచేస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు సహాయం చేయడానికి, సహాయ కార్యక్రమాలను నిర్వహించడానికి, పేద పిల్లలకు విద్య, వైద్య సదుపాయాలు అందించడానికి, వృద్ధులకు సేవ చేయడానికి స్వయం సేవక్‌లు అందించే సేవలలో వివక్ష మచ్చుకైనా కనిపించదు. ఇంతటి ఉదాత్త ఆశయంతో పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ పట్ల ఏహ్య భావంతో రాహుల్ నోరు పారేసుకుంటున్నారు. బిజెపితో కలిసి అని నిందిస్తున్నారు. ఇలాంటి నిందలతో అధికారంలోకి రావాలనుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం అని తెలుసుకోవాలి.

# అమెరికా షట్‌డౌన్ ఎందుకు ?

## మనపై ప్రభావం ఎంత?

ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తి అయిన అమెరికాలో ఒక వింత సమస్య తరచుగా తలెత్తుతుంది. అదే ప్రభుత్వ కార్యకలాపాల నిలుపుదల లేదా షట్‌డౌన్. ఇది కేవలం తాత్కాలిక పాలనాపరమైన ఇబ్బంది కాదు. రాజకీయ నాయకులు దేశ బడ్జెట్ విషయంలో ఒక నిర్ణయానికి రాలేకపోతే, దేశ కార్యకలాపాలే ఆగిపోయే ప్రమాదకరమైన సంక్షోభం ఇది. అమెరికాలో ప్రభుత్వ కార్యకలాపాలు సజావుగా సాగాలంటే అక్కడి పార్లమెంటు అయిన కాంగ్రెస్ ఖర్చు పెట్టడానికి చట్టపరమైన అనుమతి ఇవ్వాలి. ఈ విధానం యాంటీడిఫిషియెన్సీ చట్టం (ఎడిఎ) అనే పాత చట్టంలో ఉంది. ఫెడరల్ ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులు అందించేందుకు పార్లమెంట్ తప్పనిసరిగా ప్రతి సంవత్సరం ఒక బడ్జెట్‌ను లేదా తాత్కాలిక ఖర్చు బిల్లును ఆమోదించాలి. ?ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి, అంటే అక్టోబర్ 1వ తేదీలోపు, కాంగ్రెస్ ఈ నిధుల బిల్లులను ఆమోదించడంలో విఫలమైతే, ప్రభుత్వంలో అత్యవసరం కాని విభాగాల సేవలు తాత్కాలికంగా మూసివేయబడతాయి. దీనినే ప్రభుత్వ షట్‌డౌన్ అంటారు. గత దశాబ్దాలలో ఈ పరిస్థితి తరచుగా సంభవించడం పెరిగింది. ఇది ఒక సాధారణ ప్రక్రియ లోపం కాస్తా, అపారమైన నష్టం కలిగించే శక్తివంతమైన రాజకీయ అస్త్రంగా మారింది. కొన్ని నిధులను ఆమోదించి, మరికొన్నింటిని ఆమోదించకపోతే అది పాక్షిక షట్‌డౌన్ అవుతుంది. ఇది అధ్యక్షుడు ఇష్టపూర్వకంగా తీసుకునే నిర్ణయం కాదు. బడ్జెట్ కేటాయింపుల్లో కాంగ్రెస్ విఫలమైనప్పుడు చట్టం ప్రకారం స్వయంచాలకంగా జరిగే ప్రక్రియ ఇది. అందుకే, ఈ వైఫల్యానికి కారణం, పరిష్కారం రెండూ కాంగ్రెస్ చేతుల్లోనే ఉంటాయి. నిజానికి, ఈ చట్టాన్ని డబ్బు వృథా కాకుండా ఉండాలనే ఉద్దేశంతో తెచ్చారు. కానీ ఇప్పుడు, రాజకీయ పార్టీలు తమ విధానపరమైన డిమాండ్లను నెరవేర్చుకోవడానికి బడ్జెట్ ఆమోదాన్ని అడ్డుకోవడం ద్వారా దీనిని ఒక రాజకీయ ఒత్తిడి సాధనంగా ఉపయోగిస్తున్నాయి. అంటే, డబ్బును నియంత్రించే చట్టం, ప్రభుత్వ కార్యకలాపాలను ఆపేసే సాధనంగా మారిందన్నమాట.షట్‌డౌన్‌కు అసలు అధికారం అమెరికా రాజ్యాంగంలోని ప్రాథమిక నిర్మాణంలో ఉంది.

# భారత్‌లో ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి

**-కొలింబియా పర్యటనలో రాహుల్ వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, అక్టోబర్2(నినాదం):** నరేంద్ర మోడీ పాలనలోని భారత్‌లో ప్రజాస్వామ్య దాడులు జరుగుతున్నా యంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. దేశానికి అత్యంత ప్రమాదకరమైనది ఏదైనా ఉందంటే అది దేశంలో ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడేనంటూ మండిపడ్డారు. కొలంబియా పర్యటనలో ఉన్న ఆయన ఈఐఏ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారత్‌లో ఎన్నో మతాలు, కులాలు, సంప్రదాయాలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రతిఒక్కరికీ చోటుకల్పిస్తుంది. కానీ ప్రస్తుతం ఈ వ్యవస్థ ముప్పేటదాడిని ఎదుర్కొంటోందన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ.. ఇంధన వినియోగంలో వచ్చిన మార్పులతో అనేక సామ్రాజ్యాల సృష్టి జరుగుతూవస్తోంది. బ్రిటిష్‌వారు ఆవిరి యంత్రం, బొగ్గుపై నియంత్రణ సాధించారు. తర్వాత వారు సూపర్‌పవర్‌గా మారారు. ఆ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి 1947లో మేం స్వాతంత్ర్యం సాధించుకున్నాం. పెట్రోల్ వినియోగం పెరిగింది. ఆ క్రమంలో అమెరికన్ల పట్టుపెరిగింది. ప్రపంచం ఇప్పుడు ఎలక్ట్రిక్ మోటార్ వైపు మళ్లుతోంది. ఇప్పుడు పోటీ అమెరికా, చైనా మధ్య నెలకొని ఉంది. ఈ విషయంలో చైనానే ముందుంది. చైనాకు భారత్ పొరుగుదేశం. అమెరికాకు మిత్రదేశం. ఈ రెండు దేశాలు పోటీపడుతుంటే మధ్యలో మేం ఉన్నాం. చైనాకంటే భారత్ జనాభా ఎక్కువ. ఆ దేశంలో కేంద్రీకృత వ్యవస్థ ఉంది. ఇండియాలో వికేంద్రీకృత, వైవిధ్య వ్యవస్థ ఉంది. అది సంక్లిష్టంగా ఉంటుంది. చైనాతో పోల్చుకుంటే భారత్‌కున్న సామర్థ్యాలు భిన్నమైనవి. మా దేశం అధ్యాత్మిక, సైద్ధాంతిక సంప్రదాయాలను కలిగిఉంది. అవి ఈనాటికీ ఆచరణీయమైనవి. చైనాలాగా భారత్ తన ప్రజలను అణచి వేయదని రాహుల్ వ్యాఖ్యలు చేశారు.భారత్‌లో ఆర్థిక వృద్ధి ఉంది. అయితే మాది సేవల ఆధారిత ఆర్థిక వ్యవస్థ. కానీ ఉత్పత్తి భారీ స్థాయిలో లేకపోవడంతో ఉద్యోగాల కల్పన ఆశించినస్థాయిలో లేదు. చైనా అప్రజాస్వామిక వాతావరణంలో ఉత్పత్తి చేస్తోంది. కానీ మాకు ప్రజాస్వామ్య వ్యవస్థే ఉండాలి. అలాంటి వ్యవస్థను అభివృద్ధి చేయడమే సవాలని పేర్కొన్నారు.

# దేశ ఔన్నత్యం నిలబెడుతున్న మోడీ

**-విదేశాల్లో భారత్ పరువు తీస్తున్న రాహుల్**
**-రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి ఎంపి కంగనా**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2(నినాదం):**ప్రజాస్వామ్యంపై జరుగుతోన్న దాడి భారత్‌కు పొంచిఉన్న ముప్పు అని కొలంబియా పర్యటనలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ ఘాటుగా స్పందించింది. ఇతర దేశాల్లో భారత్‌ను అవమానించడమే రాహుల్ పనని..దేశ ప్రజలను నిజాయితీ లేనివారిగా ఆయన చిత్రీకరిస్తున్నారని బాలీవుడ్ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడూ భారత్‌ను విమర్శించే కాంగ్రెస్ నేతను చూసి.. దేశ ప్రజలు అవమానకరంగా భావిస్తున్నారని అన్నారు. ప్రధాని మోదీ విదేశాల్లో దేశ ఖ్యాతిని పెంచుతుంటే..దానిని ఎలా తగ్గించాలా అని రాహుల్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇటువంట పనులు చేయడం వల్ల ప్రజలకు వారిపై ఉన్న నమ్మకం పోయిందన్నారు. భాజపా నేత ప్రదీప్ భండారీ సైతం రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. భారతదేశాన్ని, దాని పురోగతిని ద్వేషించే వ్యక్తి మాత్రమే విదేశాలకు వెళ్లి దేశాన్ని అవమానిస్తాడని అన్నారు. ఇదే మనస్తత్వంతో గత 70 ఏళ్లుగా కాంగ్రెస్ పాలకులు దేశ అభివృద్ధిని అడ్డుకున్నారని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడం చూసి..అసూయతో రాహుల్ ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. ఆయన ఎప్పటికీ భారత్‌ను వ్యతిరేకించే నేతగానే మిగిలిపోతారన్నారు. ప్రస్తుతం కొలంబియా పర్యటనలో ఉన్న రాహుల్ ఈఐఏ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

# విదేశీ విద్యార్థులపై ట్రంప్ కొరడా



**వాషింగ్టన్,అక్టోబర్2(నినాదం):** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరో హుకూం జారీచేశారు. విదేశీ విద్యార్థుల రాకపై ఆంక్షలు లాంటి కత్తి పెట్టారు. పరిమిత సంఖ్యలోనే వారిని అనుమతించాలని యూనివర్సీటీలను ఆదేశించారు. అమెరికా ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల అడ్మిషన్లను పరిమితం చేయాలని వైట్ హౌజ్ విశ్వవిద్యాలయాలకు తేల్చిచెప్పింది. ఈమేరకు ప్రతిపాదించిన నిబంధనలను మెమో రూపంలో దేశంలోని ప్రధాన యూనివర్శిటీలకు పంపింది. ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల సంఖ్యపై పరిమితి, జాతి, లింగ ఆధారిత నియామకాలు నిలిపివేయడం, విద్యార్థుల అడ్మిషన్ సమయంలో కచ్చితంగా ప్రామాణిక పరీక్ష నిర్వహించడం వంటివి చేపడితేనే ప్రభుత్వ నిధుల కేటాయింపులో ప్రాధాన్యం లభిస్తుందని వెల్లడించింది. ఈ నిబంధనలను అంగీకరించిన విశ్వవిద్యాలయాలు ప్రభుత్వం నుంచి వచ్చే లబ్దిని పొందవచ్చని ఆ లేఖలో వెల్లడించారు. వీటిల్లో విద్యార్థులకు ప్రభుత్వ రుణాలు, గ్రాంట్లు, కాంట్రాక్టులు, రీసెర్చి నిధులు, విదేశీ స్కాలర్స్‌కు వీసా అనుమతులు, ట్యాక్స్ కోడ్‌లో ప్రాధాన్యం వంటివి పొందవచ్చని పేర్కొంది. అమెరికాలో ఉన్నతవిద్యను పునర్ వ్యవస్థీకరించి తమ భావజాలానికి అనుకూలం గా మార్చుకోవడానికి ట్రంప్ కార్యవర్గం చేస్తున్న మరో యత్నంగా దీనిని భావిస్తున్నారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయం ప్రభుత్వంతో 500 మిలియన్ డాలర్ల డీల్ చాలా దగ్గరగా ఉందని పేర్కొన్నారు. వైట్‌హౌస్ నుంచి లేఖలు అందుకొన్న వాటిలో అమెరికాలోని ఎంఐటీ సహా ప్రముఖ విశ్వవిద్యాలయాలు మొత్తం ఉన్నాయి. ఈ క్రమంలో విదేశీ వీసాలపై వచ్చే విద్యార్థుల సంఖ్య 15 శాతానికి మించి ఉండకూడదు. ఒకే దేశం నుంచి వచ్చిన విద్యార్థుల సంఖ్య 5 శాతానికి మించకూడదు. విదేశాల నుంచి అందే నిధుల వివరాలను బహిర్గతం చేయాలి. విద్యార్థుల అడ్మిషన్,్ ÷నాన్షియల్ ఎయిడ్ సమయంలో లింగ, జాతి, జాతీయత, రాజకీయ భావజాలం, జెండర్ ఐడెంటిటీ, లైంగిక ఆకర్షణ, మతపరమైన అంశాలు పరిగణనలోకి తీసుకోకూడదు.అండర్ గ్రాడ్యుయేట్ దరఖాస్తుదారులు కచ్చితంగా ప్రామాణిక పరీక్షను పూర్తిచేయాల్సిందే. విద్యా స్వేచ్ఛను కాపాడే విధానాలు అమలుచేయాలి. సంప్రదాయవాద ఆలోచన సరళిని ఇబ్బందిపెట్టే, దాడులకు పాల్పడే యూనిట్స్‌ను తొలగించడం వంటివి ఉన్నాయి. విద్యాలయాలను ఇబ్బందిపెట్టేలా రాజకీయ ప్రదర్శనలు, విద్యార్థులను లేదా గ్రూపులను వేధించకుండా చర్యలు చేపట్టాలి. ఉద్యోగులు అధికారిక విధుల సమయంలో రాజకీయ ప్రసంగాలు, చర్యలకు దూరంగా ఉండాలి. బాత్‌రూమ్‌లు, లాకర్ రూమ్‌లు లింగ ఆధారంగా వేర్వేరుగా ఉండాలి. హార్డ్‌సైన్స్ విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉచిత ట్యూషన్ ఫీజ్, ప్రోత్సాహకం కింద 2 మిలియన్ డాలర్లు మించి ఇవ్వాలని ప్రతిపాదించారు.ఈ నిబంధనలు ఏమేరకు అమలుచేస్తున్నారనే అంశాన్ని జస్టిస్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్స్‌ను సమీక్షించి తెలుసుకొంటుంది. వీటిని ఉల్లంఘిస్తే ప్రభుత్వ లబ్దిని రెండేళ్లపాటు ఆపేస్తారు.

# భారత్‌లో పర్యావరణ కాలుష్యం

**-నియంత్రణ చర్యలు**

మానవుని యొక్క దైనందిన ఆర్థిక కార్యకలాపాల ద్వారా విడుదల అయ్యే ఘన ద్రవ వాయు వ్యర్థాల జీవావరణ సమతుల్యానికి హాని కలిగించడాన్నే పర్యావరణ క్షీణత అంటారు. భారత్ లో వ్యవసాయ పారిశ్రామిక విప్లవాలు ధర్మల్ అనుశక్తి ద్వారా వివిధ ఉత్పాదన ఆటోమొబైల్స్ వాడకం వల్ల అనేక వ్యర్థాలు వాతావరణం లో విడుదల అవుతున్నాయి. తలసరి ఆదాయం పెరిగి జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి. కానీ ఆధునిక మానవుడి వినియోగ స్థాయి పెరిగి నేల నీరు గాలి కలుషితం చేసే వ్యర్థాల పరిణామం పెరిగింది. ఈ వ్యర్థాలలో కొన్నిటికి జీవావరణ వ్యవస్థలో సహజంగానే కలిసిపోయే గుణం ఉంటుంది. ఉదాహరణకు ఆహారం కూరలు పండ్లు మొక్కలు చెట్ల ఆకులు పశు వ్యర్థాలుమొదలైనవి. భూమిలో కలిసి భూసారాన్ని పెంచే ఎరువుగా ఉపయోగపడతాయి. పశు వ్యర్థాలు బయోగ్యాస్ గా పంటచెరుకుగా ఉపయోగపడుతున్నాయి. ఈ వ్యర్థాల పరిణామం ఎక్కువగా ఉన్న కాలుష్యం పెరగదు పర్యావరణం సమతుల్యం దెబ్బతినది వ్యవసాయ రంగంలో నవీన పద్ధతులు యాంత్రికరణ రసాయన ఎరువులు క్రిమిసంహారక మందులు వాడకం పెరిగింది. పరిశ్రమలు విడుదల చేసే నీరు గ్యాస్ పొగ వ్యర్థాలు సహజ వనరులను కలుషితం చేయడంతో పాటు వాతావరణంలోని తేమను తగ్గించి వేడిని పెంచుతున్నాయి. ముఖ్యంగా భారీ మౌలిక పరిశ్రమలకు రసాయనాలు ఖనిజాలు పేపరు వస్త్రం చక్కెర తదితర కర్మాగారాలు విడుదల చేసే కాలుష్యాలతో సహజ క్షీణ గుణం ఉండదు. వ్యర్థాలు వాతావరణం లోని విలీనం కాకుండా చాలాకాలం అదేవిధంగా ఉంటూ అనేక సమస్యలను కలిగిస్తున్నాయి. పర్యావరణ కాలుష్యాన్ని ఆరు రకాలుగా విభజించవచ్చు ఒకటి వాయు కాలుష్యం, రెండు నీటి కాలుష్యం ,మూడు నేల కాలుష్యం, నాలుగు సముద్ర కాలుష్యం, ఐదు ఉష్ణ కాలుష్యం, వాయు కాలుష్యం: భూగోళాన్ని ఆవరించి ఉన్న గాలి పొర వాతావరణం ఇది భూగోళం చుట్టూ సుమారు 1000 కిమి ఎత్తు వ్యాపించి ఉంది. సహజ వాతావరణం లో సాధారణంగా 17 శాతం వాయువుల మిశ్రమం ఉంటుంది. వీటిలో నత్రజని 70% ఆక్సిజన్ 20% కార్బన్డయాక్సైడ్ 0.3% మిథెన్ 0.2% హైడ్రోజన్ 0.5% మిగిలినవి వాయువులుగా నామమాత్రం గానే ఉన్నాయి. నీటి కాలుష్యం: ఆక్సిజన్ హైడ్రోజన్ వాయులు 1:2 నిష్పత్తుల సమ్మేళనంలో ఏర్పడిన ద్రవపదార్థం నీరు జీవకోటికి అవసరమైన ప్రాణాధారం జీవకణాల్లో 90 నుండి 95% నీరే ఉంటుంది. తాగునీరు గృహ వాడకానికి వ్యవసాయంలో సాగు బడికి పరిశ్రమలలో ముడి పదార్థాల శుద్ధికి వాహనాలకు నీరు అత్యవసరం. వ్యవసాయ విప్లవం పారిశ్రాకు పారిశ్రామిక విప్లవం రవాణా సదుపాయాలు పెరగడం పట్టణీకరణ నవీన జీవన సరళి కారణంగా నీటి వాడకం పెరగడంతో పాటు జల వనరులైన సరస్సులు తటాకాలు కాలువలు నదులు సముద్రాలలో వ్యర్థాలను విడుదల చేయడం వల్ల కాలుష్యం ఘనంగాపెరిగింది. నేల కాలుష్యం: గణ జల వ్యర్థాల కలయిక వల్ల భూమి జీవ భౌతిక రసాయనక ధర్మాలలో మార్పులు చెంది వేగంగా మార్పులు ఏర్పడుతున్నాయి. ఈ కారణంగానే భూమి ఉత్పత్తి సామర్థ్యం తగ్గి నేల క్రమ క్షయం జరడాన్ని నేల కాలుష్యం అంటారు. నేల ప్రకృతి సిద్ధంగా ఏర్పడ్డ సహజ వనరు భూమి. పరిణామం స్థిరంగా ఉంటుంది భూమి ఉపరసలానికి నేలగా వ్యవహరించగా గాలి నీరు జీవరాసులు కర్బన అకర్బన రసాయన సమ్మేళనాలు వ్యవసాయం వ్యవసాయ యాంత్రికరణ కార్యక్రమాలు పరిశ్రమలు గృహ నిర్మాణం రవాణా సదుపాయాలు అత్యవసరమైన సహజ వనరులుభూమి నాణ్యత కోల్పోవడాన్ని భూమి క్షీణత అంటారు. భూమి కోత ఎడారీకరణ లవణీయత అధికపర నామంలో రసాయనాలు భూమి లోకి తెచ్చుకో పోవడం వల్ల ఈ యొక్క నేల కాలుష్యం ఏర్పడుతుంది.

**భారత ప్రభుత్వం కాలుష్య నివారణకు చేపడుతున్న చర్యలు.**

ప్రణాళికరంభం నుండి ప్రణాళిక కర్తలు అధిక జనాభా వృద్ధిరేటు సత్వర ఆదికాభివృద్ధి కారణంగా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పర్యావరణ క్షయం తప్పదని భావించారు. ఈ దిశగా ప్రభుత్వం మూడు అంశాలు వాయు కాలుష్యం నీటి కాలుష్యం ఘన వ్యర్థాల కాలుష్యాలపై శ్రద్ధ వహించాలని సూచించింది. ఈ సూచనలకు ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం పర్యావరణ క్రమక్షయాన్ని నివారించడానికి కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సెంట్రల్ పొల్యూషన్ కను కంట్రోల్ బోర్డు), రాష్ట్ర కాలుష్య నివారణ బోర్డు (స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్) లను నెలకొల్పింది. గాలి కాలుష్యం నివారించడానికి సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు 24 గంటలు స్వల్పకాల వాయు కాలుష్యం సాలిన వాయు కాలుష్యం అంచనాన్ని నిర్వహిస్తుంది. గృహాలు పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాలు ఇతర ప్రాంతాలకు నిర్వహిస్తున్న ఈ అంచనాలలో విడుదలవుతున్న రేణువుల ధూళి శ్వాస సంబంధ రేణువులు ఈ రెండు అంశాలు 90 నగరాలు పట్టణాలలో 290 కేంద్రాల ద్వారా పరిశీలిస్తుంది. మోటార్ వాహనాల కాలుష్యం తగ్గించడానికి పెట్రోల్ డీజిల్ వాహనాల నియంత్రణ పరిధి నిర్దేశిస్తుంది. మోటార్ వాహనాల కాలుష్య పరిధిని ఉద్దేశించి ఈ మేరకు వాహనాల తనిఖీలు నిర్వహించి నిబంధనలు అతిక్రమించిన వాహనాలకు సర్టిఫికెట్లు ఇవ్వడం నిలిపివేసి అతిక్ర మించిన వాహనాలకు జరిమానా విధించడం జరుగుతుంది. నీటి కాలుష్యం కేంద్ర కాలుష్య నివారణ బోర్డు రాష్ట్ర

# కాంతివంతమైన చర్మం కోసం...

# క్యారెట్ ప్యాక్స్ వేసేయండి

**క్యారెట్‌లోని పోషకాలు ఆరోగ్యానికే కాదు.. అందాన్ని రెట్టింపు చేయడానికి సహాయపడతాయని నిపు ణులు అంటున్నారు. క్యారెట్ మన ఆహారం తీసుకున్నా, ఎక్స్‌టర్నల్‌గా అప్లై చేసినా.. అనేక సౌందర్య ప్రయోజనాలు పొందవచ్చు. క్యారెట్ ఫ్యాక్స్‌తో ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో తెలుసుకో వాలంటే ఈ స్టోరీ చదివేయండి.**



క్యారెట్ పోషకాల గని. ఇది మన డైట్‌లో తరచుగా తీసు కుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. క్యారె ట్‌లో ఎ, కె, బి6 విటమిన్లు, బయోటిన్, మినరల్స్, బీటా కెరొటిన్ గుణాలెక్కువ. క్యారెట్ తీసుకుంటే.. డయాబెటిస్ ముప్పు తగ్గుతుంది. దీనిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. క్యారెట్‌లో ఉండే యాంటీ ఆక్సిడెం ట్లు, పొటాషియం గుండె, మెదడు, మూత్రపిండాల ఆరోగ్యానికి చాలా మంచివి. రక్తపోటును అదుపులో ఉంచుతాయి. క్యారెట్‌లోని పోషకాలు ఆరోగ్యానికే కాదు.. అందాన్ని రెట్టింపు చేయడానికి సహాయపడతాయని నిపు ణులు అంటున్నారు. క్యారెట్ మన ఆహారం తీసుకున్నా, ఎక్స్‌టర్నల్‌గా అప్లై చేసినా.. అనేక సౌందర్య ప్రయో జనాలు పొందవచ్చు. క్యారెట్ ఫ్యాక్స్‌తో ఎలాంటి ప్రయోజ నాలు ఉంటాయో తెలుసుకో వాలంటే ఈ స్టోరీ చదివే యండి. మీరు ప్రకాశవంతమైన, స్పష్టమైన చర్మాన్ని పొందడానికి క్యారెట్ ప్యాక్ సహాయపడు తుంది. క్యారెట్‌లో బీటా కెరోటిన్, విటమిన్ సి, విటమిన్ కె, డైటరీ ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ మీ చర్మాన్ని కాంతివంతంగా మార్చుతాయి. ఈ ప్యాక్ తరచూ వేసుకుంటే.. చర్మ సమస్యలు తొలగుతాయి.

**ఆయిల్స్‌ను మెయింటేన్ చేస్తుంది..**

క్యారెట్ ఫేస్ మాస్క్ మెరిసే మచ్చలేని చర్మాన్ని అందిస్తుంది. ఇది డెడ్ సెల్స్‌ను తొలగించి.. చర్మానికి కాంతిని ఇస్తుంది. క్యారెట్‌లోని విటమిన్ ఎ చర్మంలోని అధిక నూనెను బయటకు పంపి.. తాజాగా, టాక్సిన్స్ లేకుండా ఉంచుతుంది. జిడ్డు చర్మం ఉన్నవారికి క్యారెట్ బెస్ట్ ఆప్షన్. క్యారెట్ చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది, ఛాయను మెరుగు పరుస్తుంది. స్కిన్ ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే బ్యాక్టీరియా నుంచి కూడా రక్షిస్తుంది.

**తేమను అందిస్తుంది..** క్యారెట్‌లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది మన చర్మం పొరల్లోకి వెళ్లి పొడిబారకుండా కాపాడుతుంది. క్యారెట్ మాస్క్.. చర్మానికి లోతుగా తేమను అందించి, మెరిసేలా చేస్తుంది.

**యూవీ కిరణాల నుంచి రక్షిస్తుంది...** క్యారెట్‌లో ఉండే బీటా కెరో టిన్, కెరోటినాయిడ్స్ కిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తాయి, సన్ టాన్ ను కూడా తొలగిస్తాయి. క్యారెట్లలోని విటమిన్లు, మినరల్స్.. కంటి కింద తేమను రక్షిస్తాయి. చర్మం రంగును మెరుగుపరుస్తాయి. క్యారె ట్ ప్యాక్.. వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా కాపాడుతుంది.

**చర్మ సమస్యలు మాయం..**

క్యారెట్‌లోని బీటా-కెరోటిన్ చర్మం ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించడంలో సహా యపడుతుంది. ఇది రోసేసియా, తామర, సోరి యాసిస్, దద్దుర్లు, మొటిమల సమస్యలు ఉన్న వారికి గొప్పగా పనిచేస్తుంది.

**వృద్ధాప్య ఛాయలు త్వరగా రావు..** దీనిలో ఉండే కెరొటినాయిడ్స్, బయోయాక్టివ్ ఫ్లెవనాయిడ్లు కణాల ఆరోగ్యానికి చాలామంచిది. విటమిన్ ఎ.... కణాలు, కొలాజెన్ ఉత్పత్తికీ సాయపడుతుంది. మన చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షించడానికి.. క్యారెట్‌లోని విటమిన్ సీ, యాంటీఆక్సిడెంట్లు సహాయపడతాయి. ఇది దెబ్బతిన్న చర్మ కణాలను రిపేర్ చేయడంలోనూ తోడ్పడుతుంది.

**క్యారెట్ పాలు ప్యాక్..** క్యారట్- 1, పచ్చిపాలు- 1 టేబుల్ స్పూన్, తేనె- 1 టేబుల్ స్పూన్, క్యారట్‌ని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసి ఉడికించుకోవాలి. అవి చల్లారక పేస్ట్‌లా చేయాలి. దీనిలో పచ్చిపాలు, తేనె వేసి.. కలిపాలి. దీన్ని ముఖానికి ప్యాక్‌లా వేసుకుని ఆరిన తర్వాత శుభ్రం చేసుకోండి. ఇలా చేయడం వల్ల ముఖ చర్మానికి తేమ అందడంతో పాటు, పాలు చర్మంలో పేరుకుపోయిన మురికిని తొలగించి మచ్చలు లేకుండా చేస్తాయి.

**క్యారెట్, నిమ్మ..** క్యారట్‌ని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసి ఉడికించుకోవాలి. అవి చల్లారక పేస్ట్‌లా చేయాలి. దానిలో ఒక టీస్పూన్ తేనె, సగం నిమ్మచెక్క రసం కలిపి పేస్ట్‌లా చేయండి. ఈ పేస్ట్‌ను మీ ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయండి. ఆరిన తర్వాత.. శుభ్రం చేసుకుని, మాయిశ్చరైజర్ అప్లై చేయండి.



**క్యారెట్, అరటిపండు..** రెండు టీ స్పూన్ల క్యారెట్ రసంలో, కొంచెం అరటి పండు గుజ్జు, గుడ్డులోని తెల్లసొన, నాలుగు చుక్కల నిమ్మరసం వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖంపై రాసుకుని 20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగితే ముఖం మీద మడతలు మాయమవుతాయి.

**గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.**

## కరివేపాకు చెక్కలు

**కావలసిన పదార్థాలు....** గోధుమపిండి: ఒక కప్పు, తరిగిన కరివేపాకు: అర కప్పు, కారం: రెండు టీస్పూన్లు, పసుపు: పావు టీస్పూన్, ధనియాల పొడి: అర టీస్పూన్, ఉప్పు: సరిపడినంత, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం...** ఒక గిన్నెలో గోధుమపిండి, ఉప్పు, కారం, ధనియాల పొడి, పసుపు, ఒక టేబుల్ స్పూన్ గోరువెచ్చని నూనె, తరిగిన కరివేపాకు వేసి బాగా కలపాలి. కొద్దికొద్దిగా నీళ్లు చల్లి కాస్త గట్టిగా ముద్ద చేసుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడి చెయ్యాలి. పిండి ముద్దను చపాతీలా ఒత్తి చాకుతో కావాల్సిన పరిమాణంలో ముక్కలు చేసి పెట్టుకోవాలి. వీటిని కాగిన నూనెలో దోరగా కాల్చుకుంటే కరకరలాడే కరివేపాకు చెక్కలు సిద్ధం.

## హెల్దీ కిచిడీ

మనదేశంలో ప్రధాన ఆహారం అన్నమే! మనం తినే అన్నంలో కార్బోహైడ్రేట్స్ పుష్కలంగా ఉంటాయన్న సంగతి అందరికి తెలిసిందే. వాటితో పాటు తగినంత ఫైబర్, ప్రొటీన్ కూడా తీసుకోవడం అవసరం. అప్పుడే మనం సంపూర్ణ ఆహారాన్ని తిన్నట్టు అవుతుంది. దీనికోసం సోల్ ఫుడ్‌గా పిలుచుకునే కిచిడీని సరైన ఆహారంగా చెప్పుకోవచ్చు. అన్నంతో తయారు చేసుకునే కిచిడీలో 40 గ్రాముల ప్రొటీన్, 30 గ్రాముల ఫైబర్ మనకు లభిస్తుంది. కిచిడీలో వేసుకునే కాయగూరలు మంచి ఫైబర్‌ను అందిస్తాయి. ఇది పెద్దపేగులో లోతైన కిణ్వ ప్రక్రియకు సాయపడుతుంది. గట్ బ్యాక్టీరియాకు మేలు చేసే పదార్థాలను కిచిడీకి జోడిస్తే మరింత మేలు పొందవచ్చు. పాలకూర, అల్లం, వెల్లుల్లి కూడా ఉపయోగిస్తే మంచిది. ఇవి పాలీఫెనాల్స్, బయోయాక్టివ్ కాంపౌండ్‌లతో నిండి గట్ బ్యాక్టీరియా ఆరోగ్యానికి సాయపడతాయి. కిచిడీలో నెయ్యి వేయడం వల్ల కొవ్వులో కరిగే విటమిన్లను గ్రహించడానికి వీలవుతుంది. మొత్తంగా రుచికరమైన కిచిడీ ఆరోగ్యకరమైనది కూడా!

## రోజూ నెయ్యి తింటే బరువు పెరుగుతారా.. ఎంతవరకు నిజం..?

నెయ్యి అనేక పోషక విలువలు కలిగిన పదార్థం. కానీ, నెయ్యిలో కొవ్వు ఉంటుందని, దీన్ని ఆహారంగా తీసుకోవడంవల్ల బరువు పెరుగుతారని చెబుతుంటారు. దాంతో చాలామంది ఊబకాయం వస్తుందనే భయంతో నెయ్యి మానేస్తున్నారు. నిజంగానే నెయ్యి తినడంవల్ల బరువు పెరుగుతారా..? అందుకు శాస్త్రీయ ఆధారాలు ఉన్నాయా..? అంటే లేవని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అదంతా వట్టి అపోహేనని కొట్టిపారేస్తున్నారు. అయితే, అతిగా కాకుండా రోజూ మితంగా నెయ్యి తీసుకోవడంవల్ల బరువు తగ్గవచ్చంటున్నారు. రోజుకు 1 నుంచి 2 టీ స్పూన్లకు మించకుండా నెయ్యి తీసుకుంటే బరువు తగ్గే అవకాశం ఉందని సూచిస్తున్నారు.

**శక్తిని ఉత్పత్తి చేసే పవర్ హౌస్..** రోజువారీ ఆహారంలో నెయ్యిని చేర్చుకోవడం ద్వారా రోజంతా చురుకుగా, శక్తి వంతంగా ఉండవచ్చు. నెయ్యి శక్తిని ఉత్పత్తిచేసే ఒక పవర్ హౌస్ లాంటిది. అందుకే మహిళలకు గర్భధారణ సమయంలో నెయ్యి తినాల్సిందిగా సూచిస్తారు.

**చర్మానికి నిగారింపు..**

నెయ్యిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి చర్మం లోని మాయిశ్చరైజర్‌ను లాక్ చేయడం ద్వారా ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ముఖంలో నిగారింపు, ఆరోగ్యకరమైన చర్మం పొందాలంటే ఆహారంలో రోజూ నెయ్యిని కలుపుకోవాల్సిందే.

**పీరియడ్స్ సమస్యకు చెక్...** శరీరంలోని హార్మోన్లను బ్యాలెన్స్ చేయడంలో నెయ్యి సహాయపడుతుంది. పీరియడ్స్ రెగ్యులర్‌గా రాక బాధపడే మహిళలు ఆహారంలో నెయ్యిని చేర్చుకోవడం ద్వారా సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

**ఎముకలకు బలం...** నెయ్యిలో విటమిన్ పుష్కలంగా ఉంటుంది. అది కాల్షియం శోషణలో సహాయపడుతుంది. తద్వారా దంత క్షయాన్ని నివారించడానికి, అథెరోస్క్లెరోసిస్ రాకుండా ఎముకలను బలంగా ఉంచడానికి తోడ్పడుతుంది.

# మార్కెట్

## ఆధార్ అప్‌డేట్ చేసుకునే వాళ్లకు పెరిగిన సర్వీస్ ఛార్జెస్

నేటి సమాజంలో ఆధార్ కార్డు వినియోగం ఎంత కీలకంగా మారిందో ప్రతి ఒక్కరికీ తెలుసు. సిమ్ కార్డు కొనుగోలు మొదలు బ్యాంకు ఖాతాలు తెరవడం, వాహనాలు, ఇండ్లు, భూముల క్రయ విక్రయాలు.. ప్రభుత్వ పథకాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్ వంటి వాటికి అధార్ తప్పనిసరి అయ్యింది. అయితే.. వయసు పెరుగుతున్న కొద్దీ వ్యక్తుల ముఖాల్లో తేడాలు వస్తుండడం సర్వసాధారణం. దీంతోపాటు ఇంటి చిరునామాలు మారుతుండడంతో అటు అధికారులు, ఇటు ఆధార్ కార్డుదారులు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో మనం ఎప్పటికప్పుడు ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆధార్‌లో మార్పులు, చేర్పులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఎప్పటికప్పుడు అవకాశం కల్పిస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆధార్ అప్ డేట్ సర్వీసు ఛార్జీలను ఉడాయ్ తాజాగా సవరించింది. పెరిగిన ఛార్జీలు అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వచ్చాయి. ఇవి సెప్టెంబర్ 30, 2028 వరకు చెల్లుబాటు అవుతాయి. సర్వీసును బట్టి ఛార్జెస్‌లో మార్పులు ఉంటాయి. ఉడాయ్ సవరించిన ఆ సర్వీసు ఛార్జీలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

డెమోగ్రాఫిక్ అప్‌డేట్స్.. పేరు, చిరునామా, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ లేదా ఇమెయిల్ వివరాల అప్‌డేట్‌కు రూ. 75 ఖర్చవుతుంది. గతంలో ఇది రూ. 50గా ఉండేది.

బయోమెట్రిక్ అప్‌డేట్.. ఫింగర్ ప్రింట్, ఐరిస్, ఫోటో వంటివి అప్ డేట్ చేసుకోవాలంటే ఇకపై రూ.125 చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకూ ఇది రూ.100గా ఉండేది. ఇది 2028 అక్టోబర్ 1 తర్వాత రూ.150కి పెరగనుంది.

మై ఆధార్ పోర్టల్ ద్వారా డాక్యుమెంట్ అప్‌డేట్ జూన్ 14, 2026 వరకు ఉచితంగా చేసుకోవచ్చు. అదే నమోదు కేంద్రాల్లో అయితే రూ.75 ఖర్చవుతుంది. గతంలో ఇది రూ.50 గా ఉండేది. అలాగే ఆధార్ ప్రింటవుట్ పొందడానికి రూ. 40 ఖర్చవుతుంది.

5 నుంచి 7 ఏళ్ల పిల్లలకు బయోమెట్రిక్ అప్‌డేట్‌ను ఉచితంగా చేసుకోవచ్చు. ఆ పైన 15 నుంచి 17 ఏళ్ల పిల్లలకు ఒకసారి ఫ్రీ. 7 నుంచి15 సంవత్సరాల వయస్సు పిల్లలకు సాధారణంగా రూ. 125 వసూలు చేస్తారు. కానీ, ఈ ఛార్జీని సెప్టెంబర్ 30, 2026 వరకు మాఫీ చేశారు.

హోమ్ సర్వీస్.. ఆధార్ సెంటర్లకు వెళ్లలేని వారు ఇంటి వద్దే ఆ సేవలు పొందొచ్చు. అయితే, హోమ్ సర్వీస్‌కు రూ. 700 చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఛార్జీ కేవలం ఇంటికొచ్చి సర్వీస్ అందిస్తున్నందుకు మాత్రమే. డెమోగ్రాఫిక్, బయోమెట్రిక్ అప్‌డేట్స్‌కు సెపరేట్‌గా ఛార్జెస్ ఉంటాయి.

# చరిత్ర సృష్టించిన ఎలాన్ మస్క్

### 500 బిలియన్ డాలర్ల సంపద కలిగిన తొలి వ్యక్తిగా ఘనత..!

టెస్లా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎలాన్ మస్క్ చరిత్ర సృష్టించారు. ప్రపంచంలో 500 బిలియన్ డాలర్ల నికర విలువ కలిగిన మొదటి వ్యక్తిగా నిలిచారు. టెస్లా షేర్లలో పెరుగుదల, ఇతర టెక్ కంపెనీల విలువల పెరుగుతున్న వేగంగా కారణంగా ఆయన ఈ ఘనతను సాధించాడు. ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా ప్రకారం.. బుధవారం సాయంత్రం 4.15 నాటికి మస్క్ సంపద 500.1 బిలియన్లకు చేరింది. మస్క్ సంపదలో ఎక్కువ భాగం టెస్లాదే. సెప్టెంబర్ 15 నాటికి టెస్లా షేర్లలో 12.4 శాతానికి పైగా వాటా మస్క్‌కి ఉన్నది. ఈ సంవత్సరం ఇప్పటివరకు టెస్లా షేర్లు 14 శాతానికిపైగా పెరిగాయి. బుధవారం మరో 3.3 శాతం పెరగడంతో ఒకేరోజు మస్క్ సంపదకు 6 బిలియన్లకుపైగా వృద్ధి చెందింది. వాస్తవానికి ఈ ఏడాది ప్రారంభంలో టెస్లా షేర్లు దారుణంగా పడిపోయాయి. కానీ, ప్రస్తుతం పుంజుకుంటున్నాయి. మస్క్ వ్యాపారంపై మళ్లీ దృష్టి పెట్టడం ప్రారంభించడంతో పెట్టుబడిదారుల విశ్వాసం మరింత పెరిగింది. టెస్లా డైరెక్టర్ల బోర్డు చైర్మన్ రాబిన్ డెన్‌హోమ్ గత నెలలో మస్క్ ఇప్పుడు కంపెనీ వ్యవహారాల్లో చురుగ్గా ఉన్నట్లు తెలిపారు. కొన్ని నెలలు వైట్ హౌస్ సంబంధిత పనుల్లో బిజీగా గడిపిన విషయం తెలిసిందే. మస్క్ దాదాపు బిలియన్ డాలర్ల విలువైన టెస్లా షేర్లను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించాడు. ఇది టెస్లా భవిష్యత్తుపై బలమైన విశ్వాసాన్ని చూపించింది. కంపెనీ సాంప్రదాయ కార్ల తయారీదారుని దాటి ముందుకు సాగడానికి ఏఐ, రోబోటిక్స్ ప్రపంచంలో ప్రధాన శక్తిగా మారడానికి కృషి చేస్తోంది. ఫోర్బ్స్ లెక్కల ప్రకారం రెండో బిలియనీర్‌గా ఒరాకిల్ కోఫౌండర్ లార్రీ ఎలిసన్ నిలిచారు. ఆయన నికర విలువ 351.5 బిలియన్ డాలర్లు.

## రష్యా నిషేధంతో పెరిగిన భారత ఇంధన ఎగుమతులు..!

రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేయడానికి భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమతులను వేగవంతం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, తుర్కియే, యూఏఈ, పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఆయా దేశాలు రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఇన్నాళ్లూ ఆధారపడ్డాయని ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువ దృష్టి సారించింది. శీతాకాలం సమీపిస్తుండటంతో.. రష్యాలో చమురు అవసరాలు భారీగా పెరగనున్నాయి. దీంతో సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను తగ్గించిందని క్లెప్లర్ నివేదికలో వెల్లడించింది. రిఫైనరీలు దెబ్బతినడం, పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై నిషేధం వంటివి ప్రభావం చూపాయని ఆ సంస్థ నిపుణులు వెల్లడించారు. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఇవి కేవలం 40వేల బ్యారెళ్లు మాత్రమే ఉన్నాయి. ఇక మన దేశం నుంచి తుర్కియేకు కూడా ఎగుమతులు అంతకు ముందు నెలతో పోలిస్తే 20 బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు చేరాయి. గతేడాది అసలు మన దేశం నుంచి తుర్కియేకు చమురు ఎగుమతి చేయలేదు. పై రెండు దేశాలకు అధికంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి ఎగుమతులు అవుతున్నాయి. ఇక యూఏఈకి భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతి పెరిగింది. ఆగస్టులో 1.4లక్షల బ్యారెళ్లు కొనుగోలు చేయగా.. సెప్టెంబర్‌లో 2.01 లక్షల బ్యారెళ్లకు చేరడం గమనార్హం. మొత్తంగా భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు గత నెల ఏకంగా 14శాతం పెరిగి రోజుకు 1.59 మిలియన్ పీపాలుగా నమోదయ్యాయి.

## ఆఖర్లో కొనుగోళ్లు.. లాభాల్లో ముగిసిన సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీలు.. ఆఖరి గంటలో కొనుగోళ్ల మద్దతుతో వరుసగా రెండో ట్రేడింగ్ సెషన్‌లోనూ రాణించా యి. అంతర్జాతీయ మార్కెట్‌ల సానుకూల ధోరణి, తాజా ఎంపీసీ భేటీలో వడ్డీ రేట్లు స్థిరంగా ఉంచినప్పటికీ.. మున్ముందు తగ్గిస్తామని ఆర్‌బీఐ సంకేతాలు ఇవ్వడం కలిసొచ్చింది. దీంతో నిఫ్టీ మరోసారి 24,900 స్థాయికి చేరువైంది. సెన్సెక్స్ ఉదయం 80,684.14 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,983.31) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,649.57-81,251.99 మధ్య కదలాడిన సూచీ.. చివరికి 223.86 పాయింట్ల లాభంతో 81,207.17 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 57.95 పాయింట్ల లాభంతో 24,894.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.79గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎల్‌అండ్‌టీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ, అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.49 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు 3,863.37 వద్ద ట్రేడవుతోంది.

## బయటి షాక్‌లను తట్టుకోవడంలో భారత్ సామర్థ్యం బలమైనది

### ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

ప్రపంచ ఆర్థికవ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఇలాంటి తరుణంలో బయటి నుంచి ఆక స్మికంగా తగిలే షాక్‌లను తట్టుకోవడంతో భారత్ సామర్థ్యం బలంగా ఉందని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన కౌటిల్య ఎకనామిక్ కాన్క్లేవ్-2025లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలాసీతారామన్ మాట్లాడుతూ.. ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు. భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయని, ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తున్నాయని ఆమె ఆందోళన వ్యక్తంచేశారు. ఇవి భారత్‌కు కూడా దెబ్బేనని, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం భారత్‌కు ఉందని అన్నారు. దేశ ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోందని నిర్మలాసీతారామన్ చెప్పారు. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరగ రాస్తున్నాయని అన్నారు. గతంలో బలంగా ఉన్న సంబంధాలు ఇప్పుడు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయని చెప్పారు. అయితే భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందని చెప్పారు.

## టీసీఎస్‌లో లేఆఫ్‌లు.. వారికి 2 ఏళ్ల జీతం!

ప్రఖ్యాత ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లేఆఫ్‌ల ప్రక్రియను ప్రారంభిం చింది. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలను తీర్చలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. అయితే, దీర్ఘకాలం కంపెనీతో అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం దాదాపు రెండేళ్ల వేతనం పరిహారంగా చెల్లించనుంది. ఈ ఏడాది జులైలో ప్రకటించిన 12 వేల మందికి లేఆఫ్‌ల ప్రకటనలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టింది. క్లయింట్ అవసరాలు తీర్చలేని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలను లేని ఉద్యోగులను టీసీఎస్ తొలగిస్తోంది. ఇందులో భాగంగా మూడు నెలల నోటీసు పీరియడ్ ఇస్తోంది. అంటే ఆ మూడు నెలలకు కంపెనీ వేతనంగా చెల్లిస్తుంది. దీనికి అదనంగా ఆరు నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ కింద చెల్లించనుంది. అయితే, ఎవరైతే 8 నెలలకు మించి బెంచ్ పై ఉంటారో వారికి 'సింప్లర్ ప్యాకేజీ' మాత్రమే చెల్లిస్తారు. అంటే నోటీసు పీరియడ్ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు.

## ప్రభాకర్ గుప్తా నివాసంలో అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ లో దేవీ నవ రాత్రుల సందర్భంగా చింతల్ డివిజన్ న్యూ లాల్ బహదూర్ నగర్ అధ్యక్షులు ప్రభాకర్ గుప్తా నివాసంలో అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి. ఈ కార్యక్రమంలో ప్రసాద్ గుప్తా, రఘు పంతులు ,జగదీష్ గుప్తా, ఉప్పలయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ పరిధిలో రాపిడో డ్రైవర్ అదృశ్యం

### పీఎస్‌లో ఫిర్యాదు చేసిన భార్య

**జవహర్ నగర్, అక్టోబర్3 (నినాదం) :** వ్యక్తి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అరుంధతి నగర్ లో సయ్యద్ హలీ హుస్సేన్ రిజ్వి (48) భార్య జరినా ఫాతిమా, పిల్లలతో అరుంధతి నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. సయ్యద్ రాపిడో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఈనెల 1వ తేదీన సయ్యద్ ఉదయం ఎనిమిదిన్నర గంటలకు జెరీనాను బిట్స్ పిలాని దగ్గర డ్రాప్ చేసి ఇంటికి తిరిగి వచ్చాడు. తర్వాత తన పిల్లలతో కొద్దిసేపు ఆడుకొని ఇప్పుడే వస్తానని చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ మేరకు ఫాతిమా సాయంత్రం ఇంటికి రాగా తన పిల్లలతో భర్త గురించి వాకబు చేయగా బయటకు వెళ్లి తిరిగి రాకపోయేసరికి, చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సయ్యద్ అలీ ఆచూకీ లభించలేదు. ఈ మేరకు ఫాతిమా జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళల సంతోషమే నిజమైన పండుగ

### మహిళలకు చీరలు పంపిణీ చేసిన సామజిక కార్యకర్త అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి

**చేవెళ్ల,అక్టోబర్3( నినాదం):** దసరా పర్వదినం సందర్భంగా చేవెళ్లలో ప్రజలు ఘనంగా జరుపు కున్నారు. చేవెళ్లకు చెందిన సామాజిక కార్యకర్త అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి శుక్రవారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ... మహిళలకు సంతోషం కలిగించడం ద్వారానే పండగ ఆత్మస్థాంకత సాధిస్తుం దని, వారిని గౌరవించడమే సమాజాభివృద్ధికి బాట వేస్తుందని అన్నారు. సమాజంలో సేవా కార్యకమాలు చేపట్టడంలో ఉన్న ఆత్మ సంతృప్తికి మరెందులో లేదని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అత్తెల్లి భాగ్యమ్మ, భవాని, శ్రీమాన్ రెడ్డి, శ్రీనికేత్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, మౌనిక, వీహ లు పాల్గొన్నారు.

## ఘనంగా షిరిడి సాయిబాబా సమాధి ఉత్సవాలు

**అల్వాల్, అక్టోబర్ 3 (నినాదం) :** భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారం శ్రీ షిరిడి సాయిబాబా అని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు మల్కాజ్గిరి సాయి నగర్ లోని సాయిబాబా ఆలయంలో శ్రీ షిరిడి సాయిబాబా సమాధి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ హాజరై బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, పార్టీ నేతలు కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## తొలి గురువుకు ఘన సన్మానం

**వికారాబాద్, అక్టోబర్ 3(నినాదం):** జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం అక్నాపూర్ స్థానిక పాఠశాలలో 1972-1984 మధ్యకాలంలో విద్యాబోధన చేసిన విశ్రాంత ఉపాధ్యాయుడు తొలి గురువు యం. పండరినాథ్ ను శుక్రవారం పూర్వ విద్యార్థులు వారి సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. పుష్కర కాలం పాటు గ్రామానికి సేవలందించి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది వారి జీవితాలలో వెలుగులను నింపిన మహానుభావుడని కొనియాడారు. గురువు పెట్టిన అక్షర భిక్షతోనే ఈరోజు గ్రామంలో చాలామంది ప్రభుత్వ ఉద్యోగులుగా వ్యాపారవేత్తలుగా,సంఘ సేవలో సమాజ సేవలో గుర్తింపు పొంది వివిధ రంగాలలో ఎదిగేటందుకు బాటలు వేశారని అన్నారు. అభిమానంతో కొందరు శిష్యులు గజమాల వేయగా మిగిలిన శిష్యులు నూతన వస్త్రములతో బంగారు ఉంగరంతో శాలువా పూలదండలతో సన్మానించి గురువుకు పాదాలకు ప్రణమిల్లి వారి ఆశీస్సులు తీసుకొని తమ అనుభవాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు గోవిందోళ్ల నర్సింలు గౌడ్, బేగరి దేవదాస్, భానూరి నర్సిములు, గోవిందోళ్ల రమేశ్, జంగం పరమేశ, తలారి ఆశీర్వాదం, బేగరి బుచ్చయ్య ఈదులపల్లి శ్రీనివాస్ గౌడ్ , కౌకుంట్ల బందయ్యగౌడ్, పసుల లక్ష్మణ్, తలారి శివరాం, బేగరి బందయ్య, లతో పాటు గ్రామ పెద్దలు యువజన సంఘాలనాయకులు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు మహిళలు, అంబేద్కర్ యువజన సంఘం, ఛత్రపతి శివాజీ యువజన సంఘం,కొమురం భీమ్ యువజనసంఘం, శివ సేన యువజన సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొని కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా రావణ దహనం

### పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** భారతీయులు జరుపుకునే అత్యంత ముఖ్యమైన పండుగ లలో ఒకటి దసరా అని, పది రోజుల పాటు దుర్గాదేవికి పూజలు చేసి చివరి రోజు రావణ దహన వేడుక నిర్వహిస్తారని, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఇలా రావణ దహనం నిర్వహిస్తారని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం కూకట్పల్లి డివిజన్ పరిధిలోని ఆస్ బెస్టాస్ కాలనీలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని రావణ దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొ రేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చెడుపై మంచి గెలిచే విజయానికి ప్రతీకగా రావణసుర దహణం జరుపుతారని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దసరా పండుగ మానవాళికి ఓ సందేశం అని అన్నారు. మీరు చేసే ప్రతి కార్యం ఆ దుర్గామాత ఆశీస్సులతో విజయం చేకూ రాలని, సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆనందంగా దసరా పండుగను ఘనంగా జరుపుకోవాలని అదేవిదంగా పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకో వాలని సూచించారు. అనంతరం జమ్మి పూజ చేసిన తర్వాత, బంగారం (జమ్మి )ని పంచి దసరా శుభాకంక్షాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పురప్రముఖులు, సీనియర్ నాయకులు, ఆయా కాలనీల సంఘాల ప్రతినిధులు, యువకులు, మహిళలు, ప్రజలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా దసరా సంబురాలు

### కొడంగల్ సంబురాల్లో పాల్గొన్న సిఎం రేవంత్ రెడ్డి

**వికారాబాద్, అక్టోబర్ 3(నినాదం) :** జిల్లా ప్రజలు గురువారం దసరా సంబురాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. దుర్గామాతకు, ఆయా ఆలయాల్లో పూజలు చేసి భక్తిని చారుకున్నారు. రాష్ట్ర శాసన శభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, వికారాబాద్ లో, ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగలో శుక్రవారం చేరుకుని దసరా సంబురాలు జరుపుకున్నారు, ఎమ్మెల్యేలను, స్థానిక నాయకులను కలసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి లో దసరా సంబురాల్లో భాగంగా నిర్వహించిన అంతపద్మనాభ ప్రత్యేక పూజలలో రావణుడి దహనంలో స్పీకర్ పాల్గొన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ తాండూర్ పట్టణంలోని బోనమ్మ ఆలయంలో అమ్మవారి దర్శనం చేసుకుని దసరా ఉత్సవాల్లో భాగంగా జమ్మి చెట్టుకు పూజలు చేసి వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, వికారాబాద్ లో మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య స్వగ్రామంలో దసరా వేడుకల్లో పాల్గొన్నారు, పరిగి ఎమ్మెల్యే రామోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, కొడంగల్ లో ప్రముఖులు దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆయా మండలాల, గ్రామాల ప్రముఖులు, నాయకులు, ప్రజలు ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఎక్కడ కూడ ఏలాంటి అవ్వాంచనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. ఎస్పీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శాంతి భద్రతలను సమీక్షించారు. గాంధీ జయంతి సందర్భంగా మాసం, మద్యం దుకాణాలు మూసి ఉండటం కొంత ఇబ్బందిగా మారినప్పటికి దసరా పండగపై పాక్షిక ప్రభావాన్ని చూపినప్పటికి పండగను ఘనంగా జరుపుకున్నారు.

## సీఎం రాక కోసం ట్రాఫిక్‌ను నిలిపి వేసిన పోలీసులు ప్రజల నిరసన

**వికారాబాద్, అక్టోబర్ 3(నినాదం):** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండరెడ్డిపల్లిలో దసరా ఉత్సవాల్లో పాల్గొని శుక్రవారం పరిగి మీదుగా ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ చేరుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో పరిగి లోని కొడంగల్ కూడలి వద్దభద్రత కోసం వాహనాల రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. దీంతో వాహనాలు భారీ ఎత్తున రోడ్డుపై నిలిచి పోయాయి. సి ఎం రాక కొంత ఆలస్యం కావ డం తో సహనం కోల్పోయిన వాహన చోధకులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. పోలీసులు నచ్చచెబుతున్న వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. కొద్ది సేపటికి సమస్య సద్దుమనగడంతో రాకపోకలు ప్రారంభించారు.

# విజయం, ఐశ్వర్యం, శుభ ఫలాలను ప్రాప్తింపజేసేది షమీపూజ

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 3 (నినాదం) :** కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ లోని కామాక్షి సమేత ఏకాంబ్రంనాథ ప్రసన్నాంజనేయ దేవాలయం వద్ద నిర్వహించిన దసరా శమీ పూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరిష్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై షమీ పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. నవదుర్గలైన అమ్మవారి చల్లని కరుణా కటాక్షలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధించాలన్నారు. అంతకముందు స్థానిక కామాక్షి సమేత ఏకాంబ్రాంనాథ ప్రసన్నాంజనేయ దేవాలయంలో ఎమ్మెల్యే గారు, కార్పొరేటర్ కామాక్షీ అమ్మవారికి, ఏకాంబ్రనాథుడికి విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాణిక్య నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జయేందర్ రెడ్డి, మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఖలీల్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, నాగరాజు, ఆలయ కమిటీ సురేష్, సలహాదారులు రామేశ్వర్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, నారాయణ రెడ్డి, బీమప్ప, దామోదర్ రెడ్డి, కాలనీ సీనియర్లు కెబిఆర్ ప్రసాద్, డి.పోచయ్య, గోపాల్ రెడ్డి, రాంరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మధు, పప్పిరెడ్డి సురేందర్ రెడ్డి, బొంబాయి శ్రీను, రమేష్, రాజు, నల్ల వేణు, నల్ల ప్రసాద్, చిన్న (రాజు), మాణిక్యనగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలలో ఆయుధ పూజ

**అల్వాల్, అక్టోబర్ 3 (నినాదం) :** దసరా మహోత్సవంలో ఆయుధ పూజ ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయి.అల్వాల్ పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓ ప్రశాంత్ ఆధ్వర్యంలో దసరా సందర్భంగా ఆయుధ పూజ మరియు వాహన పూజలు నిర్వహించారు. గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## కేంద్రమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి బేగంపేట్ ఎయిర్ పోర్ట్ లో డిఫెన్స్ మినిస్టర్ రాజ్ నాథ్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి విజయదశమి శుభాకాంక్షల వెల్లువ

**మహేశ్వరం, అక్టోబర్ 3 (నినాదం) :** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం విజయదశమి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలతో సందడిగా మారింది. ఉదయం నుంచే అభిమానులు, కార్యకర్తలు, రంగారెడ్డి జిల్లా, నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజలు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రా రెడ్డి గారినిలి కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. "అమ్మవారి ఆశీస్సు లతో నా రంగారెడ్డి జిల్లా, నన్ను ఆశీర్వదించిన మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ విజయదశమి సాక్షిగా అమ్మవారిని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సోషల్ మీడియా మిత్రులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే గారికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## విజయదశమి నాడు శమీపూజ ప్రత్యేక ఘట్టం

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** విజయదశమి నాడు శమీ పూజ ప్రత్యేక ఘట్టమని, పండుగ నాడు జమ్మి చెట్టును పూజించి, శమీ పత్రాలను బంగారంగా భావించి, పెద్దలకు ఇచ్చి ఆశీస్సులు అందుకుంటారని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం విజయదశమిని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్ రామాలయంలో దసరా ఉత్సవాల కన్నేపల్లి రామచంద్ర మూర్తి గురువు ఆశీస్సులతో, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన జమ్మికొమ్మకు ప్రత్యేక పూజలు చేసి, ఒకరికొకరు జమ్మిని పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రామాలయం ఆవరణలో భారీ ఎత్తున ఏర్పాటుచేసిన రావణాసురుడి దహన కార్యక్రమం అంబరాన్ని అంటింది. ఈ రావణ దహనం కార్యక్రమాన్ని కార్పొరేటర్ సంప్రదాయబద్ధంగా నిర్వహించి రావణాసురుడిని దహనం చేశారు. అనంతరం ఎంఐజీలోని ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి యువతలో జోష్ నింపారు. అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ కష్టాల కడలి నుంచి విజయానికి నాంది పలికే పండగే విజయదశమి అని అన్నారు. మనం పూజించే ప్రతి దేవుడు విజయం సాధించిన రోజు విజయదశమని అన్నారు. మనందరి జీవితాల్లో విజయాలు రావాలని, ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురప్రముఖులు, సీనియర్ నాయకులు, రామాలయం ఆలయ కమిటీ సభ్యులు, ఆయా కాలనీ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, భక్తులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## స్వేచ్ఛ కోసం శాంతి మార్గంలో పోరాడి గెలిచిన మహాత్ముడు గాంధీజీ

### ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీ నగర్ లో సంక్షేమ సంఘం అధ్యక్షులు జల్దా రాఘవులు ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై గాంధీ మహాత్ముడి పూలతో ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశాన్ని పరాయి పాలన సంకెళ్లను తెంచి స్వాతంత్ర్యం అనే స్వేచ్ఛ కోసం శాంతియుత మార్గంలో పోరాడి గెలిచిన మహాత్ముడు గాంధీజీ అని అన్నారు. స్వతంత్ర్ భారత కంటే స్వచ్ భారత నాకు ముఖ్యమైనదని గాంధీ మాటలను స్ఫూర్తిగా తీసుకొని కుత్బుల్లాపూర్ లో పూర్తి స్థాయి మౌళిక వసతుల కల్పనే ధ్యేయంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో గాంధీ నగర్ వాసులు ఖాజమియా, ఎల్లయ్య, శ్రీనివాస్ గౌడ్, జలీల్ ఖాన్, లక్ష్మీ నాథ్, నవీన్, శ్రీనివాస్, బిర్జూ సింగ్, వాజిద్, కమలాభాయ్, పద్మ, నాయకులు రహీం ఖాన్, కార్తీక్ గౌడ్, నీలగిరి, యాదిరెడ్డి, రమ్మీ గౌడ్, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేద్దాం

**సిద్ధిపేట( నినాదం) :**
స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేద్దాము అని ఉమ్మడి జిల్లా మెదక్ ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ అన్నారు. సిద్ధిపేటలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ క్యాంపు ఆఫీస్ లో సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ లతో కలిసి ఉమ్మడి జిల్లా మెదక్ ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ మాట్లాడుతూ ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సీట్లు గెలుపొందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేయాలి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాను ప్రజలకు వివరించాలి అని అన్నారు. పది సంవత్సరాలు కెసిఆర్ కు అధికారం ఇస్తే తెలంగాణ రాష్ట్రం సంపదను దోచుకు తిన్నారూ అని అన్నారు. కెసిఆర్ చేసిన అప్పులు తీరుస్తు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్నారు అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయ ఉనికి కాపాడుకునేందుకే బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కావాలని ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు అని అన్నారు. ఎన్నికలు ఉన్నాయి కాబట్టి ప్రజల ముందుకు వచ్చి బి ఆర్ఎస్ నాయకులు మళ్లి మోసం చేయాలని చూస్తున్నారు అని బి ఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు అని అన్నారు. కలిసికట్టుగా శ్రమించి కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తీసుకొద్దాం అని సిద్దిపేట జిల్లా ప్రజలకు, పార్టీ శ్రేణులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి మార్క సతీష్ గౌడ్ కౌన్సిలర్ సాకిఆనంద్ పయ్యావుల ఎల్లం రియాజుద్దీన్ కలిముద్దీన్ దేవులపల్లి యాదగిరి మండల అధ్యక్షులు తప్పెట శంకర్ బర్మా రామచంద్రం కోమిలి బిక్షపతి రాములు మీసంమహేందర్. నాయకులు పాల్గొన్నారు

## తాజా మాజీ ఎమ్మెల్యేలను కలిసిన నాయకులు

**వికారాబాద్, అక్టోబర్ 3(నినాదం):** దసరా సందర్భంగా తమ అభిమాన నాయకులు ఎమ్మెల్యే లను, మాజీ ఎమ్మెల్యే లను శుక్రవారం కలసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కు మార్ ను వికారాబాద్ లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కొడంగల్ లో ,చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్యను ఆయన స్వగ్రామం చించల్ పేట లో , ఎమ్మెల్యే రామోహన్ రెడ్డిని పరిగిలో,తాండూర్ లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని,తాండూర్ లో, మాజీ ఎమ్మెల్యే లు నరేందర్ రెడ్డి ని, రోహిత్ రెడ్డిని, మహేశ్వర్ రెడ్డిని, మెతుకు ఆనంద్ ను, కే ఎస్ రత్నం లను ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో వారి ఇళ్ళ వద్ద కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆయా నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఘనంగా దసరా మహోత్సవం

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3 నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో ఘనంగా దసరా ఉత్సవాలు నిర్వహించారు. దసరా పండుగ సందర్భంగా పురాతనమైన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో దసరా వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ శ్రీ కొలన్ నరసింహారెడ్డి, మేకల వెంకటేష్ అమ్మవారిని దర్శించుకుని జమ్మి చెట్టు పూజా కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో కుమార్ యాదవ్,పంగా శ్రీనివాసరావు,కుమార్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి మరియు సురేష్ యాదవ్ మరియు నిజాంపేట్ గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు వేలాదిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# రావుల "కోరుట్ల"కు ఏవీ రావు!

## ముత్యంపేటకు ముహూర్తం లేదు..!.. కళాశాలకు మరుగుదొడ్లు రావు..!

***జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 3 (నినాదం): ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరించకపోతే ఫ్యాక్టరీ గేటుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంట అని ప్రచారం చేసిన కోరుట్ల మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు నిక్షేపంలా ప్రజల మధ్యనే తిరుగుతున్నారు.ఇప్పుడు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు. ఈ స్థానిక ఎన్నికల్లో జిల్లా అన్ని నియోజకవర్గాల్లోని ఎంపీటీసీ జెడ్పిటిసి సర్పంచ్లు గెలుస్తామని చెబుతున్నారు. ఇదే నిజాం షుగర్ ఫ్యాక్టరీ ని వంద రోజుల్లో తెరిపిస్తామని చెప్పిన మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత ఈ ప్రాంత రైతులకు హామీ ఇచ్చి నెరవేర్చలేకపోయారు.***

కోరుట్ల నియోజకవర్గంలో కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పోటీగా దీటైన ప్రత్యర్థి లేకపోవడం మూలంగా ప్రజలు నమ్ముతూ ఓట్లువేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఇంటికి కూత వేటు దూరంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 600 మంది విద్యార్థిని విద్యార్థులు చదువుతారు. ఈ నియోజకవర్గ నలుమూలల నుంచి నిరుపేద మధ్యతరగతి కి చెందిన విద్యార్థులు మధ్యాహ్నం టిఫిన్ తీసుకుని కాలేజీకి వస్తారు. 600 మంది విద్యార్థులకు కాలేజీలో మరుగుదొడ్లు లేవు. అవసరం ఉన్నప్పుడు లెక్చరర్లు విద్యార్థినిలు కలిసి కాలేజీ పక్కనే ఉన్న బస్టాండ్ కు వెళ్లి రావాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ తంతు గత ఏడు సంవత్సరాలుగా కొనసాగుతుంది. ఇంటర్మీడియట్ విద్యార్థులంటే 16 నుంచి 22 మధ్యలో వయసులో ఉంటారు. కాలేజీకి వెళ్లిన విద్యార్థులు బస్టాండ్ లో దర్శనమిస్తే చూసే గ్రామస్తులు తల్లిదండ్రులు ఏలా ఫీల్ అవుతారు అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి దిక్కుమాలిన ప్రజాప్రతినిధులు ఉన్నంతకాలం ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు మెరుగుపడవనేవ తల్లిదండ్రులు లెక్చరర్లు చెబుతున్న మాట. జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మాణం ఏడున్నర సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉంది. బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. ప్రస్తుతం ఈ నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కుమారుడు కల్వకుంట సంజయ్ ని ఈ నియోజకవర్గ ప్రజలు తిరిగి ఎమ్మెల్యే గా గెలిపించారు. 600 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు మరుగుదొడ్డి సౌకర్యం కల్పించలేని దుస్థితిలో ఈ తండ్రి కొడుకులున్నారనే విమర్శలు న్నాయి. బిఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో కోరుట్ల నియోజకవర్గంలో జువ్వాడి బ్రదర్స్ గత రెండు సంవత్సరాలుగా హల్చల్ చేస్తున్నారు. అధికారం లేని ఎమ్మెల్యేలుగా కొన సాగుతున్నారు మెట్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబంధించి న లెక్చరర్లు విద్యార్థుల తల్లిదండ్రులు మీడియా ప్రతినిధులు విద్యార్థుల సౌకర్యం కోసం మరుగుదొడ్లు నిర్మించాలని కోరినప్పుడు జువ్వాడి బ్రదర్స్ దాటవేయడం నిజంగా సిగ్గుచేటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయడం కోసం ఏటి సి లాంటి అనేక వినూత్న కార్యక్రమాలు చేస్తున్నారు. కోరుట్ల నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నాయకులు అధికారం లేకపోయినా తాము ఎమ్మెల్యేలమంటూ ప్రచారం చేసుకుని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామంటూ స్థానిక ఎన్నికలు టార్గెట్ చేసుకొని తిరుగుతున్నారు. క్రమంలో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ సమావేశానికి వచ్చిన జువ్వాడి బ్రదర్స్ ను మీడియా ప్రతినిధులు కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరుగుదొడ్లు నిర్మించాలని కోరినప్పుడు దాటవేయడం బాధాకరం. ఈ నియోజకవర్గ ప్రజలపై జువ్వాడి బ్రదర్స్ ఉన్న చిత్తశుద్ధి ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.

నియోజకవర్గ ప్రజలు ఇలాంటి కమిట్మెంట్ లేని నాయకులకు అవకాశం ఇస్తే ఇలాంటి దుర్భరమైన ఫలితాలు వస్తాయనేది గమనించాల్సిన అవసరం ఉందనే చర్చ నడుస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మరుగుదొడ్లు ఏర్పాటు చేసి వారిని ఇబ్బందులను దూరం చేయాలని ఈ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

# అంబరాన్నంటిన దసరా సంబరాలు

**వేములవాడ, అక్టోబర్ 3(నినాదం):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేముల వాడలో దసరా పర్వదిన వేడుకలు అం బరాన్నంటాయి. విజయదశమి పురస్కరించుకుని పట్టణ ప్రజలతో పాటు పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రతి ఒక్కరూ పండుగ సంబరాల్లో పాలు పంచుకున్నారు. ఉదయం వేళల్లో నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని మహాలక్ష్మి ఆలయం సమీపంలో జంబి చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేసి జంబి ఆకును సేకరించి ఒకరికొకరు పంచుకుని దసరా శు భాకాంక్షలు తెలుపుకున్నారు.

**ఎడ్లబండ్ల ర్యాలీలో ప్రభుత్వ విప్...**

వేములవాడ పట్టణంలో దసరా వేడుకల్లో భాగంగా చేపట్టిన ఎడ్ల బండ్ల ర్యాలీలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. పట్టణ

పుర వీధుల గుండా ఎడ్ల బండ్లపై ర్యాలీ కొనసాగింది. పలువురు నాయకులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

కనికరపు రాకేష్, కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా సంబరాలు

**వెల్గటూర్,అక్టోబర్ 2(నినాదం న్యూస్):** మండల కేంద్రములో గురువారం నాడు దసరా సంబరాలు అంబరాన్నంటాయి. నవరాత్రులు దుర్గ మాతను పూజించి, పుర వీధుల్లో అమ్మవారిని ఊరేగించారు. భక్తులు దుర్గా మాతకు మొక్కులు తీర్చుకున్నారు. హనుమాన్ ఆలయం వద్ద జంబి చెట్టును ఉంచి పూజలు చేసి గ్రామ ప్రజలు,యువకులు ఒకరికొకరు జంబీ ఆకు ఇచ్చిపుచ్చుకునీ ఆలింగనం చేసుకున్నారు. విందులు వినోదాలలో గ్రామ ప్రజలు,యువకులు దసరా పండుగను వైభవంగా జరుపుకున్నారు. ఊరు ఊరంతా పండగ వాతావరణం తో వెలిగిపోయింది.

# వేంకటేశ్వర కాలనీలో ఆర్ఎస్ఎస్ కొత్త శాఖ ప్రారంభం

**తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి**

**కరీంనగర్, అక్టోబర్ 3(నినాదం):** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా తిమ్మాపూర్ మండలం శ్రీ వెంకటేశ్వర కాలనీ బస్తీ అలుగునూర్ లో విజయదశమి ఉత్సవాన్ని నిర్వహించారు. అలాగే ప్రప్రదమంగా శాఖ కార్యకలాపాలను శ్రీ వెంకటేశ్వర కాలనీలోని జెండా గద్దె వద్ద ఘనంగా ప్రారంభించారు. ముఖ్యంగా కాలనీలోని చిన్నారులను భాగస్వామ్యం చేస్తూ శాఖను మొదలుపెట్టారు. ఇట్టి శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆవుల కుమార్ జి చిన్నారులకు సరదాగా ఆట, పాటలను నిర్వహించి ఆర్ఎస్ఎస్ గురించి తెలియజేశారు. శ్రీ వెంక టేశ్వర కాలనీలో విజయదశమి రోజున నూతన శాఖ ప్రారంభం కావడం సంతోషకరంగా ఉందని ఆవుల కుమార్ అన్నారు . శాఖకు హాజరైన స్వయం సేవకులను ఉద్దేశించి ఆవుల కుమార్ మాట్లాడారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ భారతదేశాన్ని తమ మాతృభూమిగా భావించే ప్రజల ప్రయోజనాలను రక్షించడమే ఆశయంగా డాక్టర్ కేశవ్ రావు బలి రామ్ పంత్ హెడ్గేవార్ (డాక్టర్ జి) ఆర్ఎస్ఎస్ సంస్థను మహారాష్ట్రలోని నాగపూర్లో 1925న విజయదశమి రోజున ప్రారం భించారని తెలిపారు. పదిమంది చిన్నపిల్లలతో మొదలుపెట్టిన ఆర్ ఎస్ఎస్ నేడు కోట్లాదిమంది స్వయం సేవకులను కలిగి , దేశ,సమాజ సేవలో అత్యంత ప్రభావిత సంస్థగా మారిందన్నారు. ఈ విజయ దశమికి ఆర్ఎస్ఎస్ 100 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నా శుభ సందర్భంలో శతజయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఎటువంటి సభ్యత్వ నమోదు, ఐడెంటిటీ కార్డులు వంటివి లేకుండా ఆర్ఎస్ఎస్ వందేళ్లు దిగ్విజయంగా పూర్తిచేసుకుని ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా (ఎన్జీవో) ఖ్యాతిగాంచిన జాతీయవాద సంస్థగా నిలిచిందన్నారు. ఆర్ఎస్ఎస్ ఆలోచన విధానా న్ని వ్యాప్తి చేయడానికి ఎన్నో అనుబంధ సంస్థలకు దారి చూపిం దన్నారు. ఒకనాడు మహారాష్ట్రకే పరిమితమైన ఆర్ఎస్ఎస్ నేడు దేశంలోని అన్ని రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు, గ్రామాలకు విస్తరించిందనీ చెప్పారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ కు సర్ సంఘ చాలకులుగా పనిచేసిన ఎంతోమంది పెద్దలు ఆర్ఎస్ఎస్ ను ఒక మహా వృక్షం మాదిరిగా యావత్ భారతదేశం అంతటా విస్తరించ డానికి తమ జీవితాలను ధార పోశారని తెలిపారు. రాష్ట్రీయ స్వయసే సంఘ్ శాఖలలో మొదటగా ధ్వజారోహణము, సూర్య నమస్కార ములు, యోగ, ఆటలు, కర్ర సాము, సుభాషితాలు, అమృత వచనాలు, సూచనలు, భారతీయ చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలను తెలియ జేసే ప్రసంగాలు, ఒకరితో ఒకరు సత్సంబంధాలు పెంచుకోవడం

వంటి కార్యక్రమాలు నిత్యం జరుగుతుంటాయి. చివరగా ప్రార్థన వంటి విషయాలు నిత్యం జరుగుతుంటాయని ఆయన వివరించారు. ఆర్ఎస్ఎస్ పుట్టిందే మాతృభూమి సేవ కోసమని, హైందవాన్ని ఒక మతంగా కాక ఒక జీవన విధానంగా, భారత ప్రజలను భరతమాత రూపంగా భావించి, భారతదేశాన్ని తమ మాతృభూమిగా భావించే ప్రజల కోసం , దేశ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడం కోసం , సమాజసేవ కోసం ఆర్ఎస్ఎస్ పనిచేస్తున్న స్వయం సేవకులు సంఘ్ పరివార్ నిర్మాణం చేపట్టారని తెలియజేశారు. సమాజంలోని రైతులు ,విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులు, న్యాయవాదులు, డాక్టర్లు, వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ఎన్నో అనుబంధ సంస్థలను స్వయం సేవకులు ప్రారంభించారన్నారు. ఆర్ఎస్ఎస్ నిస్వార్థ సేవ లక్ష్యంతో ముందుకు కొనసాగుతుందన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు పంచ పరివర్తన్ లక్ష్యం దిశగా కొనసాగుతున్నా యన్నారు. ఇందులో ముఖ్యంగా ఐదు అంశాలను స్వయం సేవకులు ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేసే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ ను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. ఆర్ఎస్ఎస్ ఒక పవర్ హౌస్ లాంటిదని , ఒక పవర్ హౌస్ నుండి కరెంటు దేశంలోని అన్ని అవసరాలకు ఎలా ఉ పయోగపడుతుందో ఆర్ఎస్ఎస్ కూడా అదేవిధంగా దేశం కోసం ఉ పయోగపడే పని చేస్తుందన్నారు. ముఖ్యంగా వ్యక్తి సరైన వాడైతే సమాజం కూడా సరైన దిశలో ప్రయాణిస్తుందని తెలిపారు. ప్రధానంగా సంఘం నిర్వహించే శాఖ పద్ధతి ద్వారా వ్యక్తి నిర్మాణాన్ని చేస్తుందనీ, గంటసేపు శాఖలో జరిగే వివిధ కార్యక్రమాల తో వ్యక్తి వికాసం కోసం కృషి చేస్తుందన్నారు. . హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం, దేశాన్ని ప్రపంచంలోనే గురువు స్థానంలో ఉ ంచాలనే సంకల్పంతో ఆర్ఎస్ఎస్ నిరంతరం పనిచేస్తుందని ఆయన తెలిపారు.శ్రీ వెంకటేశ్వర కాలనీ అలుగునూరు శాఖ కొత్త శాఖ ప్రారంభంలో తరుణ20మంది, బాల13మంది, శిశు2,మహిళ15 లతో పాటు తిమ్మాపూర్ మండల ఉప ప్రముక్ కన్నం సాయి కృష్ణ , స్వయం సేవకులు పాల్గొన్నారు.

## కాశి యాత్రకు వెళ్లే ఉచిత బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల

**కరీంనగర్, అక్టోబర్ 3(నినాదం):** గంప నారాయణ అనసూర్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ఆర్యవైశ్యులను పది రోజుల ఉచిత కాశి యాత్రను, 90 మందినీ రెండు బస్సు లను స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు గంగుల కమలాకర్ జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కన్న కృష్ణ వైశ్య భవన్ వద్ద యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ, డబ్బులు ఉన్నవారు కూడా చేయలేని పనిని గంప శ్రీనివాస్ చేయడం అభినందనీయమన్నారు. పేద కుటుంబంలో లేని వారికీ కాశీ యాత్ర చేయాలని కోరిక ఉంటుందని ఆ కోరికను శ్రీనివాస్ తీర్చడం అభినందనీయం అన్నారు.కన్న కృష్ణ మాట్లాడుతూ, ఈరోజుల్లో కేవలం ఒక అరటిపండు, బిస్కెట్ ప్యాకెట్ దానం చేసి వాట్సాప్లో చెక్కర్లు కొట్టిస్తూ, నెల రోజులు గడుపుతున్న ఈ కాలంలో గంప శ్రీనివాస్ గత సంవత్సరం ఒక 90 మందిని కాశీయాత్ర టోటల్ తన డబ్బులతోనే తీసుకెళ్లి, ఈ సంవత్సరం కూడా ఈ దసరా తెల్లారి 90 మందికి కాశి యాత్ర తీసుకుపోవడం అనేది చాలా అభినందనీయం ఇలాంటి గంప శ్రీనివాస్ వైశ్య కులంలో జన్మించినందుకు, కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా అభినందిస్తూ, డబ్బులున్న ప్రతి ఒక్కరు కూడా సమాజంలోని పేదలకు ఏదో విధంగా సహాయం చేయవలసిందిగా జిల్లా ఆర్యవైశ్య సంఘం తరఫున కోరుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో వైశ్య సేవా కేంద్రం అధ్యక్షుడు చిదుర సురేష్, జిల్లా కోశాధికారి పడకండి శ్రీనివాస్, పెద్ది లక్ష్మీనారాయణ, మాజీ కార్పొరేటర్ వాలా రమణారావు, దామోదర్ గంప శ్రీనివాస్ దంపతులకు సన్మానం చేయడం జరిగింది.

# గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**కరీంనగర్, అక్టోబర్ 3(నినాదం):** గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ గోపా కరీంనగర్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం గోపా జిల్లా అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్ అధ్యక్షతన ఆ సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లాలోని పదవ తరగతి, ఇంటర్మీడియట్లో అత్యధిక మా ర్కులు సాధించిన గౌడ మెరిట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించాలని తీర్మానించడం జరిగింది.ఈ గోపా ప్రతిభా పుర స్కారాలకు పదవ తరగతిలో 550 మార్కులు, ఆ పైన సాధించిన విద్యార్థులు ఇంటర్మీడియట్ లో 950 మార్కులు ఆపైన సాధించిన విద్యార్థులు అర్హులని సంఘం బాధ్యులు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, గౌడ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కార్యాలయం ఇ. నెం. 7-2-201/1 మంకమ్మ తోట, కరీంనగర్ వద్ద 15 అక్టోబర్ లోపు నేరుగా వారి పేరు నమోదు చేసుకోవచ్చని లేదా పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపా జిల్లా అధ్యక్షులు

అమరగాని నర్సయ్య గౌడ్ ప్రధాన కార్య దర్శి జక్కుల మల్లేశం గౌడ్ కోశాధికారి పరకాల మురళి గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిని సత్యనారాయణ గౌడ్, గౌరవ సలహాదారులు పార్వతి నర్సయ్య గౌడ్, నేరెళ్ల అంకూస్ గౌడ్, జిల్లా బాధ్యులు దూలం తిరుపతి గౌడ్, నేరెళ్ల నాగయ్య గౌడ్, కోడూరి అనిల్ గౌడ్, గుండ మల్లయ్య గౌడ్, వంగ వెంకటయ్య గౌడ్, పంజాల మల్లేశం గౌడ్, పంజాల లచ్చయ్య గౌడ్, బుర్ర ముత్తయ్య గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, దూలం అంజయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం వితరణ

**మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ యువ నాయకుడు మహేష్**

**జమ్మికుంట, అక్టోబర్ 3 (నినాదం):** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీకి చెందిన లోకిని ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగారం మహేష్ మృతడి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందించారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మండల కేంద్రం ఎస్టి కాలనీకి చెందిన లోకిని ఎల్లయ్య మృతి చెందాడు అనే విషయం తన దృష్టికి రాగా వెంటనే వారి కుటుంబాన్ని శుక్రవారం రోజున పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని 50 కిలోల బియ్యాన్ని అందించానని తెలిపారు.ఇల్లంతకుంట గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చిన ముందుండి తన సహాయ సహకారాలను అందజేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## చెడు మీద విజయం సాధించడమే విజయదశమి

**కొత్తపల్లిలో ఘనంగా షమీ పూజ కార్యక్రమం**

**సాయినాథ్ యూత్ అసోసియేషన్ సేవలు అభినందనీయం**

**మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి**

**జమ్మికుంట, అక్టోబర్ 3 (నినాదం):** చెడు మీద మంచి విజయం సాధించడమే విజయదశమి అని మున్సిపల్ ప్రజలకు విజయదశమి శు భాకాంక్షలు తెలుపుతూ సాయినాథ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన షమీ పూజ కార్యక్రమంలో పాల్గొన్న జమ్మికుంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా సాయినాథ్ యూత్ అసోసియేషన్ వారు దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని వారి సేవలు అభినందనీయమని అన్నారు. దసరా పండుగ సందర్భంగా జమ్మి చెట్టు పూజ నిర్వహించి అక్కడికి వచ్చిన అతిథులకు కంకణాలు కట్టి జమ్మి ఆకును అందించడం ఆనవాయితీగా వస్తుందని సాయినాథ్ యూత్ సభ్యులు భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించడమే కాకుండా వచ్చిన అతిథులను శాలువాతో సన్మానించి వారిని సత్కరించారు. 25 సంవత్సరాల నుండి సాయి యూత్ అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛంద కార్యక్రమాల్లో పాల్గొని ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు ఎలగందుల స్వరూప శ్రీహరి పిట్టల శ్వేతా రమేష్ దేశిని రాధా సదానందం కొత్తపల్లి మాజీ సర్పంచులు పాతకాల రవికుమార్ ఈ రామారావు సాయినాథ్ యూత్ సభ్యులు కుందారపు రాజేష్ బలబత్తుల శ్రీకాంత్ గోపి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట గాంధీ చౌరస్తాకి 75 ఏళ్ళ చరిత్ర

**5500తో గాంధీ విగ్రహం కొనుగోలు**

**గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం...**

**గాంధీ జయంతి సందర్భంగా ఆర్యవైశ్యులు**

**జమ్మికుంట, అక్టోబర్ 3 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా కి 75 ఏళ్ళ చరత్ర ఉంది. గాంధీ విగ్రహ ప్రతిస్థాపన జైహింద్ ఫౌండేషన్ పేరుతో 11,200 విరాళాలు సేకరించి స్థాపించారు. దీనికి రావికంటి శంకరయ్య కార్యదర్శిగా వ్యవహరించారు. గాంధీ విగ్రహాన్ని 5500రూపాయలతో మద్రాసు నుండి తీసుకువచ్చారు. 1950లో హైదరాబాద్ ప్రభుత్వ ప్రధాన మంత్రి ఎం.కె. వెళ్లొడి ఆవిష్కరించారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రతిష్టాపన విశేషాలను వారి వారసులు విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు సురేందర్ గుర్తు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదరాబాదు-కొత్త డిల్లీ రైలు మార్గంలో 1932లో మహాత్మా గాంధీ ఈ మార్గం గుండా ప్రయాణి స్తున్నట్టు తెలియంతో చుట్టుపక్కల గ్రామస్తులు ఎడ్ల బండ్లు కట్టుకుని రైల్వే స్టేషనుకు వచ్చారని అదే సమయంలో జమ్మికుంటలో కొన్ని నిమిషాలు పాటు రైలు ఆపి ప్రజలను ఉద్దేశించి గాంధీజీ మాట్లాడారు. దానికి గుర్తుగానే గాంధీజీ మృతి చెందగానే చౌరస్తా కట్టాలని ఆలోచనతో రావికంటి శంకరయ్య కమిటీ గాంధీ చౌరస్తా ని స్థాపించారు. ఆయన ఆశయాలను కొనసాగిద్దాం అని అన్నారు. గాంధీ విగ్రహ ఏర్పాటుకు ఈ దాతలు విరాళాలు ఇచ్చారు. 3000 జమ్మికుంట వర్తక సంఘం, 1200 బందెల్లి రాజపారు, 1025 శ్రీ కొండూరు రామలింగం, 1025 కొండూరు బుచ్చిరాజలింగం,1025 కొండూరు మంకయ్యలింగం,1025 సరస్వతి ఆయిల్ అండ్ రైస్ మిల్, 1025 వరంగల్ ఇండస్ట్రీస్ అండ్ కొ లిమిటెడ్, 1000 ఎన్. బాలయ్య, హైదరాబాదు 516 కరండ్ల జగన్నాథం, 516 సామల దుర్గయ్య అండ్ నర్మెట్ట దక్షిణామూర్తి వరంగల్,516 కె. కనకయ్య చెల్పూర్ దాతలు గా నిలిచి గాంధీ విగ్రహం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు గంప సురేందర్ బచ్చు శివ కుమార్ యాంసాని సమ్మయ్య వాసవి క్లబ్ అధ్యక్షులు అయిత రమేష్ ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ రేణిగుంట రాజు ఆకినపల్లి శ్రీనివాస్ రావికంటి రవీందర్ అయిత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత నిమజ్జనం

**అమ్మ దయ తోనే వేలం పాటలో లడ్డు దక్కింది...**

**ప్రముఖ వ్యాపారి బల్గూరి మాధవరావు...**

**జమ్మికుంట, అక్టోబర్ 3 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని హౌ సింగ్ బోర్డ్ కాలనీలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. చివరి రోజు రాజరాజేశ్వరి అవతారంలో ఉన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు చప్పుళ్ళు , డిజె సాంగ్ల మధ్య చిన్నారులు నృత్యాలు చేస్తూ అందరినీ విశేషంగా ఆకట్టుకున్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి మంటపంలో ఉన్న లడ్డును వేలంపాట 12116 రూపాయలకు, కాలనీకి చెందిన బల్గూరి మాధవరావు దక్కించుకోగా, మంటపం వద్ద ప్రత్యేక పూజలు అందుకున్న కలశాన్ని కట్టుకోజుల రామస్వామి 6116 రూపాయలకు దక్కించుకోగా పలువురు వేలం పాట ద్వారా చీరలను అందుకున్నారు. అనంతరం ఊరేగింపు నిర్వహిస్తూ డాన్సులు చేస్తూ జమ్మికుంట పట్టణంలోని న్యాయం చెరువు వద్ద నిమజ్జనం చేశారు.

**అమ్మ దయతోనే లడ్డు ప్రసాదం...**

తొమ్మిది రోజులపాటు దుర్గామాత సన్నిధిలో ప్రత్యేక పూజలు అందుకున్న తర్వాత నిర్వాహకులు పాడిన వేలంపాటలో దక్కించుకోవడం సంతోషంగా ఉందని ఇది నా అదృష్టంగా భావిస్తున్నానని వేలం పాటలో లడ్డు పొందిన ప్రముఖ వ్యాపారి బల్గూరి మాధవరావు తెలిపారు. అమ్మ దయ ఉంటే చాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### జైలు జీవితం నుండి బయటికి వచ్చిన తర్వాత

# సమాజానికి మంచి చేయాలి

**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 3( నినాదం ) :** జైలు జీవితం నుండి బయటికి వచ్చిన తర్వాత సమాజానికి మంచి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఖైదీలకు సూచించారు. గురువారం గాంధీ జయంతిని పురస్కరించుకొని గురువారం ఆమె జిల్లా జైలులో ఏర్పాటు చేసిన ఖైదీల సంక్షేమ దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశానికి స్వాతంత్ర్యం సంపాదించే క్రమంలో మహాత్మా గాంధీ అనేకసార్లు జైలుకు వెళ్లారని, సత్యాగ్రహం ద్వారా స్వాతంత్ర్యం సాధించిన గాంధీజీ కృషిని పదిమందికి చాటి చెప్పాలని తెలిపారు.ఖైదీలు జైలు జీవితాన్ని అనుభవంగా, ప్రేరణగా తీసుకొని సమాజంలో అడుగుపెట్టిన తర్వాత పదిమందికి సహాయం చేసే విధంగా మెలగాలని పిలుపునిచ్చారు. జైలులో సమయాన్ని వృధా చేయకుండా లైబ్రరీలో ఉన్న పుస్తకాలను చదవాలని, చదువు ద్వారానే ఆలోచన పెరుగుతుందని, అది మంచికి ఉపయోగపడేలా మలుచుకోవాలని చెప్పారు.ఏది నేర్చుకోవాలన్న కష్టపడి పనిచేసే మనస్తత్వాన్ని అలవాటు చేసుకోవాలని, ప్రతి మనిషికి ఒకసారి అవకాశం వస్తుందని, చిన్నప్పుడు కష్టపడితే పెద్దయిన తర్వాత సుఖపడుతారని, వయసు పెరిగే కొద్దీ బాధ్యత

పెరుగుతుందని, కుటుంబ సభ్యులు మనమీద ఆధారపడే పరిస్థితి ఉంటుందని అన్నారు.అడిషనల్ ఎస్పీ రమేష్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా జైలర్ ప్రమోద్, బాలకృష్ణ తదితరులు హాజరయ్యారు. గాంధీ జయంతి ని పురస్కరించుకుని అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు రామగిరి వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి హాజరయ్యారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుదాం

**కోదాడ, అక్టోబర్ 3(నినాదం):** అనంతగిరి మండలం వాయల సింగారం గ్రామంలో భాజాపా మండల అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్ అధ్యక్షతన, మండల ఉపాధ్యక్షుడు శీలం సైదులు ఆధ్వర్యంలో మండల జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల వారీగా ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు ఆశావాహ అభ్యర్థుల పేర్లను తీసుకొన్నారు. మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీజెపి పార్టీ ఎక్కువ స్థానంలో గెలుచుకునేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట నరసయ్య, బిజెపి సీనియర్ నాయకులు వంగవీటి శ్రీనివాసరావు,చిలక ముడి విశ్వేశ్వరరావు, నాగేశ్వరరావు,వెంకటేశ్వర రెడ్డి, యాకూబ్,పగిడి రామారావు,బొర్రానవీన్, వరయ్య, లింగయ్య,

జల్లా నరసింహారావు,మండల ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి రామారావు, కార్యదర్శి వీరేంద్ర నాయక్,బీజెపి నాయకులు, బూత్ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో నిలిచిన వాడే నిజమైన నాయకుడు

**భవిష్యత్తు మనది భావితరాలకు స్ఫూర్తిగా నిలుద్దాం**
**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 3 (నినాదం)** ప్రజల గుండెల్లో నిలిచిన వాడే నిజమైన నాయకుడని, భవిష్యత్తు మనది భావితరాలకు స్ఫూర్తిదాయ కంగా నిలుద్దామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి పెబ్బేరు మండలం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి తమ సత్తా చాటుదామని, అవకాశం వేరు ఆత్మ సంతృప్తి వేరని ఆయన అన్నారు. కెసిఆర్ ఏడ ఆనీ.. కారు గుర్తుకు ఓటు వేద్దామని ప్రజలు టార్చిలైట్ వేసి వెతుకుతున్నారని అన్నారు. ప్రజలు నిత్య చైతన్యవంతులని, వాళ్లకు అన్నీ తెలుసని, మన సేవాభావం, మన ప్రవర్తన, ప్రజల కోసం పోరాడే స్ఫూర్తి పట్ల ప్రజలు అవగాహన కలిగి మనల్ని ఆదరిస్తారని చెప్పారు. ఎన్నికల్లో డబ్బులు ప్రధానం కాదని, ప్రజా సమస్యల పట్ల పోరాడే మనస్తత్వం ఉండాలని ఆయన హితబోధ చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన ఆశయంతో పాటు ప్రజల్లో చైతన్యం తెచ్చి డబ్బు ప్రభావం తగ్గించవలసిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు. మీ అభ్యర్థిని మీరే నిర్ణయించండని, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకునే వ్యక్తులను గుర్తించండని, మీ అభిప్రాయాన్ని గౌరవించే బాధ్యత నేను తీసుకుంటానని నాయకులకు, కార్యకర్తలు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, నాయకులు విజయ్ కుమార్, వనం రాములు, వెంకటస్వామి, దిలీప్ రెడ్డి, కర్రె స్వామి, వెంకటేష్, విశ్వరూపం, హరి శంకర్ నాయుడు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మేము నిలబడేందుకు సిద్ధంగా ఉన్నాం

**పోటీలో నిలబడే అభ్యర్థుల పేర్లు పార్టీ నాయకులకు చేరవేత..**

**కోదాడ, అక్టోబర్ 3(నినాదం):** అనంతగిరి మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకుల సిద్ధమయ్యారు. అధికార ప్రతిపక్ష పార్టీలు తమ నాయకులతో సన్నాహక సమావేశాలను జోరుగా ఏర్పాటు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు.. బిజెపి పార్టీ సైతం ఆ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికలకు సంబంధించి సమావేశం

ఏర్పాటు చేసి ఆశావాహుల పేర్లను పరిగణలోకి తీసుకున్నారు. మండలంలో కొన్ని గ్రామాలలో కమ్యూనిస్టు ఓటు బ్యాంకు ఉన్న నేపథ్యంలో ఆ పార్టీ నాయకులతో కూడా ఇతర పార్టీ నాయకులు సంప్రదిస్తున్నట్లు సమాచారం.ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ నుండి, ఇతర పార్టీల నుండిస్థానిక సంస్థల ఎన్నికలలో మండల వ్యాప్తంగా గ్రామాలలో పోటీకి నిలబడేందుకు ఇబ్బంది లేకున్నా అధికారం పార్టీకి మాత్రం ఒక్కోక గ్రామం నుండి ముగ్గురు నుండి నలుగురు అభ్యర్థులు తెరపైకి వస్తున్నారు. దీంతో చేసేది ఏమీ లేక ఆశావాహుల పేర్లను ఆ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పరిగణలోకి తీసుకొని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లన్నారు. ఇదిలా ఉండగా కొంతమంది స్వతంత్ర అభ్యర్థులుగా కూడా బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నారు. స్థానిక ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో గెలుపుపై ఎవరి అంచనాలు వారికి ఉన్నాయి. ఆశావహులు తమ యొక్క పేర్లను ఆ పార్టీ అధ్యక్షులకు ఇచ్చినప్పటికీ అభ్యర్థులు ఈనెల 8వ తారీఖు వరకు వేచి చూద్దామని కోర్టు తీర్పు అనంతరం జరిగే పరిణామాలను బట్టి ప్రచారం చేద్దామన్నట్లుగా ఎదురుచూస్తున్నారు... ఏది ఏమైనా ఈసారి స్థానిక పోరు రసవత్తరంగా మారునుంది..

# సర్పంచ్ బరిలో తేజవత్ భరత్ నాయక్

**డోర్నకల్/మరిపెడ అక్టోబర్ 03(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ లో మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం మూల మ్రి తాండ గ్రామపంచాయతీ ఎస్టీ జనరల్ రిజర్వేషన్ కావడంతో ఆ తండ మాజీ సర్పంచ్ తేజవత్ జగిని తనయుడు భరత్ నాయక్ సర్పంచ్ గా పోటీ చేయడానికి ఆసక్తి చూపుతు న్నారు. సర్పంచ్ గా ఐదు సంవత్సరాల పదవీ కాలంలో గ్రామపంచాయతీ అన్ని విధాలుగా చేశానన్నారు.ఆ తండాలో విద్యాభివృద్ధి కోసం కృషి చేశానని.నిత్యం తండా ల్లో ఉంటూ, ప్రజలతో మమేకమై ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటున్నన్నారు.స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసి ప్రజల సహకారంతో గెలుపు పొందుతానని దీమ వ్యక్తం చేశారు.

## మరిపెడలో దుర్గాదేవి నిమజ్జనం

**డోర్నకల్/మరిపెడ అక్టోబర్ 03(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో నవరాత్రులు పూజలు అందుకుని చివరి రోజున రాజరాజేశ్వరి దేవి అవతారంలో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రధాన రహదారుల గుండా దుర్గాదేవి నిమజ్జన ఊరేగింపు ఘనంగా నిర్వహించారు..భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గాదేవి ఆశీస్సులు పొందారు.ఈ ఊరేగింపులో కాంగ్రెస్ నాయకులు వీసరపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,అల్వాలా ఉపేందర్ ప్రజాపతి,గుండగాని వేణు,జగదీశ్,భాస్కర్ కిరాణం,దారం దేవేందర్ కిరాణం,యువకులు, భక్తులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## లక్కవరంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**కోదాడ, అక్టోబర్ 3(నినాదం):** అనంతగిరి మండలం లక్కవరం గ్రామంలో గురువారం కాంగ్రెస్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర పుల్లారెడ్డి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడని,నేటి యువత జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడలలో నడవాలని సూచించారు.అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గోండ్రియాల సొసైటీ చైర్మన్ బుర్ర నరసింహారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ కబీర్ సాహెబ్,మాజీ మండల యూత్ అధ్యక్షులు నాగులు మీరా,వెంకటరెడ్డి,గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో మాజీ మంత్రి

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 3(నినాదం) :** కొత్తకోట మండల కేంద్రంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో వై-శాఖపూర్ గ్రామానికి చెందిన వాడ మన్యం కుమారుడు వాడ విష్ణు వివాహం శుక్రవారం జరిగింది. ఈ వేడుకలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.మాజీ మంత్రి వెంట బాలరాజు, వాడ రమేష్, మోహన్ బాబు, వాడ సహదేవ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పరమేష్ నాయి తదితరులు ఉన్నారు

# దుర్గా భవాని మాత అలంకరణ ఆభరణాల వేలం

**చింతపల్లి అక్టోబర్ 3( నినాదం)** దసరా పండుగ ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ భవాని దుర్గామాత విగ్రహ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అమ్మవారి ఆభరణాల వేలంపాటలో పలువురు భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవరాత్రులు వేడుకల సందర్భంగా అమ్మవారు విగ్రహానికి అలంకరించిన చీరలను వేలంపాట నిర్వహించగా మొదటి రోజు శ్రీ బాలాత్రిపుర సుందరి మాత అవతారంలో ధరింపజేసిన చీరను మాళవిక రామస్వామి

13వేల రూపాయలకు, శ్రీ గాయత్రీదేవి మాత అవతార చీరను పాల్వాయి నిరంజన్ 23,500 రూపాయలకు, శ్రీ శాకాంబరీ దేవీ మాత 26000 లకు ఏరుకొండ యాదగిరి, శ్రీ కాత్యాయని దేవి మాత 26000 లకు వెన్నం శేఖర్,శ్రీ మహాలక్ష్మి దేవీ మాత 27000 లకుభోగరాజు నాగరాజు,శ్రీ లలితా త్రిపుర సుందరి మాత. 28000 లకు నాళ్ల శివకుమార్,శ్రీమహా చండీ మాత 30000 లకు కంచుకట్ల సాయి,శ్రీ సరస్వతీ మాత 22000 లకు భోగరాజు అజయ్,శ్రీ దుర్గా దేవి మాత 49000 లకు కడారి లింగం,శ్రీ మహిషాసుర మర్దన మాత. 22000 లకు నల్లవెల్లి సైదులు, శ్రీ రాజరాజేశ్వరి మాత 36000 లకు పస్నూర్ వెంకయ్య, అమ్మవారి లడ్డును 21000 లకు పెండ్యాల వెంకయ్య,శ్రీ అమ్మవారి ముక్కుపుడకను 86000 లకు సోమరాజు ప్రదీప్, అమ్మవారి విగ్రహం లో ధరింపజేసిన రూపాయల దండ ను 23000 లకు ముచ్చర్ల శివ, లు వేలం పాటలో దక్కించు కున్నారు.

## ఘనంగా దుర్గా మాత శోభాయాత్ర

**చింతపల్లి, అక్టోబర్ 3 (నినాదం)** మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా మాత నిమజ్జన శోభాయాత్ర శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ దాత కుంభం శ్రీనివాస్ రెడ్డికి అమ్మవారి కళశాన్ని అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వివిధ కళారూపాలతో గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద నృత్యాలు చేస్తూ, జై భవాని మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ శోభాయాత్ర సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, శ్రీ భవానీ మాత దీక్ష తీసుకున్న భక్తులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ సర్పంచ్ అన్ని స్థానాలలో సిపిఐఎం పోటీ చేసేందుకు సిద్ధం

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం..**

**మునుగోడు అక్టోబర్ మూడు (నినాదం)** మునుగోడు నియోజకవర్గం లోని ఎంపీటీసీ , సర్పంచ్ అన్ని స్థానాలలో సిపిఐఎం పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నదని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు. బండ శ్రీశైలం తెలిపారు . శుక్రవారం మండలంలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు ఎక్కడ సమస్య వచ్చినా ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుగా, సిపిఐఎం పార్టీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని అన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించే సిపిఐఎం పార్టీ పోటీ చేసే స్థానాలలో గెలిపించేందుకు పేద ప్రజలు సిద్ధంగా ఉన్నారని, తెలియజేశారు. ప్రజలను మోసం చేసేందుకు వచ్చే ప్రజాప్రతినిధులు డబ్బులతో మందు సీసాలతో ప్రజల్ని ప్రలోభ పెట్టి ఓట్లు వేయించుకునేందుకు వచ్చిన వారికి ప్రజలు ఓటు వేసేందుకు సిద్ధంగా లేరని అన్నారు. వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి తీరుతారని తెలిపారు. ఎన్నో సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నెత్తి పోరాటం చేసిన నాయకులకు, ప్రజలలో మంచి ఆదరణ ఉన్నదని ఆయన అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ,ఎర్ర జెండా కున్న పోరాట చరిత్ర ప్రజలలో చెదరని ముద్రగ నిలిచి పోతుందని, ఎర్రజెండా అంటే సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల శ్రేయస్సు కోరే పార్టీ అని అన్నారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు చాలా చైతన్యమైన ప్రజలని అన్నారు . డబ్బు , మద్యంతో ప్రలోభ పెట్టే బరిలో నిలిచే నాయకులను ఓడించి , పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగితే, అక్కడ ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేసే సిపిఎం నాయకులను గెలిపించాలని కోరారు . నియోజకవర్గంలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కారం చేసుకునేందుకు పోరాటం చేసే ఎర్రజెండాను గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం , మాజీ ఎంపీటీసీలు చాపల మారయ్య ,టి గోపాల్ రెడ్డి , మునుగోడు, మర్రిగూడ , చండూరు , మండల కార్యదర్శి లు సాగర్ల మల్లేష్ , ఏర్పుల యాదయ్య , జేరిపోతుల ధనంజయ గౌడ్ , మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, యాస రాణి శ్రీను తదితరులున్నారు.

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ను సన్మానించిన మాజీ కో ఆప్షన్ సభ్యులు నరసింహ గౌడ్

**మునుగోడు అక్టోబర్ 3 (నినాదం)** విజయదశమి సందర్భంగా నల్లగొండలోని, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ని మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించిన, మునుగోడు మాజీ కోఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్, అలాగే వారితోపాటు ప్రముఖ న్యాయవాది కొంగరి లక్ష్మీనారాయణ, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు, ఈదులకంటి కైలాసం తదితరులు ఉన్నారు.

## నూతన గృహ ప్రవేశ వేడుకల్లో మాజీ మంత్రి

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 3(నినాదం)** శ్రీరంగాపూర్ మండలం నాగసానిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొల్ల శివయ్య నూతన గృహ ప్రవేశ వేడుకలు శుక్రవారం జరిగాయి.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.మాజీ మంత్రి వెంట సింగల్ విండో అధ్యక్షులు జగన్నాధ నాయుడు, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, రాజు, శేఖర్ నాయుడు, రఘు నాయుడు, జగత్ నాయుడు, కృష్ణయ్య, పరశురాం, ఎల్ల స్వామి, రఘు నాయిడు, పవన్, వాసులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 3(నినాదం)** వనపర్తి మండలం చిమనగుంటపల్లి పడమటి తాండకు చెందిన బీఆర్ఎస్ నాయకులు రమేష్ నాయక్ తండ్రి నేనావత్ చత్రు నాయక్ ఆకస్మికంగా మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు మాణిక్యం, చిట్యాల రాము తదితరులు ఉన్నారు

## బీఆర్ఎస్‌లో చేరిన బీజెపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుగులోత్ లక్ష్మణ్

**వరంగల్ అక్టోబర్ 3 ( నినాదం న్యూస్ ) :** నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం వజీనపల్లికి గ్రామానికి చెందిన బిజెపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ (రాష్ట్ర కార్యవర్గ సభ్యులు) గూగులోత్ (లచ్చిరాం )లక్ష్మణ్ నాయక్ బిజెపి పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బీఆర్ ఎస్ లో చేరాడు. పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగృహం నల్లబెల్లిలో విజయదశమి రోజు బీఆర్ ఎస్ తీర్థం లచ్చిరాం పుచ్చుకున్నాడు. ఓడీసీ ఎంఎస్ ఛైర్మన్ గుగులోత్ రామస్వామి సోదరుడు లచ్చిరాం అలియాస్ లక్ష్మణ్ నాయక్ ఈప్రాంత సుపరిచితుడు. (లచ్చిరాం)లక్ష్మణ్ నాయక్ చేరికతో బీఆర్ ఎస్ లో జోస్ పెరిగిందని పలువురు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య , నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు , క్లస్టర్ బాధ్యులు సదర్ లాల్ , శ్రీనివాస్ , బాలు నాయక్ తేజావత్ బాలు నాయక్ , మాజీ సర్పంచ్ అశోక్ , బాల కిషన్ , వెంకన్న , కోరే సుధాకర్ , కోరే రాము ,మాజీ ఎంపిటిసి పూలు నాయక్ , రెడ్యానాయక్ , పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గొప్ప మహానేతను కోల్పోయింది -మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి

**మునుగోడు అక్టోబర్ 3 (నినాదం)** మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి (73) మృతి పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన పార్థివ దేహానికి పూలమాల,వేసి నివాళులర్పించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఒక గొప్ప మహానేతను కోల్పోయింది అని మునుగోడు నియోజకవర్గ, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు .ఆకుల ఇంద్రసేనా రెడ్డి అన్నారు, శుక్రవారం అంబులెన్స్ లో హైదరాబాద్ నుండి సూర్యాపేటకు తీసుకు వెళ్తున్న ఆయన పార్థివ దేహానికి చౌటుప్పల్ పట్టణం బస్టాండ్ వద్ద ఆపి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించిడం జరిగింది, ఈ సందర్భంగా, మాట్లాడుతూ, గతంలో మైనింగ్, ఓడరేవుల మంత్రిగా, స్వర్గీయ వైఎస్ హయాంలో ఐటీ శాఖ మంత్రి గా బాధ్యతలు నిర్వహించారని, ఉమ్మడి నల్లగొండ జిల్లా, తెలంగాణ లో ఒక గొప్ప నాయకుని టైగర్ దామన్న అని, ఒక శకం ముగిసిందని ఆయన సేవలు , పోరాటాలు మరచిపోలేనివని ఇంద్రసేనా రెడ్డి కొనియాడారు,ఈ కార్యక్రమంలో, జిల్లా పిషరిస్ సొసైటి అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు, మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు మాణిక్యం, షాది ఖానా చైర్మన్ కరీం, నాయకులు నల్ల నరసింహ, చెరుకు లింగస్వామి, ఎస్.కె జానీ బాబు, పెద్దగొని రమేష్, తోరూపునూరి శ్రీకాంత్, కళ్ళెం దయాకర్ రెడ్డి, మాదని గోపాల్, బోరెం వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# మంత్రపురిలో వైభవంగా దసరా వేడుకలు

### శమీ పూజలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులు

**మంథని అక్టోబర్ 3 (నినాదం) :** ఆలయాల్లో దర్శనాలు ఆయుధ, వాహన శమీ పూజలు ఆత్మీయ ఆలింగనాలు మంథని నియోజకవర్గంలో విజయదశమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. విజయదశమి పురస్కరించుకొని ఆలయాల్లో భక్తులతో సందడిగా మారాయి. విజయదశమి నుంచి తమ జీవితాల్లో వెలుగులు ఉండాలని ఆకాంక్షిస్తూ అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయాల వద్ద వాహన పూజలు పోలీస్ స్టేషన్లో ఆయుధ పూజలు వివిధ కుల వత్తుల వారు ఆయుధ పూజలు నిర్వహించారు. మంథనిలోని లక్ష్మీనారాయణ స్వామి శోభయాత్ర వైభవంగా నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు అంబేద్కర్ కూడలి కి చేరుకున్నారు. విజయాలనిచ్చే విజయ దశమి దసరా సందర్భంగా గురువారం సాయంత్రం వేదపండితులు నిర్వహించిన శమీ పూజలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్–శైలజ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాండవులకు ఆశ్రయం ఇవ్వడంతో పాటు శ్రీరాముడి విజయానికి జమ్మి చెట్టు ప్రతీకగా నిలుస్తుందని, ఈ క్రమంలో విజయదశమి రోజున జమ్మి చెట్టును పూజించడం ఆనవాయితీగా వస్తోందని ఆయన తెలిపారు. మంథని కోర్టు సమీపంలోని జమ్మి చెట్టును దర్శించుకున్న ఆయన పట్టణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరికి విజయాన్ని చేకూర్చాలని వేడుకున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం పట్టణ ప్రజలు, అభిమానులు ఆయనకు శమీ ఆకులు అందించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో పిల్లి సాయి కిరణ్ స్మారకార్థం పండ్లు మరియు చల్లని త్రాగునీరు పంపిణీ చేశారు.

## మంత్రి సహకారంతోనే మంథని అభివృద్ధి సాధ్యం

### మాజీ సర్పంచ్ కొత్త రమాదేవి

**మంథని, అక్టోబర్ 3(నినాదం) :** తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతోనే మంథని అభివృద్ధి సాధ్యమని మాజీ సర్పంచ్ కొత్త రమాదేవి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశిస్తే ప్రజా సేవలో ముందుంటానని మంథని మండలం పుట్టపాక మాజీ సర్పంచ్ కొత్త రమాదేవి అన్నారు. అక్కేపల్లి ఎంపీటిసి మహిళా జనరల్ రిజర్వ్ కావడం తో ఈసారి ఎన్నికల్లో బరిలో నిలిచి గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాను సర్పంచిగా పని చేసిన అనుభవం ఉందని, మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో 2015 ఎన్నికల్లో జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన అనుభవం ఉందని తెలిపారు. అంతేగాకుండా గ్రామాభివృద్ధికి ఎంతోపాటు పడ్డానని తెలిపారు. తాను, తన కుటుంబం ఇప్పటికీ ప్రజా జీవితంలోనే ఉన్నామని అన్నారు. మంత్రి ఆదేశిస్తే ఈసారి ఎంపిటీసీ గా పోటీచేసి గెలిచి ఎంపీపీ గా ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. తాను ప్రజా సేవలో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు.

## సరస్వతి అమ్మవారిని దర్శించిన విద్యాశాఖ అధికారి

**నిర్మల్ ప్రతినిధి (బాసర, అక్టోబర్ 3 (నినాదం) :** దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని నిర్మల్ జిల్లా విద్యాశాఖాధికారి దర్శనం భోజన్న దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వచ్చిన ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు కొక్కుల గంగాధర్, నాగభూషణ పాఠశాల ప్రిన్సిపల్ బాబురావు, తదితరులు ఉన్నారు.

## డాక్టర్ వేణుగోపాలకృష్ణ దంపతులకు ఘన సన్మానం



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 3(నినాదం) :** నిర్మల్ ప్రముఖ వైద్యులు డా. వేణుగోపాలకృష్ణ ఇటీవల ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఇప్పటికే జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ వైద్యాధికారిగా పలు అవార్డులు అందుకున్న ఆయన కళారంగంలో కూడా నంది పురస్కారాలతో ప్రతిభను చాటుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్మల్ గాంధీనగర్ యువత నం.46 వారు డా. నీలిమ వేణుగోపాలకృష్ణ దంపతులకు పూజా కార్యక్రమాలతో పాటు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వరప్రసాద్, బంటి, యశవనత్, ఉదయ్ చంద్ర, గణేష్, నితీష్, తేజ, శ్రీకాంత్, వివేక్, స్వాములు, మహిళామూర్తులు, అర్చకులు పాల్గొని డా. నీలిమ, వేణుగోపాలకృష్ణ దంపతులను అభినందించారు.

## ఘనంగా గంగాదేవి నవరాత్రి ఉత్సవాలు

**మంథని అక్టోబర్ 3 (నినాదం) :** బెస్తపల్లి, శ్రీ గంగాదేవి నిత్య దీపారాధన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గంగాదేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. శుక్రవారం మంథని మండలం బెస్తపల్లి గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 11 రోజులు అమ్మవారికి పట్టు వస్త్రాలతో నిత్యం పూజ దీప ధూప నైవేద్యంతో పూజారి సుధాకర్ వెలదీశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెస్తపల్లి, దుబ్బపల్లి, చందనాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆకెనపల్లిలో ఘనంగా జమ్మి పండగ

**గోదావరిఖని అక్టోబర్ 03 (నినాదం):** దసరా పండుగ సందర్భంగా ఆకెనపల్లి గ్రామంలో జమ్మి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామాభివృద్ధి , ప్రజల సంక్షేమం పట్ల అపారమైన నిబద్ధత చూపుతున్న గాదె సుధాకర్ భక్తిశ్రద్ధతో సంఘటకంగా, సన్మార్గంగా నడిపించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు, భక్తులు, పెద్దలంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. సుధాకర్ ఊరు పట్ల ప్రేమ, ప్రజల సంక్షేమం పట్ల చూపే అనుబంధం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. గ్రామంలో కుదిరిన వ్యవస్థాపకత, ప్రజల పట్ల సేవాభావం, ఉత్సవాల నిర్వహణలో సుధాకర్ గారి నాయకత్వం స్పష్టంగా కనిపించింది. సుధాకర్ దృష్టిలో గ్రామాభివృద్ధి, యువతకు ప్రేరణ, సాంప్రదాయ పరిరక్షణ మరియు ప్రజల సంక్షేమం అన్నీ ప్రధానమైనవి. ఈ విధంగా ప్రజల విశ్వాసం, ఆదరణ, సమగ్ర సేవా తపన ద్వారా సుధాకర్ ఆకెనపల్లి గ్రామంలో ప్రతిభావంతమైన, ప్రజలందరికీ ఆదర్శమైన నాయకుడిగా నిలిచారు. ఈ ఉత్సవంలో గ్రామస్థులు, భక్తులు, ఆయనపై ఉన్న విశ్వాసం, మద్దతు, మరియు ఉత్సాహం రాబోయే రోజుల్లో ఆకెనపల్లి అభివృద్ధికి మరింత శక్తివంతమైన నాయకత్వం ఇచ్చేలా ఉంటుంది అని అభిప్రాయపడ్డారు.

## విజయదశమి వేడుకల్లో ఆకర్షణగా నిలిచిన కందుల

### రామగుండం బిజేపి ఇంచార్జీ కందుల సంధ్యారాణి కర్రసాము
### విరోచిత పోరాటాలతో అకాడ ప్రదర్శన

**గోదావరిఖని అక్టోబర్ 3 (నినాదం):** విజయదశమి పండుగ సందర్భంగా స్థానిక హనుమాన్ నగర్, గోదావరిఖనిలో జై భారత్ హనుమాన్ అకాడ ఆధ్వర్యంలో నిర్వహించిన అకాడ ప్రదర్శన విశేషంగా జరిగింది. గత 40 సంవత్సరాలుగా వస్తాద్ మచ్చ శంకర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ అకాడ సంప్రదాయ పోరాట కళలను పరిరక్షిస్తూ, కొత్త తరానికి నేర్పిస్తూ వస్తోంది.ప్రదర్శనలో బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి పాల్గొని కర్రసాము చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, "ప్రాచీన యుద్ధ కళలు కేవలం సంప్రదాయంగా కాకుండా, మహిళల ఆత్మరక్షణకు, సమాజంలో ధైర్యం పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడతాయి. యువత ఈ కళలను నేర్చుకోవడం సమయానుకూలం" అని అన్నారు. ఈ అకాడలో ప్రదర్శనతో పాటు, ఆసక్తి ఉన్నవారికి యుద్ధకళల శిక్షణ కూడా అందిస్తున్నారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న దాడుల దృష్ట్యా, వారి ఆత్మరక్షణకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయుక్తమవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శనలో అకాడ కెప్టెన్లు శ్రీనివాస్, విశ్వాస్, దామోదర్, జనగామ శ్రీనివాస్, సమ్మయ్యలతో పాటు సుమారు 70 మంది మహిళలు, చిన్నపిల్లలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రధాన చౌరస్తా వద్ద ఊరేగింపుగా నిర్వహించిన ఈ ప్రదర్శనకు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ప్రోత్సహించారు.

## చిన్ననాటి మిత్ర బృందం చేయూత

### తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నోడికి అండగా
### రూ.లక్షా22వేలు డిపాజిట్ చేసిన మిత్రులు

**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 03 (నినాదం) :** తమతో చదువుకున్న చిన్ననాటి మిత్రుడు అకాల మరణం చెందడంతో అనాధగా మారిన చిన్నోడికి చిన్ననాటి మిత్రులు అండగా నిలిచారు. రూ.లక్షా 22 వేల అయిదువందలను బ్యాంకులో స్నేహితుడి కుమారుడి పేరున పొదుపుచేసి బాండును శుక్రవారం నానమ్మ–తాతయ్యకు అందించారు.వివరాలిల లోకి వెళితే పెద్దపల్లి మండల రాంపల్లి గ్రామానికి చెందిన కనపర్తి సాగర్ రావు (37) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఇదిలా ఉండగా ఏడునెలల క్రితం సాగర్ రావు సతీమణి సైతం ఆత్మహత్యకు పాల్పడింది. తల్లిదండ్రులు ఇరువురు మరణించడంతో వారి మూడేళ్ళ కుమారుడు శ్రీ హాన్స్ అనాధగా మారాడు. స్నేహితుడి కుమారుడి గురించి తెలుసుకున్న 2004 పదవతరగతి ట్రినీటీ పాఠశాల బ్యాచ్ విద్యార్థులు చేతులు కలిపారు. రూ.లక్షా 22 వేల అయిదువందలను సమీకరించి బాలుడి నానమ్మ–తాతయ్యకు పొదుపు బాండు రూపంలో అందించి తమ హృదయాన్ని చాటుకున్నారు.బాబు చదువులకు అయ్యే ఖర్చులు భరించడానికి మరో స్నేహితుడు రమణారెడ్డి ముందుకు వచ్చాడు. స్నేహితుల ఔదర్యాన్ని చూసిన గ్రామస్తులు వారిని అభినందించారు.

## కష్టపడి చదివితే విజయం సాధించవచ్చు

### గ్రూప్ వన్ లో డిఎస్పీ ఉద్యోగం సాధించిన లతీఫా ఆశ

**గోదావరిఖని అక్టోబర్ 3 (నినాదం):** కష్టపడి చదువుతే విజయం వరిస్తుందని గ్రూప్ వన్ లో డీఎస్పీ ఉద్యోగం సాధించిన లతీఫా ఆశ అన్నారు. విజయదశమి నాడు మార్కండేయ కాలనీలోని బస్తీ వాసులు గ్రూప్ వన్ లో డిఎస్పీగా ఉద్యోగం సాధించిన లతీఫా ఆశాను శాలువాతో పూల ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లతీఫా ఆశా మాట్లాడుతూ నేటి యువత కష్టపడి చదివితే విజయం సాధించవచ్చు అని తమ లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యం కోసం విజయం సాధించే వరకు పోరాటం చేయాలని అన్నారు. నేటి యువత సామాజిక మాధ్యమాలను మంచి వాటిపై దృష్టి సాధించాలని, ఓడిపోయామని బాధపడకుండా గెలుపు కొరకు నిరంతరము పోటీపడినప్పుడే విజయము చేకూరుతుందని . అలాగే లతీఫా ఆశ తండ్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి దాదాసాలం మాట్లాడుతూ నా కూతురు గ్రూప్ వన్ లో డిఎస్పీగా ఉద్యోగం సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని చిన్న వయసులోనే ఉద్యోగం సాధించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ కాలనీ బస్తీ వాసులు చెరుకుపల్లి రాజిరెడ్డి గీతారెడ్డి, బండారి నరేందర్ మాధవి, బొల్లవేణి మల్లయ్య కేతమ్మ, ఆడెపు రవి సంధ్య,వడ్లూరి శశి కుమార్ సరిత, ఆకుల సంజీవ్ మానస, రాములు మాధవి, రవి షబానా, జెట్టి రాము లక్ష్మి, కోటగిరి శ్రీకాంత్ సరిత, సదయ్యా రజిత, గోపి స్వప్న, రాంబాబు అన్నపూర్ణ, కోటేశ్వర్, వైద్య శ్రీనివాస్, సుధాకర్, మార్కండేయ కాలనీ యువకులు బండారి రేవంత్, జెట్టి శ్రీ వర్షిత్, కోటగిరి శ్రీమాన్, సాయి ప్రణవ్, బండారి నర్మద, తదితరులు పాల్గొన్నారు, అనంతరం గోవర్ధన్ పూజారి విజయ దశమి సందర్భంగా జమ్మి పూజ చేశారు.

## దుర్గాదేవి నావరత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**గోదావరిఖని అక్టోబర్ 3 (నినాదం):** రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రామగుం డం కార్పొరేషన్ పరిధిలోని మాల్యాలపల్లిలో నిర్వహించిన దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో కూడా పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు.ఎమ్మెల్లే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక భక్తులు, కమిటీ సభ్యులు, నాయకులు మరియు పలువురు విశేషంగా పాల్గొన్నారు.

## పుప్పాల రాంబాయి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**గోదావరిఖని అక్టోబర్ 03 (నినాదం):** రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాలకుర్తి మండలం రామారావుపల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీ పుప్పాల రమేష్ పటేల్ నివాసానికి వెళ్లి, ఆయన నానమ్మ సుంకు పుప్పాల రాంబాయి అనారోగ్యం కారణంగా మృతిచెందిన వార్త తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, వారి ఆత్మకు శాంతి కలిగించాలని ఆకాంక్షించారు.

## భక్తిశ్రద్ధలతో దుర్గామాత నిమజ్జనం శోభయాత్ర

### ఆలయ చైర్మన్ వలస నిలయ

**సుల్తానాబాద్, అక్టోబర్ 03 (నినాదం):** భక్తిశ్రద్ధలతో దుర్గ మాత నిమజ్జన శోభాయాత్ర జ రిగిందని ఆలయ చైర్మన్ వలసనీలయ్యఅన్నారు. శుక్రవారం సాయంత్రం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోనిపూసాల భక్తమార్కండేయదేవాలయం లో ఆలయ చైర్మన్ వలస నీలయ్యఆధ్వర్యంలో ఏ ర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రులు పూజలు అందుకున్న అమ్మవారు నిమజ్జనోత్సవ శోభయా త్ర ఘనంగా నిర్వహించారు. యాత్రలో భాగంగా మహిళల అమ్మవారి ముందు నడుచుకుంటూ, కోలాటాల మధ్య వీధుల్లో తిరుగుతూ ఊరేగింపు నిర్వహించారు.భక్తులందరూ దుర్గా మాతకు మం గళ హారతులతో స్వాగతం పలికి అమ్మవారి దీవె నలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వలస నీలయ్య, వలస భాస్కర్, కిషన్, వడ్నాల రమేష్, బీకాం శంకర్, ఎలిగాంశ్రీనివాస్, ఆగండ్ల శ్రీనివాస్, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పా ల్గొన్నారు.

## మేడ రాజయ్య సేవలు మరువలేనివి

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని అక్టోబర్ 3 (నినాదం) :** స్వర్గీయ మాజీ సర్పంచ్ మేడ రాజయ్య సేవలు మరువలేని వని మంథని మాజీఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని మండలం గోపాలపూర్ మాజీ సర్పంచ్ మేడ రాజయ్య వర్ధంతి సందర్భంగా గ్రామంలోని రాజయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ రాజయ్య నిస్వార్థ రాజకీయ నాయకుడని, తనకు అవకాశం కల్పించిన ప్రజలకు సేవ చేయాలనే తపనతో ముందుకు సాగిన గొప్ప నాయకుడి అన్నారు. ఐదుసార్లు సర్పంచ్‌గా ఎన్నికైన ఆయన ఉన్న ఊరికి మేలు చేయాలని ఎంతో తపన పడ్డాడని ఆయన సేవలను కొనియాడారు. గ్రామాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశాడని అలాంటి నాయకుడు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రజా సేవలో మేడ రాజయ్య ఆదర్శమని, ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు.

## సాయిబాబా సన్నిధిలో దసరా వేడుకలు

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 3(నినాదం) :** నిర్మల్ పట్టణ శివారులోని గండి రామన్న సాయిబాబా ఆలయంలో గురువారం రోజు రాత్రి దసరా వేడుకల ను ఘనంగా నిర్వహించారు. సాయి పుణ్య తిథిని పురస్కరించు కొని ఆలయ పూజారులు ఉద యం నుంచే ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకం, అర్చన తది తర పూజాది కార్యక్రమాల అనం తరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. మధ్యాహ్న హారతి తర్వాత పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అలాగే సాయంత్రం విజయదశమిని పురస్కరించుకొని శమీ పూజ మహోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. సాయి దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఆయా కార్యక్రమాల్లో సమితి అధ్యక్షులు లక్కడి జగన్మోహన్ రెడ్డి, సభ్యులు పూదరి నరహరి, నారాయణరెడ్డి, జైపాల్ రెడ్డి, ఉప్పుల నందు, చౌదరి, కోల శంకర్, దశ గౌడ్, బాబన్న, రేఖ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శివాలయం స్వామివారికి ఏసీ వితరణ చేసిన అయిలగ సరిత రాజశేఖర్ దంపతులు

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 03(నినాదం):** విజయదశమి పండుగను పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణానికి చెందిన అయిలగ సరిత రాజశేఖర్ దంపతులు మండల కేంద్రంలోని పురా తన శివాలయం స్వామివారికి ఏసీ వితరణ చేశా రు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వల్ల కొండ మహేష్, వల్ల కొండ రమేష్ వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా చుడాలని వేద ఆశీ ర్వాదం అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, శివాల య భక్త బృందం పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం

### ప్రధాన పూజారి సౌమిత్రి వెంకటాచార్యులు..

**సుల్తానాబాద్, అక్టోబర్ 3(నినాదం):** శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ అభివృద్ధికి సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన ప్రధాన పూ జారి వెంకటాచార్యులు 50 వేల చెక్కు విరాళంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రా వు చేతుల మీదుగా ఆలయ చైర్మన్ పల్ల మురళికి అందజేశారు.విజయదశమిపండగనుపురస్కరిం చుకొని శ్రీ వేణు గోపాలస్వామి ఆలయంలో ఫ్లో రింగ్ నిర్వహిం చేందుకు ప్రధాన అర్చకుడు వెంక టాచార్యులు 50వేలరూపాయలు విరాళంగా అందజేశారని ఆలయ చైర్మన్ పల్ల మురళి అన్నారు. అలాగే హైదరాబాద్ కు చెందిన వేణు 50 వేల రూపాయలు ఆలయ అభివృద్ధికి అందిస్తానని అ న్నాడని ఆయన అన్నారు.

## అశ్వ రథంపై జ్ఞాన సరస్వతి అమ్మవారి రథయాత్ర

**నిర్మల్ ప్రతినిధి (బాసర), అక్టోబర్ 3( నినాదం):** దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో శారదియా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. ఆలయ అర్చకులు సరస్వతి అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అశ్వరథంపై అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని కూర్చోబెట్టి భక్తుల దర్శనార్థం గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. అశ్వరథం గ్రామంలోకి రావడంతో మహిళలు మంగళ హారతులతో అమ్మవారికి ఘనంగా స్వాగతం పలికారు. భక్తి గీతాలు, కోలాటాల మధ్య అమ్మవారి అశ్వరథం ఘనంగా ఊరేగింపు కొనసాగింది. శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి అశ్వరథం ఊరేగింపు కొరకై స్వచ్ఛందంగా గ్రామానికి చెందిన ప్యాట్ల సుఖేష్ రావు కుటుంబ సభ్యులు ముందుకు రావడంతో వారిని దేవస్థానం తరపున కార్యనిర్వణాధికారి అంజనాదేవి, ఏఈవో సుదర్శన్ గౌడ్ దాతను శాలువాతో ఘనంగా సన్మానించారు.

# దామన్న ఇక సెలవు

**ముగిసిన నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం**

**ఐదు పర్యాయాలు శాసనసభ్యుడిగా రెండుసార్లు మంత్రిగా సేవలు**

**కమ్యూనిస్టు కంచు కోటలో గెలిచి కాంగ్రెస్ జెండాను ఎగురవేసిన నాయకుడు**

**టైగర్ దామన్నగా అభిమానుల పిలుపు**

**జిల్లా కేంద్రంలో అంతిమయాత్ర, భారీగా తరలివచ్చిన అభిమానులు**

**నేడు తుంగతుర్తి నియోజకవర్గంలో అధికారక లాంచనాలతో అంత్యక్రియలు**

**సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 3 (నినాదం):** ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అభిమాని గుండెలో టైగర్ దామన్నగా పేరు పొందిన మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఇక లేరు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బుధవారం రాత్రి 10:10 నిమిషాలకు తుది శ్వాస విడిచారు.దామన్న మరణ వార్త విన్న అభిమానులు తీవ్ర ద్రిగ్భ్రాంతికి గురయ్యారు. తమ నేత ఇక రాడు అన్న వార్తతో ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయారు.

**1985 నుండి మొదలైన రాజకీయ ప్రస్థానం**

రాం రెడ్డి దామోదర్ రెడ్డి విలువలతో కూడిన రాజకీయాలకు వన్నె తెచ్చారు. 1985 నుండి తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి ఎన్ని అవకాశాలు వచ్చినా పార్టీ మారకుండా నిక్కాచ్చిన కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకునిగా నిలిచారు. ఒకానొక సందర్భంలో తుంగతుర్తి నియోజకవర్గంలో దామన్న పై గెలవాలంటే అది అసాధ్యమని ప్రజలు భావించేవారు. తన సతీమణి అనారోగ్య పరిస్థితుల్లో ఉండడంతో తుంగతుర్తి నియోజకవర్గంలో సంకినేని వెంకటేశ్వరరావు గెలిచారు. ఇప్పటికీ తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం ప్రజలలో దమ్మున్న నాయకుడిగా 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా ప్రజల గుండెల్లో నిలిచాడు.

**ఐదు సార్లు శాసనసభ్యుడిగా మంత్రిగా సేవలు**

4 పర్యాయాలు తుంగతుర్తి శాసనసభ్యుడిగా 2009 లో సూర్యాపేట శాసనసభ్యుడిగా గెలుపొంది రెండుసార్లు రాష్ట్ర మంత్రిగా పని చేశారు. గోదావరి జలాలను జిల్లాకు తీసుకురావడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనది. భూస్వామి కుటుంబంలో పుట్టిన ఆయన నమ్మిన నాయకులకు కార్యకర్తలకు సేవ చేయడంలో ఎప్పుడూ ముందుండేవారు. 1995 సంవత్సరంలో తెలుగుదేశం మిత్ర పక్షాలతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో హవా చాటిన తుంగతుర్తి లో మాత్రం గెలవలేకపోయారు. అప్పటికే కమ్యూనిస్టు కంచుకోటగా పేరు పొందిన తుంగతుర్తి నియోజకవర్గం లో గెలిచి కమ్యూనిస్టు కోటాను

తన రాజకీయ సూక్ష్మ బుద్ధితో బద్దలు కొట్టారు.

**అభిమానుల సందర్శనార్థం సూర్యాపేటకు పార్థివ దేహం**

2009వ సంవత్సరంలో సూర్యాపేట శాసనసభ్యుడిగా గెలుపొందిన ఆయన తిరిగి 2014, 2018, 2024,లో సూర్యపేట నియోజకవర్గంలో పోటీ చేసి స్వల్ప ఓట్లమెజార్టీతో ఓడిపోయారు . అభిమానుల సందర్శనార్థం శుక్రవారం సాయంత్రం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన పార్థివ దేహాన్ని ఉంచనున్నారు. అంతకుముందు హైదరాబాదు నుండి సూర్యాపేటకు మార్గమధ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించారు.

**నేడు తుంగతుర్తిలో అంత్యక్రియలు**

రాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో నేడు తుంగతుర్తి నియోజకవర్గం లో ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. అంతకు ముందు జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు , రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, నివాళులర్పించారు.

**జిల్లా కేంద్రంలో అంతిమయాత్ర**

జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల , పాత బస్టాండ్, పీఎస్ఆర్, హైవే మీదుగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం వరకు అంతిమయాత్ర జరిగింది అనంతరం ఆయన పార్థివ దేహాన్ని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నాయకుల అభిమానుల సందర్శనార్థం ఉంచి అనంతరం తుంగతుర్తి కి తరలించనున్నారు.

## ఎన్టీపీసీ కార్మిక సంఘం ఎన్నికల్లో
# బీఎమ్మెస్ ఘన విజయం

**విజేతలను అభినందించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**గోదావరిఖని అక్టోబర్ (నినాదం):** ఇటీవలే జరిగిన ఎన్టీపీసీ కార్మిక సంఘం ఎన్నికల్లో భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎమ్మెస్) విజయకేతనం ఎగురవేసింది. ఈ విజయాన్ని పురస్కరించుకొని, బీఎమ్మెస్ యూనియన్ నాయకుల బృందం బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి తో కలిసి ఈరోజు కరీంనగర్ మహాశక్తి ఆలయంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి తమ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా బండి సంజయ్ యూనియన్ నాయకులకి శుభాకాంక్షలు తెలుపుతూ, "కార్మికుల హక్కుల పరిరక్షణలో, అభివృద్ధి కార్యక్రమాల సాధనలో బీఎమ్మెస్ ముందుండాలి అన్నారు. మీ విజయం కార్మికుల విశ్వాసానికి నిదర్శనం" అని అన్నారు.కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం యూనియన్ నాయకులు కృషి చేయాలన్నారు...ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రధాన కార్యదర్శి సాగర్ రాజు అధ్యక్షులు కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి కోశాధికారి చల్లా సత్యనారాయణ రెడ్డి మరియు పొగుల స్వామి,బుర్ర శ్రీనివాస్ ,శ్రీకాంత్,వేముల రాములు,కందుల సత్తయ్య మరియు బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి చల్ల శోభా రెడ్డి పాల్గొన్నారు...

## స్థానిక సంస్థల ఎన్నికల్లో
# కాంగ్రెస్ జెండా ఎగరాలి

**మినిస్టర్ క్వార్టర్స్‌లో రివ్యూ మీటింగ్**

**మంత్రులతో కలిసి పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్**

**జమ్మికుంట, అక్టోబర్ 3 (నినాదం):** హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ,ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ మేడిపల్లి సత్యం మాజీ మంత్రి జీవన్ రెడ్డి హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యవహరించాల్సిన తీరు, అభ్యర్థుల ఎంపిక, అభ్యర్థులు విజయం సాధించడానికి తీసుకోవాల్సిన వ్యూహాలు తదితర అంశాలపై చర్చించడం జరిగింది.

# ఎన్నికల్లో సత్తా చాటడమే మన లక్ష్యం

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**దమ్మపేట, అక్టోబర్ 3(నినాదం):** మండల కేంద్రంలోని వినాయక ఫంక్షన్ హాల్ నందు అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు శుక్రవారం సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జెడ్పిటిసి, ఎంపిటిసి గ్రామపంచాయతీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకమని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పార్టీ అభ్యర్థులు గెలవాలంటే ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ప్రజలతో మమేకమై పార్టీ అందిస్తున్న అభివృద్ధి సంక్షేమంతో పాటు పార్టీ అభిప్రాయాలు చేరవేయాలని సూచించారు. ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ప్రజలకు దగ్గరగా నిలిచి సమస్యలు పరిష్కరించే దిశగా అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. అంతిమంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే గ్రామాభివృద్ధికి బాటలు వేస్తుందని అశ్వారావుపేట నియోజకవర్గంలో నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే విజయం సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

## మన శంకర వరప్రసాద్‌గారులో
# ఉదిత్ నారాయణ్ పాట

కమర్షియల్ హంగులతో చక్కటి వినోదాన్ని పంచే దర్శకుడు అనిల్ రావిపూడి కొత్త పంథాను అనుసరిస్తున్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా వెంకటేశ్‌తో 'సంక్రాంతికి వస్తున్నాం' తీసి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్నారు. ఇక ఇందులోని 'గోదారి గట్టుమీద' పాటను రమణ గోగులతో పాడించి నేటి యువతరాన్ని సైతం కట్టిపడేశారు. ఇప్పుడు అలనాటి క్రేజీ గాయకుడు ఉదిత్ నారాయణ్‌తో మేజిక్ క్రియేట్ చేసేందుకు అనిల్ రావిపూడి సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు'. నయనతార కథానాయిక. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా సినిమాను తీసుకొచ్చేందుకు ముస్తాబు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ఉదిత్ నారాయణ్‌తో ఓ పాట పాడిస్తున్నారు. 90 దశకం చివరిలో 2000 సంవత్సరం తర్వాత వచ్చిన తెలుగు సహా ఇతర భాషల్లో ఉదిత్ నారాయణ్ స్వరం శ్రోతలను ఓ ఊపు ఊపేసింది. మరీ ముఖ్యంగా తెలుగులో ఆయన పాటలకు విశేషమైన క్రేజ్ ఉండేది. చిరంజీవి నటించిన చిత్రాల్లోని 'రామ్మా చిలకమ్మా..', 'కైకలూరి కన్నె పిల్ల..', 'వానా వానా వెన్నెల వానా...' వంటి పాటలను ఉదిత్ నారాయణ్ ఆలపించారు. అవి ఎవర్‌గ్రీన్‌గా నిలిచాయి. ఇప్పుడు మరోసారి 'మీసాల పిల్ల' అంటూ తన స్వరంతో అలరించబోతున్నారు. దీనికి చిరంజీవి డ్యాన్స్, గ్రేస్ తోడైతే వెండితెరపైన నిజంగా సంక్రాంతి సందడే.

## జాతీయ అవార్డులపై
# విమర్శలు సరికాదు

**రాణిముఖర్జీ**

ఇటీవల మొదటిసారి నేషనల్ అవార్డును అందుకున్న బాలీవుడ్ నటి రాణీ ముఖర్జీ ,జాతీయ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందని చెప్పారు. ఆ పురస్కారాలు ప్రకటించినప్పుడు కొన్నిసార్లు వచ్చే విమర్శలపై స్పందించారు. అవార్డులు ప్రకటించినప్పుడు ఎవరైనా ప్రశ్నిస్తే వాటి విలువ తగ్గిపోతుందన్నారు. 'దేశవ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకోవడం ఆనందంగా ఉంది. మనకు నేషనల్ అవార్డు ప్రకటించినప్పుడు ప్రేక్షకులు కూడా మనం దానికి అర్హులమని భావిస్తే వచ్చే సంతోషం మాటల్లో చెప్పలేం. అలా కాకుండా 'ఆమె నటనకు పురస్కారం వచ్చిందా?. ఆమె కంటే గొప్పవారు చాలామంది ఉన్నారు' అని కామెంట్స్ వినిపించాయంటే దాన్ని అందుకున్నప్పటికీ విలువ ఉండదు. తాజాగా నాకు జాతీయ పురస్కారం వచ్చినప్పుడు అందరూ అంగీకరించారు. వారి అంగీకారం నాకు అవార్డు కంటే గొప్పగా అనిపించింది. నటీనటులకు చిన్న పురస్కారం కూడా ముఖ్యమే. ప్రేక్షకులను అలరించడమే మా ప్రధాన ఉద్దేశం. మాకు గౌరవం, గుర్తింపు వచ్చాయంటే అభిమానులు కూడా ఆనందిస్తారు' అని రాణి చెప్పారు. 2023లో విడుదలైన 'మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే' సినిమాకు గాను రాణీ ముఖర్జీ ఉత్తమ నటిగా జాతీయ అవార్డును సొంతం చేసుకున్నారు.

NINADAM CINEMA

## నానితో సినిమాకు క్లాప్ కొట్టిన సుజిత్

ఓజి విడుదల కాక ముందే నాని హీరోగా దర్శకుడు సుజీత్ ఓ సినిమా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏడాది దాటినా మరో అప్‌డేట్ లేకపోవడంతో ఈ చిత్రం క్యాన్సిల్ అయిందనే రూమర్స్ ఇటీవల వచ్చాయి. 'ఓజీ' ప్రమోషన్స్‌లోనే సుజీత్ వాటికి చెక్ పెట్టారు. నానితో సినిమా ఉంటుందని స్పష్టం చేశారు. తాజాగా ఈ చిత్రాన్ని ప్రారంభించారు. దసరాని పురస్కరించుకుని ఈ సినిమాని లాంఛనంగా హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ వేడుకకు హీరో వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరై, ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టారు. చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. సంబంధిత ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. సినిమాలోనూ కలిసి నటిస్తున్నారా? అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుందని, మరిన్ని అప్‌డేట్స్ రాబోతున్నాయని నిర్మాత వెంకట్ బోయనపల్లి తెలిపారు. సుజీత్ 'ఓజీ' విజయాన్ని ఆస్వాదిస్తుండగా.. నాని 'ది ప్యారడైజ్'లో నటిస్తున్నారు. 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న చిత్రమిది. నానితో చేయబోయే సినిమా 'ఓజీ' యూనివర్స్‌లోకి వస్తుందా? అన్న ప్రశ్నకు ఇటీవల సుజీత్ సమాధానమిచ్చారు. తన తొలి సినిమా 'రన్ రాజా రన్' స్టైల్‌లో ఉంటుందని, 'ఓజీ' యూనివర్స్‌లో భాగం కాదని తెలిపారు. ఈ చిత్రానికి 'బ్లడీ రోమియో' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. కానీ, అధికారిక ప్రకటన లేదు.

# ఆనాడు ఒక్క షో ప్రదర్శన కోసం కష్టపడ్డా

**కాంతారా విజయం మర్చిపోలేనిదన్న రిషబ్ శెట్టి**

రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార చాప్టర్ 1' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో ఆయన గత రోజులను గుర్తుచేసుకుంటూ ఓ పోస్ట్ పెట్టారు. 2016లో తన సినిమాను ఒక్క షో ప్రదర్శించడం కోసం ఎంతో కష్టపడినట్లు చెప్పారు. ఈరోజు తనకు దక్కుతున్న గౌరవం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. 2016లో నా చిత్రం సాయంకాలం షో ప్రదర్శించడం కోసం పడిన కష్టం నుంచి 2025లో 5000కు పైగా థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపించే వరకూ ఇదీ.. దర్శకుడిగా నా జర్నీ. ఈ సినీ ప్రయాణం దేవుడి దయతో పాటు మీ ప్రేమాభిమానాలను ఎప్పటికీ మర్చిపోలేను. మీ ఆదరణతోనే ఈ విజయం సాధ్యమైంది. నన్ను ఆదరించిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతల అంటూ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 2022లో ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార'కు జాతీయస్థాయిలో గొప్ప గుర్తింపు వచ్చింది. చిన్న సినిమాగా విడుదలై బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకొని అవార్డులు తెచ్చింది. ఇప్పుడు దీని ప్రీక్వెల్‌గా వచ్చిన 'కాంతార చాప్టర్ 1'కూడా అదేస్థాయిలో ఆదరణ సొంతం చేసుకుంటోన్న విషయం తెలిసిందే.

# రాజుగారి గది 4 ఫస్ట్ పోస్టర్ విడుదల

**ఆరేళ్ల గ్యాప్ తరవాత ఓంకార్ ప్రకటన**

తెలుగు ప్రేక్షకుల్ని భయపెట్టిన హారర్ ఫ్రాంచైజీ 'రాజు గారి గది' ఇప్పుడు మళ్లీ మెరుపులు మెరిపించేందుకు సిద్ధమవుతోంది. యాంకర్-డైరెక్టర్ ఓంకార్ ఆరేళ్ల గ్యాప్ తర్వాత ఈ సిరీస్‌లో నాలుగో భాగాన్ని ప్రకటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రం పేరు రాజు గారి గది 4: శ్రీచక్రం. తాజాగా విడుదలైన ఫస్ట్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో కాళికా మాత ఉగ్రరూపంలో దర్శనం ఇవ్వగా, ఎర్రచీరలో ఉన్న ఓ మహిళ దేవీ వైపు నడుచుకుంటూ వెళ్తుండటం హారర్, మిస్టికల్ ఎలిమెంట్స్‌ను సూచిస్తోంది. పోస్టర్‌కు జత చేసిన ట్యాగ్ లైన్ ఆసక్తి రేపుతుంది. ఈసారి కథా నేపథ్యం పూర్తిగా భక్తి, భయాల మిశ్రమంగా ఉండనుంది. 'కాళికాపురం' అనే ఊరిలోని కాళికా మాత ఆలయం, శ్రీచక్రం మహిమ, భక్తి వల్ల మేల్కొనే అమ్మవారు వంటి అంశాలతో హారర్, థ్రిల్లర్, కామెడీని మిక్స్ చేస్తూ ఓ కొత్త డైవైన్ యూనివర్స్‌ను నిర్మించనున్నట్టు చిత్రబృందం వెల్లడించింది. రాజు గారి గది హిట్ కావడంతో దానికి సీక్వెల్స్ చేస్తూ వస్తున్నారు ఓంకార్. ఇప్పటికే రాజు గారి గది2, రాజు గారి గది3 చిత్రాలు హిట్ కావడంతో రాజు గారి గది4 కు శ్రీకారం చుట్టారు. 'రాజు గారి గది 4: శ్రీచక్రం' సినిమా 2026 దసరా సందర్భంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రారంభ దశలో ఉన్న స్క్రిప్ట్ వర్క్ పూర్తయిన తర్వాత షూటింగ్ మొదలవుతుంది.